REGISTERED No. 1118


# ఆంధ్రపత్రిక

313734

# ANDHRA PATRIKA DAILY.

ప్రతిదినము ప్రకటింపబడును

Post Box No. 212. Telephone No. 2544.

సంపుటము ౨౪ Vol. 24

చెన్నపట్టణము 1937-వ సం॥ జూన్ నెల 9-వ తేది బుధవారము
(ఈశ్వరనామ సంవత్సరము జ్యేష్ఠ శుద్ధ ప్రథమ)
MADRAS WEDNESDAY 9th JUNE 1937

నంచిక ౫౭ No. 57



ఆంధ్రదినపత్రిక

పాతుగూరివారికి

| | |
|---|---|
| సంవత్సరమునకు | 24 0 0 |
| ఆరుమాసములకు | 12 0 0 |
| మూడుమాసములకు | 6 4 0 |
| మాసమునకు | 2 2 0 |

చెన్నపట్నంవారికి

| | |
|---|---|
| సంవత్సరమునకు | 20 0 0 |
| ఆరుమాసములకు | 10 0 0 |
| మూడుమాసములకు | 5 4 0 |
| మాసమునకు | 1 12 0 |

ఏజెన్సీద్వారా తీసికొనువారికి
వెల 1-కి రు. 2-0-0

వారపత్రిక

| | |
|---|---|
| సంవత్సరచందా | 4 0 0 |

వారపత్రిక సగవత్సరమునకు తక్కువ చందాకు పంపబడదు.

సంవత్సరాది నంచికలు

| | |
|---|---|
| దినపత్రిక చందాదారులకు | 1 0 0 |
| వారపత్రిక " | 1 0 0 |
| చందాదారులు కానివారికి | 2 0 0 |
| నంచికల పంపుటకు పోటపాల ఖర్చులు ప్రతి 12 | 0 6 0 |

భారతి సచిత్రమాసపత్రిక

| | |
|---|---|
| సంవత్సర చందా | 6 0 0 |
| అర్ధసంవత్సర చందా | 3 0 0 |
| విడిప్రతి | 0 8 0 |



గజ్జికి తైలము

వెల డబ్బీ 1-కి రు 0-4-0.
ఒక డబ్బీమాత్రము కావలసినవారు 0-7-0 అ. స్టాంపు ముందుగా పంపగోరెదము.
1 నుండి 8 డబ్బీలకు పోస్టేజి 0-5-0 అణాలు ప్రత్యేకము

గజ్జి, చీడ, శరీరమంతట వ్యాపించి ముఖ్యముగ చిన్న పిల్లలకు విశేష బాధను గలిగించుచున్నవి. ఈ తైలమును నాలుగుపూటలు రాచిన గజ్జి, చీడ, చిలుము, జిలు మొదలగునవి నశించును. తప్పక పనిజేయును.

రోమహారి

నెల డబ్బి 1-కి రు 0-8-0 వి. పి. తో 0-14-0

ఈ భస్మమును నీటితో కలిపి పట్టించిన, రోమములు రెండునిమిషములలో మొదలంట రాలిపోవును. దీనివలన చర్మము నలుపెక్కదు, మంట యుండదు. రోమములు రాలిపోవును.

అమృతాంజనంలిమిటెడ్.
బొంబాయి, మదరాసు.

తేలుమందు

వెల సీసా 1 కి రు 0-8-0

తేలుకాటువలన అపాయము లేదు గాని విశేషబాధ గలదు. తేలుకాటువలన విషము నెత్తురులో ప్రవేశించును. బాధ సరములవెంట పెద్దవరమదగ్గరనుండి లాగుట ప్రారంభించును. పుట్టివచోటను బండ్రాయనటులు చేసిన బాధ తగ్గును. తక్షణబాధ నివారణం పరిశీలించితి. ఇది విషము ఘాటుగలిగి నీటివలె నుండును. చెడకుండుటకుగాను రబ్బరుబిరడా గల సీసాలో నుండు పోయబడినది. పుట్టివచోట కొంచెము నుండుపోసిన, బాధ తీయును సుమ. నుండుమ గలిగియున్న, కాము బాధపడక ఇతరులకు పుణ్యము గట్టుకొనవచ్చును. ప్రతియింట నుండదగినది.

అమృతాంజనము లిమిటెడ్
మదరాసు. బొంబాయి.



కావలెను.

WANTED candidates for Telegraph and Station Master class. Allowance Rs. 28. Uniform, passage and quarter free. Service essential. Rules and Entrance form on annas eight. Director, Royal Telegraph and Ry Duties College Bombay 14.

అమిత బాధ తగ్గినది

కనేరియా (సెగ) యొక్క భరింపరాని బాధ కనోక్వెల్‌తో 6 గంటలలో పోగొట్టుకొనవచ్చును. సీసా 1 కి రు 2-0-0 కేలెండరు ఉచితము.

ఈశ్వర ఫార్మసీ, పాలకొల్లు.

సుధాచంద్రిక

అన్ని సెగలను అద్భుతముగ గుణపరచును. ఇతరౌషధములకు లోబడని ఎట్టి సెగనైన కదుర్చును. సీసా 1 కి 2-0-0 కేట్లాగ ఉచితం
తీరపముద్రం ఫార్మసీ, రాజమండ్రి.

మదనకామేశ్వర లేహ్యం

ఇది మిక్కిలి వీర్యవృద్ధిని, బలమును కలిగించుటలో యుత్తమమయినది. మేహము, నికొట్టిక, నిస్సత్తువ, కుక్షినష్టము మొదలగువాటిని ఖండించి, ధాతువృద్ధిని, కలిగించుటలో అమోఘమయినది. 2 డబ్బీలు చాలును.

20 తులముల డబ్బీ రూ 1-4-0. వి. పి. 0-7-0.
క్యాటలాగు యుచితము.
పి. శి. ఏ. అండు కంపెని,
ఆయుర్వేద సమాజం, పెరిదేపి. (నెల్లూరుజిల్లా.)

శ్రీపాద కృష్ణమూర్తిశాస్త్రి
బెజవాడ.

అనేకసంవత్సరములనుండి వీరి అనుభవ సిద్ధములైనట్టియు సమస్త వ్యాధులకును అత్యద్భుతముగ పనిచేయునట్టియు "పంచరత్నములనెడి ఔషధములు" (ఈక్రిందివి) వీరిపద్ద దొరకును.

| | |
|---|---|
| ఆరోగ్యసుధ | తు 1 కి రు 4 |
| సుధానిధిరసము | తు 1 కి రు 4 |
| సర్వామృతరసము | తు 1 కి రు 4 |
| స్త్రీసుధ | తు 1 కి రు 3 |
| బాలసుధ 50 మా సీ 1 | కి రు 1 |

కావలసినవారు పైవారికి వెంటనే వ్రాయవలయును

కావలెను

ఆంధ్రదేశమునందంతటను ఒక సుప్రసిద్ధ భీమా కంపెనీతరపున ఆర్గనైజర్లుగాను డిస్ట్రిక్టు యేజెంట్లుగాను యేజెంట్లుగాను పనిచేయుటకు దరఖాస్తులు కావలెను. సానుర్ధ్యముతో పనిచేయువారికి మంచి సౌకర్యములొసంగబడును. ప్రీమియము రేట్లు తక్కువ. పాలిసీ మరతులు ధారాళముగా నుండును.

వివరములకు:—యిన్సూరెన్సు C/o ఆంధ్రపత్రిక, మద్రాసు

భీమగ్రత్న - పాళ్యపు - వెంకటాచల పండిట్ అండ్ సర్కారి
లోకామయహర కస్తూరిమాత్రలు - (రిజిస్టర్డు)

ఈ మాత్రలలో 1, 2 ను తాంబూలముతో కాని, విడిగానాని ప్రతిదినం భోజనోత్తరం సేవించుతూ రాగ నోరు సువాసనగానుండి కఠినమైన ఆహారాదులను జీర్ణీకరించి అంటు వ్యాధులను చేరనీయక దేహమును ఆరోగ్యముగా నుంచును.

పిల్లల పక్క తడ్పు మాంద్యము, పిల్లల మరియూ పెద్దల జలుబు, దగ్గు, శ్వాసకాసము, జ్వరము పన్నిపాతజ్వరము. అజీర్ణము అజీర్ణభేదులు, మలబద్ధకము, పండ్లనొప్పి, వళ్లుభారము పందులనొప్పి, కడుపుబ్బరము, ప్లేగు, ఇన్‌ఫ్లూయంజా, ఇంకా అనేక రోగములను కూర్చును. దేహశ్రమపడ నవకాశములేని స్త్రీ-పురుషులకును ఆడవులలో సంచరించు లేక నివసించువారికిని అమృతప్రాయమైనవి. స్త్రీలు ప్రసవించినవాడు స్నానమునాడు కన్యారికి ప్రతిగా ఈ మాత్రలనే లక్షోపలక్ష పంపారులు ఇచ్చుచున్నారు. ఈ మాత్రలలో అవిశమందు లేక అక్షేపకరమైన వస్తువు లేవియూ చేరలేదు కావున దేశవిదేశములలో నెల్ల వుపయోగించుచున్నారు. 250 నుండి 300 మాత్రలుగల సీసా 4 అణాలు మాత్రమే.

శ్రీ సీతారాఘవ వైద్యశాల, మైసూరు.
బ్రాంచి:—80, గోవిందప్పనాయనివీధి, మద్రాసు.

రావల్ పెంకులు
రావల్ టయిల్స్
నేలయందు పరిచినయెడల చలవరాళ్లవలె
ప్రకాశించును
రావల్ టయిల్స్ కంపెనీ,
2 పూనమల్లి హైరోడ్డు పి. టి. మద్రాసు.
ఉత్తరసర్కారులకు ఏజెంటు:-ఆలపాటి రామమూర్తిగారు, బెజవాడ.

శ్రీ రాజా రంగయ్య అప్పారావు కాలేజి, బెజవాడ.

గవర్నరుపేట, ఆనంద మోహన్ విలాస్‌లో పెట్టబడినది.
1937-వ సంవత్సరము జూలైనెల 1-వ తేది నుండి ప్రారంభింపబడును.
ఇంటర్మీడియేటు గ్రూపులు:—
పార్టు II — తెలుగు, సంస్కృతము, ఉర్దు.
పార్టు III — లెక్కలు, బ్యాంకింగు, అకౌంటెన్సు, హిస్టరీసు, లాజికు.
1937-వ సం॥ జూన్ 28-వ తేదినుండి విద్యార్థులు చేరవచ్చును.
అప్లికేషను ఫారములు ప్రిన్సిపాలు వ్రాసి తెప్పించుకొనుడు.

ASIA MUTUAL'S NEW LEAD
ASIA MUTUAL'S CERTIFICATE
Solves Problem of SAFE INVESTMENT.

ASIA MUTUAL'S INDUSTRIAL SCHEMES Offer policies ranging from Rs 125/- to Rs. 1000/- WITH PROFITS but WITHOUT MEDICAL EXAMINATION.

ASIA MUTUAL LIFE SECTION offers EASY CONVERTIBLE LIFE POLICY, ADVANCED ENDOWMENT, DOUBLE ENDOWMENT ETC.

WANTED
Experienced Organisers in Andhra Desha.
On Liberal and Attractive Terms.
*Apply to:*—**Mr. S. C. Sen, B. A.**
*Branch Manager* The Asia Mutual Insurance Co., Ltd.
3, Kondi Chetty Street, G. T. Madras.

అద్భుతమైన రెండవ వారము.
శ్రీ దుర్గా కళామందిరము, బెజవాడ.
సాయంత్రం గం॥ 6-30.] ప్రతిరోజు రెండు ఆటలు. [రాత్రి గం॥ 9-30
1937 వ సం॥ జూన్ నెల 6-వ తేది ఆదివారము మొదలు

నేషనల్ మువీటోన్‌వారి క్రొత్త తెలుగు టాకీఫిల్ము
మోస్ట్ రుక్మాంగద
లేక
ఏకాదశీ మహాత్మ్యము
మరియు
"అసూయ" అను హాస్యమును 3 భాగములుకూడా ప్రదర్శించబడును.

ముఖ్య పాత్రధారులు:
వేమూరు గగ్గయ్య, రామకృష్ణశాస్త్రి, సూర్యనారాయణ, పులిపాటి వెంకటేశ్వర్లు, కుంపట్ల సుబ్బారావు, రామతిలకం, కృష్ణవేణి, దుర్గాకుమారి, సరస్వతి వగైరాలు.

EDUCATIONAL

HINDU COLLEGE, MASULIPATAM.

Reopens on June 28, 1937.

B. A. Affiliated in Economics (main) History (Subsidiary) Philosophy (main) Economics (Subsidiary)

INTERMEDIATE.

Offers a wide variety of optionals under part III including Botany.

Experienced staff individual attention under our Tutorial system. Splendid facilities for games. Good results year after year-Numerous first classes and distinctions. Hostel accomodation available.

Admissions to classes I & III from June 22.

K. SIVARAMAKRISHNA RAO,
*Principal.*

హోమోపతీ పరీక్షలు

ప్రైవేటుగా చదువు విద్యార్థులందరకు జూలై 2వతేదీని కాకినాడలో పరీక్షలు జరుగును. దరఖాస్తు ఫీజు రు 5/-
ప్రిన్సిపాల్, ఆంధ్ర హోమోపతీ మెడికల్ కాలేజీ, కాకినాడ.

ఆంధ్రవిశ్వకళాపరిషత్తు
వారి యపూర్వప్రచురణములు

వైయ్యాకరణపారిజాతము:— వజ్ఝల చినసీతారామస్వామి శాస్త్రిగారు, ఆంధ్రవిశ్వకళాపరిషత్పండితులు. (వెల రూ 3-0-0)

ఇందు తద్భవశబ్దములందలి వైకృతపద్ధతులకు శబ్దతత్త్వశాస్త్రానుకూలము లగు నుపపత్తులు విపులముగ చూపబడినవి. ప్రాతిశాఖ్యలలోని విషయములం జేర్చి యాంధ్రభాషావర్ణోత్పత్తి చరిత కవి యెట్లపయోగించునో స్పష్టముగ తెలుపబడినది. అనుస్వారతత్త్వము, రేఫ, శకటరేఫ నిర్ణయము మొదలగునవి ద్రావిడభాష లన్నిటి తోడ పోల్చి సరిచూపబడినది

సంగమేశ్వరక్రోడమ్(సంస్కృతము)- గదేశుని సిద్ధాంతలక్షణం- కర్త: జి సంగమేశ్వర శాస్త్రిగారు. (వెల రూ 0-12-0)

ఈ గ్రంథములయొక్క ప్రతులును తదితర ప్రచురణములయొక్క పూర్తి వివరములును తలయవారు: ఆంధ్రా యూనివర్సిటీ రిజిస్ట్రారు, వాల్తేరు, ఆంధ్రాయవలెను. (2)

# బిడ్డలకు

కొలినాస్

యిష్టముగా నుండును.

దంతవైద్యులు శిఫారసుచేయునది. పండ్లను పరిశుభ్రపరచు టూత్ పేస్టు

కొలినాస్‌తో పండ్లు తోముకొనుడని బిడ్డలను బ్రతిమిలాడ నవసరములేదు. దానిరుచి వారి కెంతో యింపుగ నుండును.

ముఖ్యముగా బిడ్డలకు కొలినాస్ వాడవలెనని దంతవైద్యులు చెప్పెదరు. కారణ మేమనగా, అది పండ్లను పరిశుభ్రపరచును. దంతవ్యాధులను కలుగజేయు క్రిములను అది సంహరించునని వారికి తెలియును.

ఉదయము రాత్రి మీబిడ్డలు కొలినాస్ వాడునట్లుగా చూడుడు. ఇతర టూత్ పేస్టులో సగమువంతు కొలినాస్ వాడిన చాలును. మంచి గుణము కనబడును. ½ అంగుళము వరకుగల యీ టూత్ పేస్టును బ్రషు మీద జేసి తోముకొనుడు.

కొలినాస్‌లో జంతువులకొవ్వు లేదు.

తయారు చేయునపుడు చేతితో తాకబడదు.

కొలినాస్‌తో మీనవ్వును వికాసపరచుకొనుము.

పెద్దట్యూబు లాభకరముగా నుండును.

KOLYNOS DENTAL CREAM

# శృంగారము

మైసూరు సిల్కులు నూటికి నూరు పాళ్లు శుభ్రమైనవి...

ఉతుకుట సులభము. చెడిపోవు.....

పెక్కురంగులలో రకముల వారిగా దొరకును.....

...నేడు యీ రకములను చూడుడు. అవి ఖరీదులో గూడ అధికము కావు.

# మైసూరు సిల్కుగుడ్డలు

గవర్నమెంటు సిల్కు వీవింగ్ ఫ్యాక్టరి, మైసూరు.

స్టాకిస్టులు:—

1. ది మద్రాసు స్వదేశి యెంపోరియం లిమిటెడ్., 1/17-A మౌంటురోడు, మద్రాసు.
2. జేటోమల్ మిస్రీలాల్ అండ్ కో, కస్తూర్యల్ రోడ్, ఉదకమండలం.
3. కాలేజి యిండస్ట్రీస్ శేల్సు డిపో., హెచ్. యి. హెచ్. ది నైజామ్సు డొమినియన్సు, హైదరాబాదు దక్కన్.

మా సక్సెస్ పాలిసీ మూలముగా.....

మీ కుమారునకు

అతనికి 21 యేండ్ల వయసు వచ్చునప్పటికి వైద్యపరీక్ష లేకుండ, లాభములతో గూడిన ఎండోమెంటు పాలిసీ చొకగా లభించును.

ఇంతేకాకుండ మీకు గూడ—

అతడు ఎదుగుచుండగా మీకు సంపూర్ణముగా భీమా రక్షణము యేర్పడును. లేట్లు మొదలైన పూర్తి వివరములు గల కరపత్రములకు వ్రాసి తెప్పించుకొనుడు.

నేషనల్ యిన్సూరెన్సు కంపెని లిమిటెడ్.

నేషనల్ యిన్సూరెన్సు బిల్డింగ్సు, యెస్ప్లనేడ్, మదరాసు.


# గాంధి ప్రాయోపవేశ మొనర్చునా?

## డాక్టరు పట్టాభి సీతారామయ్యగారి అభిప్రాయములు

మచిలీపట్నం, జూన్ 7:—

కాంగ్రెసు వర్కింగుకమిటి మెంబరుగా పని చేసినట్టి అఖిలభారత సంస్థాన ప్రజామహాసభకు అధ్యక్షులైనట్టి యు. డాక్టరు పట్టాభిసీతారామయ్యగారు ఈక్రింది విషయములను చెప్పిరి.

ప్రశ్న:—యిటీవల టైమ్సు ఆఫ్ ఇండియా పత్రికా ప్రతినిధితో టిఠాల్‌వద్ద మహాత్ముడు చెప్పినవిషయములను చదివితిరి కదా? మీ అభిప్రాయ మేమిటి? మహాత్ముడు అంతకంతకు తన బిగువు సడలించుచున్నాడా లేడా?

జవాబు:— మహాత్ముడన్ను టైమ్స్ ఆఫ్ ఇండియా ప్రతినిధికిన్నీ జరిగిన సంభాషణలో మంత్రిపదవి స్వీకరణ విషయమై మహాత్ముడు చెప్పినమాటలలో కొంతబిగువు తగ్గినమాట వాస్తవమే కాని ఆసంభాషణలో మనము గమనింపవలసిన ముఖ్యవిషయము అది కానేకాదు. ఆసంభాషణలోని చిట్టచివర పేరాయందు ఆయన దేశమునంతను హెచ్చరించుచు ఒక గంభీరమైన విషయమును చెప్పియుండెను. ఆసంగతిని జనులెవరును గమనించినట్లులేదు మంత్రిపదవులవిషయమై ఆయన చెప్పినమాటలనే మీరు ముఖ్యమని గమనించినట్లుగ నాకుతోచుచున్నది. కనుక ఆవిషయమే ముందుగ మీకు జవాబుచెప్పెదను.

మహాత్ముడు కొంత బిగువడిగ్గించి మాట్లాడుచున్నాడని మీరు అనుచున్నారు. అది మహాత్ముని సహజస్వభావము. అది ఆయనలో క్రొత్త విషయము కాదు. ఎవరు యేది అనుగ్రహించినను, యేది దానము చేసినప్పటికిని అది యెటువంటి సద్భావముతో సదుద్దేశ్యముతో అనుగ్రహింపబడుచున్నదో మహాత్ముడు ముఖ్యముగా గమనించుచుండెను. ఆయనకు వస్తువిషయము ప్రధానము కాదు. ఉద్దేశసంకల్పములే ప్రధానములు. యే వ్యవహారములో చేరమాడినను ఆయన కదియే లక్ష్యముగ నుండును. యిప్పుడు కాంగ్రెసువారికి యెంతటి అధికారము చేతికి వచ్చునను విషయము ఆయనకు ప్రధానము కాదు. గవర్నమెంటువారు యేభావముతో యెంతవరకు మనకన్నూర్తిగ అంగీకరింపగలరను విషయమే ఆయనకు ప్రధానము. కాంగ్రెసువారు మంత్రులను విధించుటకు కారణమేమనగా గవర్నమెంటువారి చిత్తశుద్ధిని పరీక్షించుటయే. కాంగ్రెసువారు మంత్రిపదవులను స్వీకరింపవలెనని గవర్నమెంటువారు త్రికరణశుద్ధిగ కోరుచున్నారా లేదా? ఆ ఒక విషయము నే పరీక్షించుటకు మహాత్ముడు తన బిగువును సడలించి గవర్నమెంటు వారికి తాను సన్నిహితుడనగుటకు యత్నించుచున్నాడు. గవర్నరుగారు ప్రత్యేక అధికారములు రద్దుకావలెనని మొదట కోరినారు. గవర్నరుగారు తన స్వయంవిచక్షణాధికారములను చలాయింపుము అనే వాగ్దానము చేస్తే చాలునన్నాడు. అట్టి వాగ్దానము ఇద్దరు ఘనాపాటి పెద్దమనుష్యులకు జరిగిన ఒడంబడికవలె జరిగినచో చాలు నన్నాడు గనుక గవర్నరుకును, మంత్రులకును తగాదా యేర్పడితే మంత్రులను గవర్నర్ బర్తరపు చేయవలెను. కాని మంత్రులు స్వబుద్ధిని రాజీనామాయివ్వరు. ఆసేమరతునకు ఒప్పుకుంటే చాలునన్నాడు. ఆమరతునుకూడ యిప్పుడు మరింత సులభము చేసినారు. గవర్నరు నిర్బంధించిన మీదటనే మంత్రులు రాజీనామాయివ్వవలసియుందురు. అసేమరతు ఉండేయెడల చాలునన్నాడు. గాంధిగారు ఆఖరుపెట్టునకు దిగినారు. కారవులతో పాండవులు పిల్లైవంతివరకు యుద్ధము జరుగకుండా సంధి చేసికొనవలెనని యత్నించినారు. సంజయరాయబారము జరిగినది. కృష్ణరాయబారము జరిగినది. పాండవులకు అయిదుగురికి అయిరుఊళ్లు ఇచ్చినచో చాలునన్నారు. అందుకుకూడ కారవులు ఒప్పుకోలేదు. అంతి మూర్ఖముగా ఉన్నందువలన కారవులకు రానున్న ముప్పును గూర్చి శ్రీకృష్ణుడు వివరించి చెప్పినాడు. అదే విధముగ నేడు గాంధిగారు రాయబారము జరుపుచున్నారు.

ప్రశ్న:— దారుణమైన ముప్పు ఈ విషయములో యే విధముగ సంభవింపగలదు?

జవాబు:— అదే నే నిప్పుడు చెప్పబోవుచున్నాను. గాంధిగారికిని, టైమ్స్ ఆఫ్ ఇండియా పత్రికాప్రతినిధికిని జరిగిన సంభాషణలో చిట్టచివర పేరాను మనమిప్పుడు గమనింపవలసియున్నది. కాంగ్రెసువారు మంత్రిపదవులను స్వీకరించుటకు బ్రిటిష్ గవర్నమెంటువారు కించిత్ అయినను అవకాశమివ్వనియెడల ప్రతిష్టంభన మేర్పడును. రాజ్యాంగ చట్టములో విధింపబడిన పరిపాలనాచక్రము స్తంభించియుండును, ఈ ముప్పు రాగలదనియు, తాను అందుకు సంసిద్ధుడననియు గాంధిజీ చెప్పుచున్నాడు. కాని అట్టి ప్రతిష్టంభనము వల్ల భారతదేశమునకును ద్వేషము విరోధము అంతకంతకు హెచ్చి ప్రబలుచుండును. యిట్టిది సంభవించుట తన కెంతమాత్రమును యిష్టములేదని చెప్పుచున్నాను. కాని అనివార్యముగ అట్టి దసంభవించినయెడల అట్టి దారుణ పరిణామము జరుగకుండా తన ప్రాణమునయినను ధారపోసెదననియు, అప్పటికినికూడ తన ప్రయత్నములన్నియు విఫలమయ్యెడి కాలము రాగలదనియు, చిట్టచివర వాక్యములో చెప్పియున్నాడు. గవర్నమెంటువారు భీష్మించియున్నయెడల గాంధిగారి ప్రయత్నము లన్నియును విఫలమయ్యెడితరుణము సమీపించగలదు. ఆయన ప్రయత్నములు విఫలమయ్యెడియెడల దేశమునకు ఘోరావస్థ సంభవించును. అట్టి ఘోరావస్థ నివారించుటకై గాంధీజీ తన ప్రాణములు సర్పించి మరణించునా. యెట్లని అడిగెదరేమో? చావునకు సిద్ధమై ఉపవాసదీక్ష వహించును అనగా ప్రాయోపవేశ మొనర్చును.

ప్రశ్న:—అదేమిటి? చాల విపరీతముగా నున్నదే? గాంధిజీయొక్క అభిప్రాయ ప్రకటనలో ఈ విషయమెక్కడను సూచింపబడలేదే.

జవాబు:— సూచనగా చెప్పవలసిన దేమియు లేదు. అది స్పష్టమైన విషయము. గాంధిజీ తన యెదిరిపక్షమునకు సమాధానావకాశములను ఆపారముగా నొసగుచుండును. జిలియస్ సీజరు వాలాబాను హత్యలసందర్భములో బ్రిటిష్ గవర్నమెంటువారు తుమాపణ చెప్పితే చాలునన్నారు. ఆహత్యలను జరిపించిన డయరునేగాని బర్తరపు కూడ చేయనక్కర లేదన్నాడు. తుమాపణ మాత్రమే కోరడము మన కన్నుడు స్వాభిమానముగా కన్పించినది. పంజాబు హత్యలకు ప్రతీకారముగా సాన్‌కో ఆపరేషను మొట్టమొదట ప్రారంభించినారు. స్వరాజ్యము కొరకు కాదు. సహాయ నిరాకరణోద్యమము వంటి మహోద్యమమునకు పంజాబు హత్యలేనిమిత్తకారణముగా నుండుట చాలదనియు, స్వరాజ్య సంపాదన కొరకై ఆ ఉద్యమమును ప్రారంభించి నట్లుగా చెప్పవలెననియు, విజయరాఘవాచారి గారు అప్పట్లో కోరియుండిరి. ఆ ప్రకారముగానే స్వరాజ్యము కొరకే సాన్‌కోఆపరేషను సాగించుచున్నా మని చెప్పిరి. భారతదేశమునకు అధినివేశ ప్రతిపత్తి నొసంగెదమని వాగ్దానము చేసినచాలునని 1929 వ సంవత్సరములో బ్రిటిషు ప్రధానమంత్రిని గాంధిజీ కోరెను కాని ఆలోచిక నిరాకరింపబడెను. తత్ఫలితముగ సంపూర్ణస్వాతంత్ర్యమే కాంగ్రెసు పరమావధి యని తీర్మానింపబడెను. సత్యాగ్రహము ప్రారంభింపబడెను. నేడు కాంగ్రెసుపార్టీవారు శాసనసభలలో ప్రవేశించుటకు గాంధిజీ సమాధాన పడినాడు. మంత్రిపదవులను స్వీకరించుటకుకూడ ఒప్పుకొనినారు అట్టిపదవీ స్వీకరణమునకై ఒక మరతును విధించి ఆ మరతుయొక్క బిగువును క్రమేణసడలించి ఒక్కొక్కమెట్టుగా క్రిందికిదిగినాడు. ఈ ఆఖరుమెట్టమీద యిప్పుడు నిలవబడియున్నాడు. దీనికికూడ ఇంగ్లీషువారు అంగీకరించినయెడల ఇండియాకును, ఇంగ్లాండుకును విరోధము వృద్ధికాకుండుటకై విశ్వప్రయత్నము చేసి ఆత్మార్పణముచేయుటకు సిద్ధముగానున్నారు. తానిట్టి ప్రాయోపవేశదీక్షను వహించెదనని యిదివరలో 11-3-32 తేదిని పర్లామ్యూల్‌హోర్‌గారికి వ్రాసిన వుత్తరములో తెలియజేశియుండెను. అప్పట్లో గవర్నమెంటువారు సాగించుచుండిన నిరంకుశ నిర్బంధ విధానమును గురించి ఆ వుత్తరములో ఘోరుగా రికియిట్లు వ్రాసియుండెను.

ఈకూర నిర్బంధ విధానము ఈ విధముగ సాగుటకు వీలులేదు. యిందువలన ఇంగ్లాండుకును, ఇండియాకును మధ్య విరోధము వృద్ధియగును దీనికి నేను జవాబు దారి వహించి నివారింపగలిగిన యెడల నేను చేయదగినదియేదికలదు. శాసనోల్లంఘనమును, సత్యాగ్రహమును నేనెంతమాత్రమును నిలుపజాలను. అది నాకు ఒకమత విశ్వాసము వంటిది. నేను సర్వమానవ స్వాతంత్ర్యప్రియుడను. ప్రజాస్వాతంత్ర్యాధికారమును చలాయించుటకు భుజబలమును ప్రయోగించుట అసంబద్ధ విషయమని నా మతిము. కాబట్టి భుజబలమును చూపి భిక్షకరించుటకు బదులుగా సత్యాగ్రహమే తగిన సాధనమని నేను నమ్మియున్నాను. యే సందర్భములలో దౌర్జన్యాధికారము అవశ్యకమనియు, సమంజసమనియు భావింపబడునో ఆ సందర్భములో నే నసత్యాగ్రహమును అవలంబించెదను. ఈ సత్యాగ్రహ తత్వమువలన కొన్ని సందర్భములలో సత్యాగ్రహి అయినవాడు తన్నుతానే బలియిచ్చువాడగును, అనగా ప్రాణము పోవువరకును ఉపవాసము చేయవలసినవాడగును. కాని అట్టి సందర్భావసరము నాకు యింకను కలుగలేదు."

అట్టిసమయ మింకను రాలేదు. బ్రిటిష్ గవర్నమెంటువారు మన్నించి గాంధీజీ కోరిన అత్యంత మృదువైన కనిష్ఠ వాంఛితమునుకూడ అంగీకరింపనియెడల అట్టి సందర్భావసరము గాంధీజీకి తప్పక కలుగును. హరిజనులను హిందుసంఘములోనుండి విడదీసి ప్రత్యేక నియోజకవర్గముల నేర్పాటు చేయకూడదనియు, అట్టిది జరుగకుండ తనప్రాణములనైనా అర్పించెదననియు రెండవ రౌండు టేబిలు సభలో గాంధిజీ చెప్పియుండెను. ఆ మాటలనే రౌండుటేబిలు సభనుండి తిరిగివచ్చినప్పుడు బొంబాయిలో అపట్ మైదానముపై జరిగిన సభలోకూడ గాంధిజీ చెప్పియుండెను. ఆయన ఆమాటలను పలికినప్పుడు ఆవాక్యములను యెవరును అంతగా గమనింపలేదు, అదే విధముగ టైమ్స్ ఆఫ్ ఇండియా పత్రికా ప్రతినిధితో జరిగిన సంభాషణలోని చివరవాక్యములను కూడ యెవరును అంతగా గమనించుట లేదు.


# మోహినితైలము

5 తులా నూనెగల సిసా 1-కి 0-12-0

అమృతాంజనం లిమిటెడ్.

బొంబాయి. — మచిలీపట్నం.


# గుజరాతీలో నూనెగానుగలు

## జవారీబాయి పటేలుగారు

నువ్వులు వేరుశనగలు మున్నగునవాటినుండి నూనెనుతీయునట్టి గానుగల నిర్మాణములో చాల భేదములున్నవి నేను గుజరాతులో నెలరోజులు సంచారముచేసి పలురకముల గానుగలను చూచితిని కొన్నిటిలో నూనె వెళ్లుటకు ఒకగొట్టము నమర్చిరి మరికొన్నిటిలో ఒకసుడ్డతో నొక్కనేగాని నూనె రాదు. గొట్టమునమర్చుపద్ధతి 30 ఏండ్లనుండి వాడుకలోనున్నను యిప్పటికింకను అందరును యీ పద్ధతినే అవలంబించుటలేదు. అందరు వడ్డంగులను నూనెగానుగలను చేయుచున్నారు. వీరిసంఖ్య చాలకొద్దిగానుండుటచే వీరికి పని చాల అధికముగా నున్నదిగాన వీరు పిలిచినవెంటనే రారు. వీరు ధనమును హెచ్చుగా కోరెదరు

నూనెగానుగను చేయుటలో కష్టమేమియును లేదు. వడ్రముపని తెలిసిన వారందరును మిక్కిలి సులభముగానే గానుగలను చేయగలుగుదురు. గానుగలను ఉపయోగించగోరువారికి గానుగలకు మరామత్తు చేయుపద్ధతి గూడ తెలిసియుండవలెను. నూనెతీయు పద్ధతి మరామత్తు చేయునట్టి వడ్రంగులకు తెలియదు. మరామత్తు చేయుపద్ధతి నూనెతీయువారికి తెలియదు. గానుగలను చేయుట, మరామత్తుచేయుట, నూనెతీయుట యీ పనులన్నియును తెలిసినవారే యీ పరిశ్రమను ప్రారంభించుట మిక్కిలి మంచిపద్ధతి.

గుజరాతులోని గానుగలపైని మనుష్యుడు గూర్చుండుటకు ప్రత్యేకమస్థల మున్నది. ఇది అన్ని గానుగలకును యుండదు. కోలుకు (మోర్టారు) పైకొనను నాలుగు కర్రలతో నీ స్థానము అమర్చబడును. ఒకడు సుఖముగా దీని మీద కూర్చుని ఎద్దులను అదిలించు చుండగలడు. గింజలు నలగుచున్న స్థలము దగ్గరనే యితడు కూర్చుండునుగాన నీళ్లిపుడు పోయవలెనో యితనికి కనబడుచునే యుండును. చుట్టుబోదె లేక గానుగ చుట్టుకొలత 4 లేక 4½ అడుగులుండును. కాని మనుష్యుడు కూర్చుండుటకుస్థానము నేర్పరుచుటవలన పైభాగమున చుట్టుకొలత యింకను విశాలముగానుండును. అందువలన గింజకు స్థలమధికముగా నుండును. ఈస్థానము కోలుకొనకు ఎక్కువ ఆకానును కలిగించును గాన కోలు ఎక్కువకాలము మన్నును. కోలుచేయుటగూడ దీనివలన చాల సులభమగును. ఈ స్థానమునకు వెనుక ప్రక్కను రెండు మూడు చిన్నచిన్నకర్రపలకలు నమర్చినచో మనుష్యుడు చెర్లబడుటకు గూడ వీలుగా నుండును.

బరువుయొక్క దూలము ఎక్కువ పొడుగుగా నున్నచో దానిని లాగునట్టి ఎద్దుకు శ్రమ తక్కువగా నుండును. దూలముపొడుగు హెచ్చుగా నున్నచో ఎద్దు తిరుగవలసిన స్థలముయొక్క కొలతగూడ అధికమగును. అందువలన కోకలి నింపాదిగా తిరుగుచుండును. గుజరాతుగానుగలలో దూలములు చాల పొట్టివిగా నున్నవి

గుజరాతు గానుగలమీద 75 లేక 90 నిమిషములలో నొక వాయపూర్తిగా నలిగిపోవును. (1) అచటిఎద్దు బలమైనవి, అవి చాల చురుకుగా నడుచును అవి తిరుగవలసిన చుట్టుకొలతదూరము చాల తక్కువ. అవి ఒకనిమిషమునకు అయిదుచుట్లు తిరుగగలవు. గానుగ వడిగా తిరుగుటవలన దానిలో వేడి అధికమగును. అందువలన నది త్వరగా వెడలివచ్చును. (2) గ్రూపులు గింజలను త్వరగా నలుగగొట్టును (3) ఒక వాయుకు 12 లేక 18 పౌనుల గింజలకంటె హెచ్చుగా పోయ వీలులేదు. గింజలను కొద్దిగా పోయుటవలన అది త్వరగాను పూర్తిగాను నలుగును గాన నూనె కొంత హెచ్చుగానే దిగును. (4) నూనె దిగునట్టి గొట్టములు వంకర లేకుండ తిన్నగా నుండును గాన నూనె అతిశీఘ్రముగానే వెడలివచ్చును.

నూనెతీయువాడు యితరుల గింజలనుండి నూనె తీయవలసివచ్చినపుడు వాటితో బేరమాడుకొని నూనెతీయును అపుడుపనిచాలచుకుగా జరుగును. నూనె పూర్తిగా వెడలిపోక పూర్వమే తెలికపిండి నతడు తీసుకొనును. ఇతరులకు 8 పౌనులనూనెనిచ్చుట కతడు పుచ్చుకొనిన గింజలతో నతడు తన నిమిత్తము నూనెనుతీయు నెడల 8½ లేక 9 పౌనులనూనెను తీసుకొనును. తెలికపిండిని తమపశువులకు వేసుకొనుట కిటులచేసినచో నష్టము లేదుగాని పిండిని అమ్ముకోరువారికిని నూనె తీసినవానికి అడ్డికింద నియ్యగోరువారికిని, దీనివలన నష్టము కలుగుట నిశ్చయము.

(హరిజను 5-6 37)

* * * *

# ప్రేమ విషాదము

## ఇద్దరును ఆత్మహత్యచేసికొనుట

ఒక నగరమున ఒక వైశ్యునకు 16 యేళ్ల వయసుగల కుమార్తె యున్నది. అతని భార్య సోదరుడుగూడ ఆ నగరమునే ఒకకళాశాలలో చదువుచుండెను. అతని వయసు 21 సంవత్సరములు. మేనకోడలికిని మేనమామకును పరస్పర ప్రేమ కలిగినది. వారిద్దరును రహస్యముగా కలియుచుండుటచే ఆ యువతి గర్భవతి యైనది. వారికి వివాహము కాలేదుగాన ఆ వార్త వెల్లడియయిన అపఖ్యాతికలుగునని ఆ యువతియువకులిరువురును విషముత్రాగి మృతినొందిరి. వారిద్దరికిని పెళ్లి చేసియున్నచో యీ ఘోరము జరిగియుండెడిదికాదని నేను తెలిపితినిగాని నామాట యెవరును వినలేదని ఒకరు నాకు వ్రాసిరి.

ఈ విషయములో చనిపోయినవా రిద్దరును ప్రాజ్ఞులివచ్చినవారే. మేము వివాహము చేసుకొనెదమని వారు పట్టుపట్టినచో దాని నెవ్వరును నిరోధింపజాలరు. అవివాహము సరియైనదని ఆ తెగవారు అంగీకరింపక పోవచ్చునుగాని వారు ఆత్మహత్య నొనరించుకొనవలసినట్టిస్థితిని కలిగించుట మిక్కిలి క్రూరమే యగును. సంఘమువారు చేసిన దౌర్జన్యములవలననే వీరిద్దరును ఆత్మహత్య చేసుకొనునట్లు నాకు చేరిన లేఖవలన తెలియుచున్నది. ఇది నిజమైనచో వైశ్యసంఘము వారిచర్య మిక్కిలి అనుచితమేయగును" అని గాంధిమహాత్ముడు వ్రాసెను.

(హరిజన్ 29-5-37)

# శ్రీకాకుళం

## జిల్లాబోర్డు మీటింగు

శ్రీకాకుళం, జూన్ 7:—

తే 5-6-37 శనివారము మధ్యాహ్నము 8 గంటలకు శ్రీకాకుళంజిల్లాబోర్డు ఎక్యుటివ్ కమిటీమీటింగు మిల్లి గిరిగు వెంకటసీతాపతిరావు పంతులుగారి అధ్యక్షతను జరిగినది.

1987-38 సంవత్సరము బోర్డు ఎలిమెంటరీ పాఠశాలలకు పుస్తకములను నిర్ణయించు విషయము చర్చకు వచ్చెను. 1935 సంవత్సరములు వరకును పుస్తకములను మార్చకూడదని మద్రాసు గవర్నమెంటు ఆర్డరుప్రకారము నిర్ణయించిన పుస్తకములు యిప్పటి పరిస్థితులకు సరిపోవనియు మరియు కొన్ని ముఖ్యములైన పుస్తకములను బదలీచేయుటచే బాలురకు నష్టములుగలవనియు, చర్చజరిగినది.

మీదుమిక్కిలి తెలుగుపుస్తకముల విషయములో ఒక కంపెనీవారియొక్క ఓక్కటీసెట్టుగల వివిధతరగతుల పుస్తకములను నిర్ణయించకపోవటమువల్ల బాలురు ప్రతిసంవత్సరమున్ను క్రొత్తపుస్తకములు ఈ ఆర్థికదుస్థితి దినములలో కొనుటకష్టము. యనుననియు అందువలన ఆలోచనను తొలగించి వెంకట్రామఅండ్‌కో వారి పుస్తకములను ఆంధ్రవాచకములే బాగున్నవని కమిటీవారు నిర్ణయించిరి.

పైచెప్పబడిన ప్రకారము కమిటీవారు తీర్మానమును చేయుచు తీర్మానమును యమలజరువుటకు ముందు విశాఖపట్నంజిల్లా విద్యావాఖాధికారియొక్కయు, ఇన్స్పెక్టర్ ఆఫ్‌స్కూలు అనుమతిని పొందవలయునని కమిటీవారు నిర్ణయించుకోవడమైనది.

## జూనుకేసు

శ్రీకాకుళం సబ్‌డివిజనల్ మేజస్ట్రేటు కోర్టులో తే 5-7-37 దిని నరసన్నపేట కాపురస్థులగు 1 వైశ్యరాజు సుబ్బరాజు 2 బోయిన ఆదివారాయణ 3 నక్కా యెర్రియ్యలను 3 గురుపైన ఆయూరుపోలీసువారు తెచ్చిన జామీనుకేసు విచారణ ప్రారంభమైనది. పోలీసువారు వీరినిక్రిమినల్ ప్రాసీజరుకోడ్ శెక్షన్ 110 క్రింద చార్జిచేయుచు క్రిందకనుబఱచినశేరములు చేయుచున్నారనియు, అందువలన వీరు ఒకసంవత్సరమువఱకు పత్రపరిపాలనము గలిగియుండుటకు ఇన్సిరు స్యూరిటీలతో తగిన హామీని యిచ్చునట్లు కోర్టువారు ఆర్డరు చేయవలసినట్లు కోరిరి.

## నేరములు

మొదటి యిఱువురును వైశ్యులు మూడవయతడు చలమకులమునకు జెందిన యతడు. వీరు మువ్వురు చర్యలయెడ ఆ గ్రామస్థులేగాక చుట్టుపట్ల గ్రామస్థులుకూడా భయము జెందుచున్నారు. వీరు మువ్వురు చెప్పినప్రకారము ప్రజలు నడుచుకొనునట్లు గోయటయు, అట్లు నడువనియెడల అట్టివారికేదో యొక అపకారము గావించుటయు, నిష్కారణముగా ప్రజలను బెదరించి తమకు కావలసిన పైకమును రాబట్టుట, అదియుగాక లాఠీకఱ్ఱలతో యిరుసుపారుగిండ్లలో చొరబడి తలుపులు బద్దలుకొట్టుట, దుకాణదార్లను దుకాణములనుండి తరిమివేసి అంగడులలో సామగ్రిని బైటపారవేయుట, ఇండ్లపైని రాళ్లను రువ్వుట, దొంగతనములు జేయుట, పంచాయతీబోర్డు, పంచాయతీకోర్టు, లెజిస్లేటివ్ ఎసంబ్లీ ఎన్నికలలో యెవరు పైకము యెక్కువయచ్చిన వారితరపున పనిజేయుచు ఓటర్లను తిమపార్టీ ప్రతినిధికి ఓట్లనియ్యకలేనని బెదరించుట మున్నగు పనులను వీరు గావించుచున్నట్లు నేర మారోపింపబడెను.

మొదటిరోజున 9 గురు సాక్షులను ప్రాసెక్యూషన్ వారితరపున విచారించి మిగిలిన సాక్షులను తే 28-6-37 దిని పెక్కిలి క్యాంపులో విచారించుటకై వాయిదా వేయబడెను. ప్రాసెక్యూషన్ తరపున ప్రాసెక్యూటింగ్ సబ్‌యినస్పెక్టరు కడియాల జగన్నాథం పంతులుగారు కేసు నడిపిరి. పెండ్యాల వెంకట్రావు పంతులు B A. B L గారు ప్రతివాదుల తరపున నిలచిరి.

# తెనాలిలో హరిజనసభ

తెనాలిలో ది 22-6-37 తేది మంగళవారము, కొల్లా తాయారమ్మగారిచే స్థాపించబడిన, శ్రీ శ్రద్ధానంద ఆశ్రమములో ఆంధ్రరాష్ట్ర ఆంధ్ర స్వతంత్ర సభలో జరిగిన విషయములను, అన్యాయితము స్వీకారము చేయుట, లేక చేయకపోవుట, యిదివఱకుయున్న జిల్లా సంఘములు గాక, తాలూకాసంఘములు, గ్రామసంఘములు స్థాపించుట, మున్నగునవి త్రియుతక్షేమకార్యక్రమ్యా బి. ఏ. ఎల్. ఎల్. బి. అండ్ ఎం. ఎల్. ఏ. గారి అధ్యక్షతక్రింద సభ జరుపబడును. ఇతర గ్రామములనుండి వచ్చినవారికి భోజనసదుపాయములు చేయబడును.

బొల్లాప్రగడ్డ రామదాసు.

## 4 వ వైద్యవిద్వాన్ పట్టభద్రుల సమ్మేళనము

"ఆమోదింపబడిన తీర్మానములు"

(అ) ఆంధ్రఆయుర్వేద విద్యాపీఠ కార్యక్రమమున ఈ సంవత్సరమునకు ఆయుర్వేద విషయమునందు ౧ భాగమునకు చెల్పుల కీసభవారు తీర్మానించుచున్నారు.

(ఆ) ఆంధ్ర దేశమునందలి వైద్యులందరును ఈ విద్యాపీఠమున సభ్యులుగా చేరి పై పరిశోధనా భాగమును జయప్రద మొనర్చి నీ సభవారు కోరుచున్నారు.

(ఇ) ఆంధ్రదేశమున ప్రతి ముఖ్యప్రదేశమున ఆయుర్వేద పరిశోధక సంస్థల స్థాపించి విద్యాపీఠముతో సానుబద్ధములుగజేసి పరిశోధనా కార్యమును తోడ్పడ వలయుననియు, ఈ విషయమున సుత్సాహముగల వైద్యేతరులను మహాశయులుకూడా నీ కార్యక్రమమున నీ సంస్థలకు తోడ్పడవలయుననియు నీ సభవారు కోరుచున్నారు.

వైద్యులందరు తాము చికిత్సచేసిన వ్యాధుల చరిత్రలను వ్రాయుచుంటకును, వాని ప్రతులను మూడు మాసముల కొకసారి విద్యాపీఠ కార్యస్థానమునకు పంపుచుండుటకును ఈ సభవారు కోరుచున్నారు.

ఇకనుండి ప్రతి ఆరు మాసములకును ఒకసారి మరియత్వధిలను ప్రత్యేకముగ జరుపుచుండుట కీసభవారు తీర్మానించుచున్నారు.

ఈ సంవత్సరము మొదలు విద్యాపీఠ పక్షమున మరల ఓషధి ప్రస్థాన కార్యక్రమమును జరుపవేసభవారు కోరుచున్నారు.

ఇకనుండి ఆయుర్వేద శాఖను జి. ఓ. లతో పరిపాలింపక ఈ శాఖను మద్రాసు శాసనసభకు వప్పగించుట సమంజసమగునని ఈ సభవారు మదరాసు గవర్నమెంటు వారికి సూచించుచున్నారు.

౬. ఇదివరకు నామినేటు చేయబడిన సెంట్రల్ బోర్డు ఆఫ్ ఇండియన్ మెడిసన్ అను సంస్థను రిజిస్టరుచేయబడిన వైద్యసంఘముచే ఎన్నుకొనబడిన సభ్యులు గలిగినదిగ చేయబడవలయుననియు, గవర్నమెంటు ఇండియన్ మెడికల్ మ్యాక్టులుయొక్క జిల్లాబోర్డు వైద్యశాలల యొక్కయు పరిపాలనపై అట్టి బోర్డులలో జరుచుట యుక్తమనియు ఈ సభవారు తమ అభిప్రాయమును మదరాసు గవర్నమెంటుకు తెలుపుచున్నారు.

౩. జిల్లాబోర్డుల ఆయుర్వేద వైద్యశాలలకు మందుల టెండర్లు తీసుకొనునప్పుడు కనిష్ఠధరలు కలిగినవానినే తీసుకొన వలయుననియు జి. ఓ. వలన కలుగుచుండు అనర్థములను గవర్నమెంటు వారికి తెలుపుచు ఆ జి. ఓ. ను మార్చుట ఆవశ్యకమని ఈ సభవారు తెలుపుచున్నారు. లోయస్టు రేట్లు జి. ఓ. వలన అనర్థములను తొలగింప జాలవందులకు ప్రస్తుత సెంట్రల్ బోర్డు ఆఫ్ యిండియన్ మెడిసన్ వారి అసమర్థత నీసభవారు నిరసించుచున్నారు.

ఈ అనర్థములను తొలగించుటకై చేయబడిన సెంట్రల్ ఇండియన్ మెడికల్ స్టోర్సును స్థాపించు సూచన రికగ్నైజ్ ఫార్మసీలకు నష్టమును కలుగజేయునది యగుటచే ఆ సూచనను తిరస్కరింపవలయునని మన రాజధాని జిల్లా బోర్డులకు ఈసభవారు పలహా నొసంగుచున్నారు.

ఇండియన్ మెడికల్ రిజిస్ట్రేషన్ పందలి ఎ. బి. క్లాసుల విభాగమును ఈక్లాసులకుగల హక్కులయందలి భిన్నభావములను ఖండించుచు రిజిష్టరు పొందిన వైద్యులందరికును సమానమగు హక్కులుండునట్లు జి. వో. లనువరింప వలయునని మదరాసు గవర్నమెంటువారి నీసభవారు ఆడుగుచున్నారు.

అల్లు అందరికిని సమానహక్కులు ఈయని ఎడల (బి) క్లాసు రిజిష్టరు పొందినవారందరును తమ రిజిస్ట్రేషనును రద్దుపఱచుకొనుటకు పంపిద్దు లుగ మండవలయునని యీసభవారు సూచించుచున్నారు.

కాశీలోని అఖిలభారత ఆయుర్వేద విద్యాపీఠమును దానిపరీక్షలను రికగ్నైజుచేసి ఆపరీక్షలయందు తీర్ణులయినవారికి 10 సంవత్సరముల స్థాపికేటు అక్కర లేకనే రిజిష్టరుచేయుటకు అంగీకరించిన సెంట్రల్ బోర్డు ఆఫ్ యిండియన్ మెడిసన్ వారు తమ పలుకుబడికి లోబడిన ఆంధ్రప్రాంతమునందలి 12 సంవత్సరములుగ జరుగుచుండిన ఆంధ్ర ఆయుర్వేద విద్యాపీఠమును రికగ్నైజుచేయక ఈ పరీక్షలయందు తీర్ణులయినవారికి పన్నెండు సంవత్సరముల సర్టిఫికేటు లేనిది రిజిష్టరుచేయనిరాకరించుచు కనుపరుచుచుండు సంకుచితభావమును నిరసించుచు యీ అన్యాయమునురించి సామ్రాజ్యశాసనగవర్నమెంటు దృష్టిలోనికితెచ్చుటకు యీసభవారు తీర్మానించుచున్నారు.

వైద్యవిద్వాన్,
పోగుల శివశంకరరావు ఏ. ఆర్. ఏ. సి.

## కొత్తపట్నం పాఠశాల

కంభం తాలూకా కాంగ్రెసుసంఘమువారు తా 5-6-87 తేదీన సమావేశమై అంగీకరించిన తీర్మానములు:—

పౌరహక్కుల పక్షమున కొంతకై ధైర్యముతో త్రీచనిర్బంధనలకు గురియైన పోదర సోదరీమణులు తమ ఈ సంఘమువారు అభినందించుచున్నారు.

## చెన్నపురి రజకయువజనసంఘ ద్వితీయవార్షికోత్సవము

'రజకులు ప్రజారోగ్యమునకు చేయు సేవ సాటిలేనిది'

సభాధ్యక్షుడు దివాన్ బహదూర్ ఆర్. సుబ్బయ్యనాయుడుగారి హెచ్చరిక

మదరాసు, జూన్ 9:—

వృత్తిగౌరవమును మీరు గ్రహించినచో జాతి భేదములు కలవను భావము మిమ్ము బాధింపజాలదు. అనుచు నిన్న సాయంత్రము మదరాసు చెట్టిపట్టు దోబిఖానా యందు జరిగిన సంఘ చెన్నపురి రజకయువజన ద్వితీయ వార్షికోత్సవమునకు అధ్యక్షత వహించిన కార్పొరేషన్ కమిషనరు దివాన్ బహదూరు ఆర్. సుబ్బయ్యనాయుడుగారు పలికిరి. సభను ప్రారంభించు సంఘకార్యదర్శి వార్షిక నివేదికను చదివిరి.

ఈ సంఘ సభ్యుల సంఖ్య యీసంవత్సరమున 40 నుండి 52 వరకు పెరిగినదనియు, వసూలయిన 171-13-0 లలోను 48-6-0 నిలవ వున్నదనియు చెప్పెను, యీజాతివారికి కూడ తక్కిన నిమ్న జాతివారి కిచ్చిన ప్రత్యేక హోదాగుర్యములను ప్రభుత్వమువారిగ్వవలయునని కోరుచు, 'చాక్లి' మొదలగు వివిధపదములతో పిలుచుట మాని తమను 'రజకు' లని పిలువవలయునని కోరుచు నిశ్చేదికను ముగించిరి.

అనంతరము సామివెంకటాచలచెట్టిగారు సంతాపము తీర్చుచు, రజకులందరును ప్రాథమిక విద్యను తప్పక అభ్యసింపవలయుననియును, ప్రతికులము వారికిని విద్య అవసరమనియు ఏ వృత్తి చేసినను యీ దినములలో ఆగౌరవపడవలసిన అవసరము లేదనియు, ప్రతి వృత్తియును గౌరవప్రదమైనదే యనియును, తమ వృత్తియందు లక్ష్యముంచి పనిచేయుట ప్రతివారికిని ధర్మమనియును, బట్టలు ఉతుకు పరిశ్రమను పాతకాలపు పద్ధతులతో గాక నవీనపద్ధతులతో చేయవలయుననియును, త్రాగుడు మానవలయుననియును చెప్పుచు, కార్పొరేషనువారు నగరమందంతటను దోభీఖానాలను నిర్మాటుచేయవలసిన అవసరము గలదని చెప్పిరి.

శ్రీమతి అమ్ముస్వామి నాథన్ గారు మాట్లాడుచు, ఈజాతివారు, సంఘమునకు చేయుచున్న సేవలు అప్రతిమానమనియు, యీసంఘపు అభివృద్ధికి పాటుపడవలసిన అవసరము నగరవాసు లందరికిని కలదనియు, రజకులందరును విద్యనభ్యసింపవలయుననియును చెప్పిరి.

పి. పకీరుస్వామిపిళ్లెగారు మాట్లాడుచు, యిట్టి సంఘము పాశ్చాత్యదేశము లన్నిటియందును న్నవనియు, మనదేశమున గూడ ప్రతియూరను యీసంఘములు, యీవృత్తి అభివృద్ధికొరకు పాటుపడవలసి యేర్పడవలయుననియు చెప్పిరి.

ఆనిజిక్ తరఫున కార్పొరేషను కౌన్సిలరు సి. బాసుదేవ్ గారు, యీసంఘమువారి తరఫున కార్పొరేషనువంగు తాను పనిచేయుదునని చెప్పుచు, ప్రభుత్వమువారు రజకులకుకూడ కో-ఆపరేటివ్ డిపార్టుమెంటున తగిన సౌకర్యములు నేర్పాటుచేయవలెనని చెప్పిరి.

అనంతరము, సభాధ్యక్షులను సుబ్బయ్యనాయుడుగారు అధ్యక్షస్థానమును అలంకరించునంతవరకు యీప్రస్తుతానికి యేర్పాటయిన రజకమహాసభ యిది యొక్కటియే యగుటచే ఆ సంఘములు దేశమంతటను యేర్పడి అభివృద్ధి పొందవలయుననియును, మదరాసు రజకులు, తమజాతి హీనస్థితిలో నున్నదని గ్రహించి దాని అభివృద్ధికై పాటుపడుట శుభసూచకమనియును, ప్రజారోగ్యమునకొరకు సాటిలేని సేవ చేయుజాతి, రజకజాతియేయనియు, ఇటీవలి వరకును హిందూదేశమున వృత్తిగౌరవమునకు ప్రాధాన్యము లేకపోయెనుగాని, యిప్పుడిప్పుడే ప్రపంచమందరును కులములలో నేమియు లేదనియును, వృత్తికే గౌరవముగలదనియు గ్రహించుచున్నారనియు చెప్పుచు, రజకులందరును త్రాగుడు మొదలగు దురలవాటులను మానివేసి తమకులమునందలి ప్రతిబాలుడును బాలికయును విద్యావంతులగునట్లు శ్రద్ధవహింపవలయునని కోరుచు, ప్రభుత్వమువారు, రజకుల కోరికలను చెల్లించుచు వారికికూడ తగు సౌకర్యములనిచ్చి, లెక్కలజీస్కూలునందు బట్టలుతుకు పరిశ్రమనుకూడ బోధించునట్లు చేయుట యుక్తమనుచు, రజకులు కార్పొరేషనువారిని కోరిన కోర్కెలను త్వరలో తీర్చుటకు వాగ్దానమిచ్చిరి.

ఒకటి రెండేండ్లలో, యింకను యెక్కువ దోభీఖానాలు యేర్పాటు చేయుదు మనిరి.

తరువాత యీసంఘమువారు స్థాపించిన స్కూలునకు శ్రద్ధగా వచ్చెడి బాలబాలికలకు బహుమానములను పంచిపెట్టిరి. అంతటితో సభ ముగిసెను.

(ఏ) తెల్కాలికి నాంత్రివర్గమువారి పాలనా విధానమును కొత్తపట్నం పాఠశాల విద్యార్థులపై వారు ప్రయోగించిన తీవ్రనిర్బంధనలను ఈ సంఘమువారు నిరసించుచున్నారు.

(3) కాంగ్రెసువారిచే శాసనోల్లంఘనము ఆపుదులలో నున్నను పౌరహక్కులను ఆత్మగౌరవమును కాపాడుకొనుటకు కొత్తపట్నం పాఠశాల విద్యార్థులు వ్యక్తిగతంగా చేసిన శాసనోల్లంఘన వారిసందర్భములలో న్యాయమని ఈ సంఘమువారు భావించుచున్నారు.

డాక్టరు యస్. గోపాలకర్మ.

## రాజకీయపరిస్థితులు

బందరు పౌరసభ మ్యునిసిపలు ఎన్నికల విజ్ఞప్తి

(ఒకవిలేఖరి)

మచిలీపట్టణము, జూన్ 7:—

నిన్నటిసాయంకాలము 6-30 గంటలకు రాజర్టుపేటలోని రామలింగేశ్వరస్వామి ఆలయము ఎదుట, బందరుపట్టణ సంయుక్త సభ యాజమాన్యముక్రింద, పౌరులసభ జరుపబడెను. డాక్టరు పి యస్. చలపతిరావుగారు అధ్యక్షత వహించిరి. యీ సభ ప్రస్తుత రాజకీయపరిస్థితులనుగురించియు, రాబోవు బందరుపట్టణ మునిసిపలు ఎన్నికలగురించియు ప్రజలకు తెలుపుటకై ఏర్పాటు చేయబడినది.

శ్రీయుత చెఱుకువాడ నరసింహంపంతులు గారు గంభీరోపన్యాసము నిచ్చుచు, ప్రపంచకములోగల వివిధ ప్రభుత్వములనుగురించియు, ఆప్రభుత్వములు ఏవిధముగా ఏర్పడి పరిపాలింపబడుచున్నదియు తెలియబర్చిరి. పందొమ్మిదవ శతాబ్దమందు, విద్యుచ్ఛక్తి, స్టీమ్ యింజనులు ప్రబలినకొంది, వ్యాపారములు వృద్ధియగుటయు, వ్యాపారము విస్తరించి పెక్కు దేశములలో జర్పి ఎక్కువలాభము తీయుట ముఖ్యోద్దేశముగా పెట్టుకొని దేశములు ఒకరినొకరి మించవలెనని యుద్ధమునకు కూడా వివిధ దేశములు దిగినవనియు సెడివిరి. రాజులు చక్రవర్తులు 'పరిపాలిమ యూరప్రముఖులపు దేశములలో మాకు ప్రజల ప్రతినిధుల యాజ్ఞలకు బద్ధులై చక్రవర్తులు పరిపాలింప వలసి యున్నదనియు యింగకు తార్కాణముగా అష్టమ ఎడ్వర్డుగారి పరిపాలనయుండెనని తెలియబర్చిరి. ప్రస్తుతము ప్రపంచములోని యుద్ధములు, ధనాఢ్యులా కార్మిక కర్షక వర్గమువారలా దేశ పరిపాలన చేయవలసిన ది నిశ్చయించుటకు ఏర్పడ్డవనియు ధనాఢ్యులు కార్మికులను కర్షకులను పీల్చి పిప్పి చేయుచుండుటవల్ల ధనాఢ్యుల పరిపాలన మారి, కార్మిక కర్షకుల ప్రభుత్వమే ప్రపంచ శాంతికి అవసరమనియు వక్కాణించి చెప్పిరి. యిప్పుడు స్పెయిను దేశమందు జరుగుచున్న యుద్ధము కూడ పై తెలుపబడిన కారణములకు అనగా ధనాఢ్యులకును కార్మికులకును గల కోర్కెలను నెరవేర్చుటకు ఏర్పడినది. ఇంగ్లాండు దేశములో గవర్నమెంటు ప్రజల అభ్యర్థనవల్ల నడుపబడుచున్నటులనే హిందూదేశమందును ప్రజలు పరిపాలన అభ్యర్థులను పంపి బ్రిటనులో దేశ పరిపాలన ప్రజలు జరుపుచున్నటే హిందువులు కూడా పరిపాలన చేయవలయునని హెచ్చరించిరి. ప్రస్తుతము కాంగ్రెసు వారికిని గవర్నమెంటువారికిని అన్యోన్యరెన్సుల విషయమై జరుగుచున్న వివాదమును గురించి సభ్యులకు తెలియపర్చుచూ, యిటీవల గాంధిమహాత్ముడు ప్రభుత్వము వారిని అన్యోన్యరెన్సుల విషయమై చెప్పిన యంశములను సమంజసముగా యున్నదనియు నరసింహముగారు చెప్పిరి ప్రజలను కాంగ్రెసు సభ్యులుగా చేరవలయుననియు, ప్రభుత్వమువారి పద్ధతుల రీతిని, కాంగ్రెసువారును వివిధ తరగతులుగ సభలను ఏర్పరచవలయుననియు, రాబోవు పట్టణ మునిసిపలు ఎలెక్షనులలో కాంగ్రెసు వారికి ప్రజలు చేయూత నిచ్చి, కాంగ్రెసు సభ్యులనే గెలుపొందించవలె ననియు హెచ్చరించిరి.

తరువాత శ్రీయుత పురాణం సూరిశాస్త్రి బి. ఏ గారు ఉపన్యసించుచూ, యికముందు జరుగబోవు ఎన్నికలలో కార్మికులు కర్షకులను పాల్గొని సభలకు సభ్యులుగా ఉండవలయుననియు, స్త్రీలుకూడా అభ్యర్థులుగా నిలబడి జయము పొందవలెననియు, లోగడ అనేకసంవత్సరముల నుండి మునిసిపల్ కౌన్సిలుకు అభ్యర్థులుగా నుండువారును, తమరు తిప్ప ఎవరును సభకు రాకూడదనువారును గౌరవముగా యికనైనను సభకు ఎన్నికలలో నిలువబడక, కొత్తవారును, చిన్నవారును, స్థానికపరిపాలనలో ప్రవేశించి, పరిపాలనా విధానమును సక్రమముగా జరుపుటకు అవకాశము యియ్యవలసిన దనియు హెచ్చరించిరి శాస్త్రిగారు మునిసిపల్ వార్డు అన్నింటిలో రేటు పేయర్ల సంఘములను ఏర్పాటు చేయవలయుననియు, రేటు పేపర్లకు మునిసిపాలిటీలయొక్క విధానములను, పరిపాలన విషయమును గురించి బోధచేసి పరిపాలన కాంగ్రెసు వారులను రేటు పేయర్ల ఎన్నుకొనవలయునని హెచ్చరించి సభను ముగింపుచేసిరి.

## ఓటరు లిస్టు సవరించుట

("ఆంధ్రపత్రిక" విలేఖరి)

జమ్మలమడుగు, జూన్ 7:—

1937-38 సంవత్సరమునకుగాను, లెజిస్లేటివ్ అసెంబ్లి, (1) జనరల్ నియోజకవర్గము, (2) మహమ్మదీయ నియోజక వర్గము, (3) ఇండియన్ క్రైస్తవ నియోజక వర్గము, లెగిస్ లేటివ్ కవున్సిల్, (1) జనరల్ నియోజక వర్గము, (2) మహమ్మదీయ నియోజకవర్గము, 3) ఇండియన్ క్రైస్తవ నియోజకవర్గముల ఎన్నికల జాబితాలు సవరింపబడునని యీరు, ఓటర్ల లిస్టులో తమ పేర్లను చేర్చదలచుకొనువారు జమ్మలమడుగు డివిజన్ డిప్యూటీ కలెక్టరు వారి యెదుట జూన్ 14 తేదీ తాళ్ళ ప్రొద్దుటూరు గ్రామంమంగాలోను, జూన్ 17 తేదీ జమ్మలమడుగులోను, జూన్ 18 తేదీ ప్రొద్దుటూరులోను, జూన్ 19 తేదీ మైదుకూరు గ్రామములోను, జూన్ 21 పులివెందల గ్రామములోను, జూన్ 22 తేదీ వేలిదండ్ల గ్రామం

మంగాలోను దరఖాస్తుల నివ్వవలయుననియు, ఆ దరఖాస్తులపై జూన్ 26 తేదీ జమ్మలమడుగు డిప్యూటీ కలెక్టరు కచ్చేరిలో 11 గంటలకు ఉత్తరువులు చేయబడునని యును, విద్యాహక్కుపై ఓటర్లుగ చేరదలచువారు దరఖాస్తులను స్వహస్తముతో జమ్మలమడుగు డిప్యూటీ కలెక్టరుగారి ఎదుటగాని లేక గ్రామోద్యోగుల సర్టిఫికెట్టుతోగాని లేక ప్రభుత్వశాఖలతో పనిచేయు ఉద్యోగి యొక్క సర్టిఫికెట్టుతోగాని దాఖలు చేసుకొనవచ్చునని యును, అట్టి దరఖాస్తుఫారములు డిప్యూటీ కలెక్టరుగారి కచ్చేరిలో దొరకుననియు, జమ్మలమడుగు రెవిన్యూ డివిజన్ కు రిజిస్ట్రేషన్ ఆఫీసరు (డిప్యూటీ కలెక్టరుగారు) గారగు శ్రీయుత పాలీ డి. విశ్వాసంగారు నిన్నటిదినం (జూన్ 6 తేది) ఒకప్రకటన గావించియున్నారు.

### ఇల్లు కాలుట

నిన్నటిరాత్రి ఈయూరు నందు పోలీసులైనులో ఒకపోలీసు కాకుస్టేబిలు బోసు యిల్లు నిప్పంటుకొని కాలిపోయినది. అగ్నిని చల్లార్చుటకు గావించిన ప్రయత్నములు విఫలము లాయెను. అదృష్టవశమున గాలి లేనందుచే పరిసరమున ఆనుకొనియుండిన ఇతర పోలీసు కాన్‌స్టేబిలు లయుక్క బోదకొట్టములు కాలలేదు.

## వైశాఖి వినోదాలు

బాలగాయనుల పాట తియ్యదనాలు

(ఒకవిలేఖరి)

భీమవరం, జూన్ 8:—

శ్రీ తలవర్తి కృష్ణమూర్తిగారు (సమాజ అధ్యక్షులు) నిండుగా పుష్పమాలాలంకృతులై చేశారు కవి, గాయనులను.

నిన్నా మొన్నా శ్రీరవీంద్ర సారస్వత సమాజమందిరమున్నాన్న రెండు సభలు. శ్రీయుత చెన్నాప్రగడ భానుమూర్తి పంతులుగారి యిష్టస్థుత

కాకినాడనుంచి శ్రీవింజమూరి లక్ష్మీనరసింహారావుగారూ వారికుటుంబం మార్గదర్శకాస్తు, భీమవరం వచ్చారు. వారి కుమార్తెలు చిరంజీవులు బాలగాయనులు శ్రీమతులు అనసూయాదేవి, సీతజిల్లాబోర్డు లైబ్రరిలో తమ అసమాన కీర్తనారీ స్వనాలల్లో సభ్యుల్ని ముంచెత్తేశారు.

శ్రీ శ్రీ దేవులపల్లి కృష్ణశాస్త్రిగారు యీ గాయనులు మేనమామగారు. అతిథి పూర్వం రెండు రోజులు రెండు పన్యాసాలల్లో ఇటీవి కవిత్వం పూర్వ సాంప్రదాయాలూ విపులంగా చెప్పారు. వారి కావ్యాలనుండి కొన్ని పద్యాలు వినిపించారు. ఆకవిత్వ ప్రాశస్త్యం యందు చెదల వార్ధ్రి మొర్పించింది.

ఈ సోదరీమణుల అనసూయాసీతల గాన విద్యాప్రౌఢిమ ప్రతివారిని ఎన్నడూ తమ యిళ్లేగాని, ఎఱుగని, ప్రతి స్త్రీ, పురుషుణ్ణీ, ఆకర్షించింది. ప్రదేశానికి. ఆనిశాల పచ్చికబయలంతా జనసమ్మర్దం ఒఱుసుకుపోయినా స్త్రీ పురుషులు వెయ్యిమంది పిల్లగాలి చిఱుమోతలే వినపడేటంత పిలుగలుగజేసారు.

నాందిలో భరతమాతృస్తవం హృదయాలన్నీ ద్రవించి ఒకేవైపుకు పరుగెత్తించేశాంతి ఖంగున మ్రోగే అనసూయ పుంస్కోకిలవాణిలో జిలిబిలి స్వనాలసీత కంఠతీయందినం హత్తుకుపోయింది.

ఆగాన సురభిళశేఖల్లో ముకిళితాలయ్యాయి నారదవిపంచీ పష్పస్వరభంగిమాలు.

శ్రీ కృష్ణశాస్త్రిగారు పక్కనే వున్నారు. వారి రచించిన ప్రోగ్రామే కడలంటింది. కృష్ణశాస్త్రిగారి 'పల్లకి' గీతికల నీ'అనసూయాదేవి' 'ఓయినగ' 'నోహాహాహా' యన్నది సభ్యులే 'బోయవాండ్రు'గా పల్లవి అందుకోలేదు.

శ్రీ బసవరాజు అప్పారావు, రాయప్రోలు సుబ్బారావు, అడవి బాపిరాజు, నండూరి సుబ్బారావు, గార్ల పాట పద్యాలను ఆకలస్వనాల ప్రస్ఫుటించే టప్పుడు ఆయాకవిశేఖరులు ప్రత్యక్షమయ్యారు పూలతేరల తొలగించి.

ఓం అని బాపిరాజుగారి 'గోదావరి' శంకరాభరణ రాగాలాపకంతియై సర్లయి వదులలో మలపేసింది అశేషజనాన్నీని.

శ్రీసురుజాడ అప్పారావుగారి 'పూర్ణమ్మ' వందల కొద్దీవున్న ఆస్త్రీ సభ్యుల్నే కాదు. పురుషుల మనుకొనే వార్ని కంట నీర్వెట్టించింది.

'ఆశలి' తెలిసికోజేసిన ఆ పాటలు, కాంతా


వేడిగాగాని చల్లగాగాని
HORLICK'S
హార్లిక్సు బిడ్డలకు కావలసిన
అధిక పోషణ మొసంగును.


ఆప్పే మధురాలాపాలు- 'దానిమ్మపూవు' పోవుటలో కరగిందిన సుఖసుఖ స్థితిలో లీనాలైనాయి.

రాగరాగిణులు, యీ బాలగాయనులై, 'తెనుగు తల్లికి' జోహారులిస్తూ పరమశివుని జటాకలాపాన్ని ఒత్తిగించి తొంగిచూసే కళ్లాన సౌరభాన్ని పులుముకొన్న తమ చేలాంచలాలతో- అల్లాఅల్లా- కప్పురంలో కడలిపోతూ విపరిన ఆ దివ్య మాధురీకొసలే యిప్పటికి నిలచిపోయాయి.

శ్రీ కృష్ణశాస్త్రిగారు ఆయాపాటలు, ఏయే కవులవో చిత్రిస్తూ వచ్చారు మనోహరంగా సభ్యులదృష్టాలల్లో, శ్రీ రవీంద్ర సారస్వత సమాజ సభ్యులు శ్రీ బుద్ధిరాజు రామబ్రహ్మంగారు, యీ బాలగాయనుల మధురవాణికి- పతిగా- జవ్వాడ్లాలు ఆత్మకథా, కాంగ్రెసు చరిత్రా (తెలుగువి) ఉపాయన మిచ్చారు.

ఆమర్నాడు శ్రీకృష్ణ శాస్త్రిగారు అనసూయాదేవి పుట్టినరోజుజేసి కవిమిత్రులకు శిల్పశేఖరులకు, గాయకబృందానికి విందొనర్చారు. పాటపద్యాలు మళ్లీ.

శ్రీకృష్ణశాస్త్రి ప్రభుసుల కిట విందులూ, వేడుకలు జరిగాయి, ఆశాభంగంకొందరికి ఇంకా యెవ్వేవో జఅపాలనుకొన్నవారికి పీరంతా (ఈ పండితగాయక కుటుంబం) నిన్నసాయంకాలమే వెళ్లిపోయారుగా మరీ రాజమండ్రికి.

## 19 రైతులకు జామీనుశిక్ష

(ఆంధ్రపత్రికా విలేఖరి)

జమ్మలమడుగు, జూన్ 7:—

జమ్మలమడుగుతాలూకా సుండ్లకుంట గ్రామములో ఒక పార్టీకి చెందిన పి. చెన్నారెడ్డి, మరి ఇతరులు ఎనిమిదిమందిని, వేరొకపార్టీకి చెందిన పి. నాగిరెడ్డి మరి ఇతర తొమ్మిదిమంది క్రిమినలు ప్రాసీజరుకోడు 118 సెక్షనుక్రింద రు 500/-జామీను కోరుచూ ఒకసంవత్సరము శాంతి నెలకొల్పవలయునని జమ్మలమడుగు సబ్ డివిజనల్ మేజిస్ట్రేటుగారైన శ్రీయుత పాల్. డి. విశ్వాసంగారు ఉత్తరువు గావించిరి.

పై రెండుపార్టీలకును విరోధములు కలవనియు, పి. నాగిరెడ్డి పార్టీకి-చేరినవొందరు ఎదురు పార్టీకి చెందిన పి. చెన్నారెడ్డిని అంత మొందింప ప్రయత్నము గావించు చున్నారనియు, ఒక బావినీటిని వాడుకొను విషయమై ఈరెండు పార్టీలకు తీవ్రమగు తగాదా యున్నదనియు, చెన్నారెడ్డి పార్టీవారు నాగిరెడ్డిమీద రాళ్లను వేసిరనియు మొదలగు కారణములచే పెద్దముడియము పోలీసు స్టేషనువారు ఛార్జిపెట్టిరి.

కోర్టువారు ముద్దాయిలను విచారించి, జామీను యివ్వమని కోరగా, ఛార్జిషీటులో దెలిపిన నేరము లన్నియు ఆవశ్యము లనియు, అందుపై జామీనుల నివ్వమనియు దెలిపిరి. ప్రాసిక్యూషను పక్షమున 8 మంది సాక్ష్యులను, ముద్దాయిల పక్షము శి సాక్షులను విచారించిన పిదప ముద్దాయిలు ప్రజాశాంతికి భంగము కలిగించెదరని మేజిస్ట్రేటుగారు తీర్మానించి జామీనులను కోరిరి.

ముద్దాయిలు జామీనులను నివ్వవందులకు అందరిని, జామీనుల నొసగు వరకు కారాగృహములో సుండవలసిన దిగ ఉత్తరువు గావించిరి.

## కడప జిల్లా చేనేతపారిశ్రామికసంఘము

పుల్లంపేట

6-6-1937 తేది ఆంధ్రరాష్ట్ర చేనేతపారిశ్రామికసంఘ కార్యదర్శిగారయిన శ్రీయుత పెండెం వెంకట్రాములుగారు ఈగ్రామ మునకు వచ్చి కడపజిల్లా చేనేతపారిశ్రామికసభను జరుపుటకుగాను ఒక ఆహ్వానసంఘము నేర్పాటుచేసియున్నారు.

అధ్యక్షులు:— బి. యమ్. శేషయ్యగారు

కార్యదర్శులు అవ్వారి నరసింహులు.

కోసల నరసయ్యగారు నూకల గరుడయ్యగారు

కోశాధికారి అవ్వారు చివరంగయ్యగారు

కార్యనిర్వాహకసభ్యులు:— బి. పి. శేషయ్యగారు, మలవపల్లి సింగరయ్యగారు, ఎం. పి. సి. వెంకటసుబ్బయ్యగారు, అవ్వారు సురవయ్యగారు, ఉక్కడాల రంగయ్యగారు, బద్ది రంగయ్యగారు, బోగు వెంకటస్వామిగారు, అక్కిశెట్టి వెంకట సుబ్బయ్యగారు, నూకాల చివరంగయ్యగారు

ఆంధ్రరాష్ట్రసంఘమునకు శ్రీయుత అవ్వారు నరసింహంగారిని సభ్యునిగా ఎన్నుకోవడమైనది.

## జిల్లాకాంగ్రెసుసంఘము, నెల్లూరు

రానున్న ఆంధ్రరాష్ట్ర మహాసభకు యీ జిల్లానుండి పోవు ప్రతినిధుల పేర్లను యీ నెల తే 15 ది వాటికి రాష్ట్రసంఘమువారికి, సన్మాన సంఘమువారికి తెలియబరచవలసియున్నది గాన ప్రాథమికసంఘము లన్నియు, ఒక్కొక్కసంఘము 8 ప్రతినిధులను మించక వారి వారి ప్రతినిధుల పేర్లను యీ నెల తే 13 ది నాటికి జిల్లా కాంగ్రెసు సంఘమునకు తెలుపగోరుచున్నాను.

కొత్తపట్నం డిఫెన్సునసూట్లు

కొత్తపట్నం లాఠీఛార్జిచేసి 60 మందిని అరెస్టుచేసిన విషయము అందరికి తెలిసినదే. వీరిలో యిప్పటివరకు 48 మందిని ఏలాటివరకులు లేకనే విడుదలచేసిరి. యింకను 17 మంది జైలులోనే దున్నారు. వారిలో మన జిల్లావారగు రావి ఆదిశేషయ్య, పూసపాటి నరసింహం, వీరం రామనాథం, కోట అబ్బాయిశెట్టిగార్లు గలరు. ఈ కేసు కొంతవరకు విచారణజరిగి యీ నెల తే 14 దికి వాయిదా వేయబడియున్నది. వీరందరి పౌరహక్కులను కాపాడవలసిన బాధ్యత మనయందున్నది. ఈసందర్భమున నేను తెనాలికి పోయి అచ్చటి పరిస్థితులు విచారించియుంటిని. కేసు డిఫెన్సు యితరవసతులు కలుగజేయుటకు కొంతి పైకము వెంటనే పంపవలసియున్నది. వారికి మనము పంపు డబ్బు సకాలములో పంపవలెనన్న యీ నెల తే 12 ది కైనను పంపవలసియున్నది. ఈ నిధికి మనజిల్లా స్వాతంత్ర్యప్రియులందరు విరివిగా సహాయ పడగోరుచున్నాను పోస్టులో పంపవారు వెంటనే దయచేసి జిల్లా కాంగ్రెసు సంఘమునకు పంపగోరెదను.

దవ్వూరు బలరామరెడ్డి,
ప్రధాన కార్యదర్శి.


సింకోసాన్
(గనేరియాకు)
ఇంజక్షనులు, పిచ్చికారీలు లేవు
మూడేదినములలో మరుకు, మంటపోవును.
సీసా 1 కి రు. 2-0-0
పదరాశి
(రిజిష్టర్డు)
స్త్రీలశ్వేతరక్త, కుసుమవ్యాధులకు, ఋతుసూలలకుదివ్యౌషధము.
4 ఔన్సులసీసా రు. 1-8-0 8 ఔన్సులసీసా 2-8-0
ధర్మామెడికల్ హాల్
శాంతినగరం విజయవాడ
మద్రాసు స్టాకిస్టులు:—
ఆల్‌బట్ అండ్ కో,
కెమిస్టు అండ్ డ్రగిస్టు,
182 మౌంటురోడ్, మద్రాసు.



అపూర్వగ్రంథములు! కొద్దిప్రతులేయున్నవి!
శ్రీఅరవింద జీవితము
కని విని యెఱుగని మేధావి, కవి, రచయిత, త్యాగి, యోగి అవతారమూర్తి యగు వీరి చరిత్ర లేఖలు వ్యాసములు తత్త్వసిద్ధాంతములు అగుచున్నవనవి ఇందు గలవు.
శ్రీఅరవింద దర్శనము
లైఫ్ డివైన్ 'Life Divine' అని
శ్రీ అరవిందులే రచించిన
సారసంగ్రహమున కాంధ్రీకరణము
అనువాదకులు:
బ్రహ్మశ్రీ వేలూరి చంద్రశేఖరంగారు
శ్రీ అరవిందులు స్థాపించనున్న భాగవత జీవనము, భూలోకస్వర్గము ఏలో దీనిని చదివిన తెలియగలదు.
ప్రతిగ్రంథము ఒక్కొక్కరూపాయి
పోస్టు వేరు,
త్రొత్తలైండింపు. మేలురకంకాగితం.
చక్కని కూర్పు
ఆంధ్రగ్రంథమాల,
7, తంబు శెట్టివీధి - మదరాసు.

# సర్ కె. వి. రెడ్డిగారు

## తూర్పుగోదావరి సంచారము

(స్వకీయ విలేఖరి)

కాకినాడ, జూన్ 6:—

ఈ నెల 4 వ తేదీనుండి సర్ కె. వి. రెడ్డి నాయుడుగారు తూర్పుగోదావరి జిల్లాలో సంచారము చేయుచు నిన్న పూర్వాహ్నమునకు బిల్లి బిల్లి కొమ్మరెడ్డి సూర్యనారాయణమూర్తి నాయుడుగారి యాహ్వానమువలన కాకినాడ చేరిరి. సూర్యనారాయణమూర్తి నాయుడుగారి మిదు నారగించిరి. వర్మనార్థమై వచ్చినవారితో తగు రీతిని సంభాషణలు జరిపిరి. సాయం కాలము 4 గంటలకు పి. ఆర్. కాలేజీలో బహిరంగసభ జరుపబడెను.

కాకినాడలో గం 5-15 లకు పర్లి నైనపిదప పెద్దాపురం వెళ్లి, నేడు రాజమహేంద్రవరమును కూడ దర్శించి యీ జిల్లాలోని పర్యటనమును ముగింతురు.

### ఆలమూరు సభ

జాతీయశాఖాధ్యక్షులగు శ్రీ సమారు 25 సంవత్సరములనుండి గోదావరిజిల్లా సంఘ యాజమాన్యమును వహించి రైతుల కష్టములు దీర్చు సత్కార్యాందోళనము నందించి ప్రభుత్వాధికారులతో రాయబారములు సల్పి, నేడు ప్రభుత్వనియామకమువల్ల తూర్పు డెల్టా ఇరిగేషన్ బోర్డు ప్రెసిడెంటుగానూడ ఉండి పనిచేయుచున్న శ్రీ గుగ్గిలాల సూర్యప్రకాశరావు గారు (కాకినాడ) ఆలమూరు వల్లి అచ్చట సభకు అధ్యక్షత వహించిరి. నడుమంత్రి అమూల్యకర్గను రైతుల పన్నులభారమును తగ్గించుటకును, ఋణవిముక్తిచేయు యత్నించుచున్నంటుటకును, ఎన్ని సంవత్సరములనుండియో మొఱపెట్టుచు రివిన్యూ మెంబర్లకు, రెవిన్యూబోర్డు మెంబర్లకు, ఎన్ని విన్నపములు చేసినను ఫలితముగానంచని పనిని అనగా 30 సం॥ కొకసారి లాండ్ రివిన్యూ సెటిల్మెంటు చేయుపద్ధతిని రద్దుచేసి భూమిపిస్తులను తగ్గించుచున్నందులకును, ఆంధ్రులలో నిస్పృహ నెలకొనుచున్నందులకును, ఆందోళనలకు సిద్ధమగుచున్నందులకును, రాజధానిలో ఉన్నత పదవుల నలంకరించినందులకును సభాధ్యక్షులైన సూర్యప్రకాశరావుగారు అభినందనముల దెల్పిరి. తనకు మిత్రుడై, తోడిదేశసేవకుడై తనతో ఒకే పాఠశాలలో చదువుకొన్నవాడై యున్నందున అట్టివారి గౌరవించుటకు చేయబడిన సభకు అధ్యక్షుడుగానుండి సంతోషమయ్యెను.

సీతపల్లి ప్రాంతికు, రేపేరు బ్రోమఫ్టు, గోదావరి ఎగువ ప్రాంతములో రిజర్వాయరు కట్టించుట మొదలగునవి సామాన్యముగా పెక్కు సంవత్సరములనుండి కోరబడుచున్న కోర్కెల నివేదనమై సెక్రటేరియటులో పెట్టి ఆలోచింపజేసి తాను తగుకృషిని చేసెద నని ప్రధానామాత్యుడు తన ప్రత్యుత్తర యుపన్యాసమునందు వాగ్దానము చేసెను.

ఈ సభలో 7 స్వాగతపత్రము లీయబడెను: ఆలమూరు పంచాయతీబోర్డు, ఆలమూరు ఫిర్కా రైతుసంఘము, హర్జిజి పాఠశాలాపసంఘము, పినపళ్ళ పంచాయతీబోర్డు, మెండు వీరన్న నాయుడుగారి స్వాగత పద్యములు, రామచంద్రపురం తాలూకా లేబరు యూనియను, రామచంద్రపురం తాలూకా రజక సంఘము.

### మండపేట సభ

మండపేటలో సభకు రామచంద్రపురం వకీలు, శ్రీ గాదెపల్లి సీతారామయ్యగారు అధ్యక్షత వహించిరి. (మండపేట పంచాయతీ బోర్డు ఆఫీసులోను ఆలమూరులోను టేపార్టీ లాసంగబడెను) ప్రధానామాత్యునికి సభాధ్యక్షుడును రిపోర్టులును, అభినందనములతో నడు మంతరపు మంత్రివర్గమునందు సంపూర్ణవిశ్వాసమును వ్యక్తపరచిరి.

కాంగ్రెసువారు చేసిన అనేక ప్రతిజ్ఞలను జరుపక, మంత్రిత్వములను నిరాకరించినందులకు విచారము తెలియబరచిన అభిప్రాయముతో సర్ రెడ్డినాయుడుగారు కూడ ఏకీభవించుచు, కాంగ్రెసువారిని ఆక్షేపించుటకు గాని తిట్టుటకు గాని తామొప్పరలను లక్ష వచ్చుటలేదనియు యథార్థ స్థితిని వ్యక్తమగుటకే వచ్చితినియు, చెప్పుచు రెడ్డినాయుడుగారు ప్రజాప్రబోధకముగా ప్రత్యుత్తర మొసంగిరి

# కాకినాడలో సభ

## సామ్యవాదస్థాపనను ఖండించుట

కాకినాడలో సమాశేషపరుపబడిన సభ రాత్రి టౌన్ హాలులోని ఒక్కటి కుర్చీలు పూర్తిగా నిండలేదు. సభకు వచ్చినవారందరిని ఘనంగా లెక్కపెట్టేసి 300 మంది యుండురు బిరుదాంకితులు, ఉద్యోగస్థులు, యితర అభిమానస్థులు, కొందఱు రైతులు, పల్లెవారును, విద్యార్థులు గలరు. కాలేజి ప్రిన్సిపాలు శ్రీ పెద్దాడ రామస్వామిగారు దివాన్ బహద్దూరు దుర్వేటి శేషగిరిరావుపంతులు గారి నిసభాధ్యక్షులుగ నుండగోరిరి. దివాన్ బహద్దరు కొమ్మి రెడ్డి సూర్యనారాయణమూర్తి నాయుడుగారు కర్యోపన్యాసములతో ప్రధానామాత్యుని, జిల్లా కలెక్టరును, సభాధ్యక్షుని గౌరవించి తెలిగాసంఘపక్షమున స్వాగతమిచ్చిరి. లాయల్ లీగ్ పక్షమున జానపాటి రామచంద్రగారు (రచయిత్రిక ఉపసంపాదకుడు) ను, కాకినాడ అదిఆంధ్రుల పక్షమున వచ్చిపాల అప్పలస్వామిగారు (టీచరు)ను స్వాగతపత్రముల నొసంగిరి. పెనుపర్లగ్రామవాసుని పక్షమున స్వాగత పద్యములను మాగాపు సత్యానందరావుగారు (టీచరు) సమర్పించిరి.

## సర్ రెడ్డిగారి యుపన్యాసము

సర్ కూర్మావెంకటరెడ్డిగారు ప్రత్యుత్తరమొసంగుచు చెప్పిన ఉపన్యాసము యీక్రింద సంగ్రహింపబడినది. అధ్యక్ష మహాశయా, సోదర సోదరీమణులారా! ఈ రోజున స్వాగతపత్రము లర్పించి గౌరవించినవారందరకును వందనములు. శాసనసభలకు కాంగ్రెసువారు అధిక సంఖ్యలో ఎన్నుకొనబడివచ్చుటయు, కాంగ్రెసునాయకులు నూతన 1935 సం॥ శాసనము ధ్వంసముచేయ సమకట్టుటయు, గవర్నరుగారిని కొన్ని వాగ్దానములు చేయుమనుటయు, వారు శాస్త్రప్రకారము తమ హక్కులను చెలాయించుకు మనుటయు, కాంగ్రెసువారు మంత్రిపదవులను నిరాకరించుటయు, నన్ను గవర్నరుగారు పిల్చి మంత్రివర్గమును యేర్పాటు చేయుమనుటయు నేను వచ్చులయు మీకు తెలిసియే యున్నది. ఈ కథ తరువాత జరుగుచున్నదియు మీరు పత్రికలందు చదువుచునే యున్నారు. నేను విశేషముగా చెప్పనత్యము లేదు. ఈ మంత్రివర్గము తాత్కాలికముగా స్వల్పకాలము నకై ఏర్పాటు చేయబడినది గదా.

### ఇకముందు సెటిల్మెంటు పద్ధతి ఉండదు

మేము వచ్చిన స్వల్పకాలములో మేము చేయుగోరినదంతయు ప్రకటన చేసియే యుంటిమి 30 సం॥ల కొకపర్యాయము భూమిపిస్తు సెటిల్మెంట్లు జరుగుచుండుట, యిది కూడదని కాంగ్రెస్సే కాక అన్ని సంఘములవారును కోరుట, సెటిల్మెంటు పద్ధతి రద్దు చేయవలసినదనిమనమందఱము కోరుట, ఉండేది. అయినప్పటికిని జరుగ లేదు. మేము మంత్రివర్గముగా ఏర్పాటు కాగానే మందుగా రైతుసమస్యకై ఆలోచించి ఏప్రిల్ 28 వ తేదీని యీ రీ సెటిల్మెంట్లు అక్కరలేదు. అని చెప్పినాము. ఆ ప్రకారముగా జరుగును.

ఇకముందు పన్నులు హెచ్చుచేయుట రీ సెటిల్మెంట్లు చేయుట జరుగదు ఇది మా మొదటి ఉత్తరువు.

రెండవ ఆర్డరుకూడ చేసినాను. ఏమని? 1930 సం॥లో చేయబడిన రీసెటిల్మెంటు యీ జిల్లాలో అమలునకు రాకూడదని. ఇచ్చటనే కాదు అన్నిజిల్లాలలో కూడ రీసెటిల్మెంట్లు రద్దుకావలసినదనియు ఇప్పుడే మియు జరుగకూడదనియు ఆర్డరు వేసియున్నారు.

మూడవది - రైతు ఋణవిముక్తికై ఉత్తరువులు చేసియుంటిమి. వ్యవసాయఋణశాసనము క్రింద రైతులకు ఋణములు వ్యవసాయ సంబంధముగాను, పనిముట్లకు, నిత్యవాలకు యిటువంటి వానికి మాత్రమే యిచ్చుట కుండేది కాని ఋణవిముక్తి చేయ వీలులేకపోయినది. నేను లా మెంబరుగా నుండినప్పుడు ఆ శాసనమును ఋణవిముక్తికి పనికివచ్చేటట్లు మార్పు చేయించినాను. అందువల్ల రైతులకు ఋణముక్తి చేయుటకు కోటిరూపాయలకు మించకుండా అప్పు లిచ్చుటకు సాధ్యపడును. కోటిరూపాయలు అప్పుతీయవలసినదని ప్రభుత్వమును కోరినాము. అంగీకరించబడినది. ఇదంతా జరుగనిపని, కాగితముమీద ప్రణాళికే, బూటకమని అన్నారు. కాని అదంతా జరిగినది, ప్రగల్భాలు కావని నేను చెప్పుదును. భూమిపన్నులు తగ్గింపబడినవి. కాని ఏమేభూములు కెంతెంత తగ్గించి భూమిపన్ను నిర్ణయించవలెనో అది జరుగుచున్నది. దానికొక కమిటీ పెట్టినాము. వారు త్వరలోనే పరిష్కరింతురు. అట్లు తగ్గించబడిన పన్నులు శాశ్వతముగా నుండవలవు.

### ధ్వంసవిధానఫలితము

అదేమి మాపాపమేమో కాని, - ప్రతిరోజున పత్రికలలో చూచేపరికి మమ్ములను దుమ్మెత్తిపోయుచున్నారు. కాని దైవమంటూఉన్నాడు. లేకపోలేదుగదా! లోకాన్ని మేమెంతకాలము మభ్యపరచి ఉండగలము? లేదా మరవరుండగలరు. లింకాన్ చెప్పినట్లుగా, లోకాన్ని మేము మభ్యపరచలేముగదా! నిజం తెలియక మానదు. మమ్ములను విమర్శిస్తే మాచేతనుబట్టి చేయవచ్చును. మనుష్యులను, సహాయము చేయువారిని నోటికివచ్చిన రీతిగా అనుచు చేయకూడదు ప్రభుత్వవిధానమును ధ్వంసముచేయు పద్ధతిని కాంగ్రెసువారు చెల్మ్స్‌ఫర్డ్ డిఫార్మ్స్ వచ్చునప్పటికి ప్రారంభించినారు. ఆ సంస్కరణముల వల్ల ద్వంద్వ ప్రభుత్వము ప్రారంభమైనది. అప్పుడు ఆ శాసనసభల ఎన్నికలలో వోట్లు పెట్టెలను పట్టినిగా పంపించుమని కాంగ్రెసువారు ప్రజలకు చెప్పిరి. ఎంతవరకు వోట్లు వేయకుండా చేసినారో లోకానికి తెలియక పోలేదు. అయితే ఏవో కొన్ని పెట్టెలు కాళీగా ఉండక పోలేదు. ముసలమ్మ పంపటిని దగ్గర నుంచుకొని తనకోడికో అన్నప్పుడు సూర్యోదయము మవుతుంది, యిని లేకపోతే సూర్యోదయమే లేదన్నట్లు, కాంగ్రెసువారు లేకపోతే ప్రభుత్వము జరుగదని కాంగ్రెసువాళ్లనుకొందురు. ఏవో కాళీపెట్టెలు మాన్ని ఉండి నప్పటికిని యిన్ని సంవత్సరాల నుండి ప్రభుత్వము నడిచిందా? కాబట్టి కాంగ్రెసు మొట్టమొదట ధ్వంసము చేసినదది! (జౌను)

రెండవది - విద్యనిమిత్తము:—నాన్ కోఆపరేషన్ బహిష్కరించి బహిష్కరణ చేయమన్నారు. ఎవరికిష్టముకల్గింది? అవిద్యలకు జ్ఞానములేకుండాచేసినపాపం ఎవరికి చెందును.

ఇంక మూడవ విధ్వంసము:—బక్కీల్ మీద పడ్డారు. లా కోర్టులు బహిష్కారంచేయాలంటే కొందఱు బక్కీల్ మానివేస్తే ఎవరు చెడినారు? ఎంతోడబ్బుసంపాదించుకొంటున్నవారు, తిరుగ పట్టాలకుకోరి కోర్టుకు తయారుపడలేదా?

నాల్గవది - పన్నులనిరాకరణము:—పెదనందిపాడులో చేయించినము. వీరువరికేస్తే యింక ప్రభుత్వము ఎట్లునడుస్తుంది అని చేయించారు. ఇది ముసలమ్మకుంపటిసామ్యమే మాతో చేపుమని అన్నారు. గంర్నమెంటు పొమ్ము జమచేసి కోలేదూ? ఆ మహాత్ములు యిప్పటికీ ఘోషిస్తున్నారే ఎవరిదీపాపం. అయితే ఒక రహస్యం ఉన్నది. చెప్పడమో లేదో కాని - (చెప్పక తీరదు - అని ఒకరు) - చెప్పకతప్పదు. ఈ పన్నుల నిరాకరణం గాంధిగారి కిష్టం లేకపోతే ఆయనను ఒప్పించిన వారు గుంటూరులో ఒక వకీలు ఆయనసోదరుడే ఆ గ్రామకరణం. 25 (?) వ తారీఖునుండి (ఏతారీఖు బాగా జ్ఞాపకంలేదు) పన్నులు యివ్వకుండా ఉండవలెనని నిర్ణయించితే వారిద్దరు మాత్రం తాలూకా ట్రెజరీలో పన్ను మొత్తం చెల్లించారు. ఇదిశేషలను దేశభక్తియా, దేశద్రోహమా? చూడవలసినది.

ఇంక యిప్పుడు — 1935 శాసన విధానమును ధ్వంసం చేయడం.—ఘ ం.....ఘటం భిందాత్. యింకా ఆతర్వాత చెప్పవా. అందులో కాంగ్రెసు రెండవది చేయుచున్నారు. కండ చేయడంగాదు, భిన్నంచేయడం ఆ శాసనమును చెత్తకాగితములలో బుట్టదాఖలా యగుటకు కాంగ్రెసువారు ప్రయత్నిస్తున్నారు. సరే, ఆ ప్రయత్నమును చూస్తూనే ఉన్నారుకదా!

### సామ్యవాదనిరసనము

కాంగ్రెసులో కొందరు (చాలమందికాదు) కమ్యూనిస్టులు లేదా సోషలిస్టులు ఉన్నారు. వారిలో కాంగ్రెసు ప్రెసిడెంటు పండిట్ జవహర్‌లాలు గారు ప్రధానులు. కమ్యూనిజం అదే సామ్యవాదం అంటారు వచ్చితీరవలసినంటారు. అదెట్లు వస్తుందాంటా రాయన? స్వరాజ్యస్థాపనమైన పిదర అదెట్లు? అనపరమైతే విప్లవమురావాలి. అదెట్లా వస్తుంది? అవసరమైతే కలుగజేయాలి. కాన్‌స్టిట్యూషన్ ధ్వంసం జేయాలి. ఇప్పుడు యీకార్యక్రమం తలక్రిందుగా వద్దాం.

ముందుగా చట్టం నశింపజేయుట. ఇది వారికి సాధ్యమా? వారు దానికై ప్రయత్నం చేసినను చేసే, లేదా డెడ్‌లాక్ కలుగజేసినా సరే, చట్టం మాత్రం అమలుజరుగక మానదు. ఆ యాక్టులోనే 98 వ సెక్షనులోనున్నది. ప్రభుత్వము జరుగనినాడు గవర్నరే స్వయముగా పరిపాలనమును నడిపించును. కాబట్టి చట్టనిధానాన్ని ధ్వంసంచేయడం ఎవరి సాధ్యము కాదు.

ఇంక ప్రజలలో అసంతృప్తి విప్లవము పుట్టించడం. ఫ్రాన్సు మొదలగు అన్యదేశాలలో రిజల్యూషన్సు పడము చరిత్ర తెలిసికొన్నవారయితే, ఆక్షేపిస్తుంది ఎన్నియిండ్లు దోపిడిలు జరిగినవి? రాజకీయమాట లటుంచినా, ప్రయివేట్ జిలసీస్, అసూయలు, కాన్ఫ్లిక్టులు పాతవిపెట్టుకొని చంపడాలు ఎన్ని జరుగుతవి. ఇట్టి విస్తరమును తెచ్చుటకు వీరింతపని జేస్తారా? అట్టికష్టములకు దేశమును, ప్రజలను పాల్పడ చేయుట ఎంత న్యాయమో ఆలోచించండి

తర్వాత 8-వ పూర్ణస్వరాజ్యము పూర్ణస్వాతంత్ర్యము ఒక మహా ఓడను చార్టరుచేద్దాము బ్రిటిష్ వారిని మనదేశాన్నుంచి అందు పంపివేస్తా మనుకొంటే, అప్పుడు మనదేశము సంగతి మనమే చూచుకోవాలి. మహమ్మదీయుల హింసువుల కలహముల పోగొట్టుతామా? మనలో మనం పోరాడ లేమే! మన మెంత ధైర్యవంతుల మంటే. "ఎండెక్" మన దగ్గరకు వచ్చినప్పుడు లేర్పలవలె పారిపోయిన ధైర్యవంతులము. అలాటిస్థితిలో స్వరక్షణము ఏలాగు చేసికోగల్గుదును. నాన్‌వయొలెంట్ నాన్‌కో ఆపరేషన్ చేస్తామంటే అన్యదేశీయులు చల్లగా ఊరకుందురా? ధైర్యవంతులై గట్టిగా పోరాడగల్గిన అబిస్సీనియా ఏమైంది? అట్టి స్థితిలో మన గతి ఏలాగు ఉంటుందో మాచుకో వలసినదే రాజకీయ యుక్తి, సమర్థత, ఆయుధ తిర్బీదు యివన్నీ పెట్టుకొని సింగపూర్ చేస్‌గాచేసుకొని బ్రిటిషు వారు యీ రాజ్యసంరక్షణమును చేసికొనుచున్నారు రక్షింపుకో లేని స్వరాజ్యమెందుకు?

ఈ మధ్య ఏమన్నారంటే నీతిశక్తి (moral power) ఉంటుందన్నారు. నాన్‌వయొలెంట్ నాన్‌కో ఆపరేషనుతో నను, అడ్డంగా నడుకుంటేను స్వరాజ్యంనిలబడదు. తుపాకులు, మారణయంత్రములు యిటువంటి వాని యన్నిటితో ఆస్వరాజ్యం నిలబడగలదుగాని మనబస్కీలు, దండాలు, పనికివస్తవా?

కాని మరియొకమార్గములేదా? ఇదువరకు చేసిన శాసనములబట్టియే చూడవచ్చును. క్రమక్రమంగా మనకు హక్కులు వచ్చుటలేదా? అయితే యింకా చాలాకాలము ఆగమంటూ అంటారు ఇప్పుడే కావలంటారు కాంగ్రెసు నాయకులు. ఇప్పుడే కావలంటే, యిన్ని దురవస్థలు పొందడం, దేశాన్ని ఎంతో దురవస్థల పాలు చేయడం, తుదకు యిప్పుడుమాత్రం లేకపోవడం హాయిగా కడుపులో చల్లకదలకుండా ఉంటే క్రమంగా దానంతటే అదేవస్తుంది.

తర్వాత, చివరమెట్టు పండిట్ జవహర్‌లాలు నెహ్రూగారు కోరు సోషలిజము సామ్యవాదం అంటారు. సామ్యవాదులు చెప్పేపట్టాలోకూడ ఉన్నారు. వారేమంటారంటే (Property is theft) ఆస్తి కలిగియుండడమనేది దొంగతనమే అన్నారు. అసలు యీ సిద్ధాంతానికి ప్రధానము కార్ల్‌మార్క్స్ అయినప్రాంతాలు అన్నిభాషలలోనికి వచ్చినవి. వాటిని లెనిన్ మొదలగువారు అమలులో పెట్టినారు. వారేమి వ్రాసినారో చదువుతాను వినండి.

"Communism is a materialistic philosophy of life which advocates the establishment of dictatorship of the proletariat in all countries throughout the world by violent revolution to ultimately arrive and preserve a classless society in which there is no private ownership and in which all rights vested in society....." అంటే, క్లాస్సెస్ అని ఉంపన్నాడ దన్నారు. భాగ్యవంతులు వీదలు ఉండకూడదన్నారు. శేషగిరిరావు పంతులుగారి వంటివారికి లక్షరూపాయలుంటే దానిని పంచిపెట్టివేయవలెను సూర్యనారాయణమూర్తి నాయుడు గారికి ఎంతో భూమి ఉంటే, దానిని యిచ్చివేయవలెను. కాబట్టి మనకు భూమియందు హక్కు ఉండదు. ఇది రైతులు ఆలోచించుకోండి. జమీందార్ల మాట యిప్పుడెందుకు. వారి సంగతే మాతుందో పాపం. దానిమాట మనకక్కరలేదు. రైతుల మాట ఆలోచిద్దాము. వారు జాగ్రత్తగా ఉండవలసిన.

రష్యారాజ్యంలో ఉక్రెయిన్ అనునది ఉన్నది. అచ్చట ధాన్యం పండించిన తర్వాత వారు తిన డానికి హక్కులేదు. హుజూరు పటాలాలువచ్చి ఆగ్రామానికి వారికి తోచినరీతిగా కావలసినంత ధాన్యమిచ్చి, మిగతవి పట్టుకుపోతారు. యిర్వమంటారు. గట్టిగా అడిగితే తుపాకీ చూపిస్తారు. ఇలాగే నిదర్శనాలున్నాయి కాబట్టి ఆస్థితికాళవామో రైతులు చూచుకోవలసినది.

మెటీరియలిస్టిక్ అన్నారు. అంటే, దేవుడు లేదన్నారు, ఆత్మలేదన్నారు. లెనిన్, కార్ల్ మార్క్స్ చెప్పారు. కాని దేవుడు, ఆత్మలేదంటే-యింక పుణ్యం పాపం అన్నదేముంటుందండీ మన ఉపనిషత్తులు బోధించు ఆత్మదేవుడు గొప్ప వేదాంతము ఏమాతాయి. హిందూదేశమునందు, ఆదర్శపూర్వకమైన మహాత్తరమైన మతము, సుబోధగల్గినచోట, అందులో వేనవేల సంవత్సరములనుండి నెరుగుచున్న యీదేశములో యిటువంటి దేవుడు ఆత్మలేని స్థితిగల పద్ధతి ఒరుగునా?

మొరాలిటీ, నైతికము అక్కరలేదన్నారు. పరిరక్షితో చిన్నట్టువారు ఒకస్త్రీనో, పురుషునో తీసికొనిపోయి రెండుమూడురోజులు కలిసిఉండి మళ్లీ వదలివేసికోవచ్చును మరొకడి పెండ్లామును తెచ్చుకో వచ్చును. కాపురం చేస్తూన్నదానిని తెచ్చుకోవచ్చును. వెంటనే లేవకొట్టవచ్చును. ఇదే మనదేశంలోకూడారావాలా? ఏవాడుఎన్ని గ్రంథములందో ఎంతమంది ఎత్రతలచరిత్రలు ఆదర్శపూర్వకమై జీవితములు తెలుపబడి యుండెనో, అవన్నీపోవలెనా? పెండ్లిండక్కర్లేదా? ఎవరిస్తువచ్చినట్లు వారు పశుప్రాయముగా తిరుగడమే? అట్టిస్థితి యీ పుణ్యభూమికి కావలయునా? గౌరవములేదు - మానంలేదు - దేవుడులేడు - ఆత్మలేదు - ధర్మంలేదు - శాస్త్రాలులేవు. అట్టి గవర్నమెంటువస్తే, యీ మాటలు మాట్లాడగలవా? అదియింకాలేకపోబట్టే యీ మాటలైనా అనడానికీలైంది. అట్టి అవస్థలురాకుండ - అయితే విదేశప్రభుత్వపరిపాలనక్రింద కొన్ని నష్టములు లేకపోలేదు. ఈ విదేశీప్రభుత్వము రాకమునుపు మనఅవస్థ చూచుకోండి పిండారీసంకులు, మరాటీదండులు మన మీదపడినప్పుడు, మనమెంత బాధలుపడినామో, అప్పుడే సురచిపాతారా? పన్నులిర్వ నప్పుడు కాలిన యినుపకడ్డీలతో కాల్చలేదా? బ్రిటిష్ ప్రభుత్వముక్రింద అటువంటిపనులే జరుగుచున్నవా? కడుపులో చల్లకదలకుండా ఉండలేరూ? ఎట్టిప్రమాదము లేకుండా, క్షేమంగా వెళ్లలేరూ? ఇప్పుడు ఒకస్త్రీ ఒంటరిగా ఏడువారాల నగలధరించి స్వతంత్రంగా జట్కాఎక్కి దేవాలయమునకు పోయి పూజలొనర్చి సురక్షితముగా రాగలదే లేగినఫలముండిన ప్రతము చెడవచ్చును. ఎప్పుడో స్వరాజ్యము వచ్చుటకు-అటుతర్వాత సామ్యవాద స్థాపనమట.

ఇంకను కొన్నిసంగతులు చెప్పవలసినవి ఉన్నవి. కాని పెద్దాపురం వెళ్ళవలసియున్నది. గాన యింతటితో ముగింతును. (హర్షధ్వనులు).

రావుసాహెబు...రావుగారు, ప్లీడరు, వందనార్పణములు చేయుటతో సభ గం 5-15 నికు ముగిసెను.

# సహకారవిద్యాప్రచారము

## నిడదవోలు

(పశ్చిమ గోదావరి జిల్లా)

ఈనెల 3, 4 తేదీలయందు బోర్డు పాఠశాల భవనమున, సహకారవిద్యాప్రచారకసభలు, లోకల్ కో-ఆపరేటివ్ యూనియన్‌వారి యాజమాన్యమున అత్యంత జయప్రదముగ జరుపబడెను చుట్టుప్రక్కల గ్రామములనుండి సహకారసంఘముల పంచాయతీదార్లు, సభ్యులు విరివిగ విచ్చేసి, ఉపన్యసింపబడిన విషయములను ఉత్సాహముతో గ్రహించిరి.

సహకారసంఘముల సబ్‌రిజిస్ట్రారు యీనాడు శ్రీయుత్ వెంపటి సత్యనారాయణగారు సభలందు పాల్గొని, సహకారమూలసూత్రములను, పంచాయతీదార్ల విధులనుగురించియు గంభీరోపన్యాసములనిచ్చిరి. శ్రీయుతులు వెంపటి బ్రహ్మయ్య శాస్త్రి బి ఏ, టి బి. ఎస్. సూర్యప్రకాశరావు బి. ఏ., ద్రోణంరాజు వెంకటకృష్ణరావు, పత్తిరాజు పదాశివరామమూర్తి, సాంబశివరావుగార్లు పైవిషయం దుపన్యసించిరి.

సెంట్రల్ బ్యాంకువారి తరపున, శ్రీయుత ఇందుహరి సత్యనారాయణరాజుగారు సహకారోద్యమమునుగురించియు, బ్యాలెన్సుమున్నగు విషయములనుగురించియు విపులముగ ఉపన్యసించిరి.

లోకల్ కో-ఆపరేటివ్ యూనియన్ అధ్యక్షులును, యీ తాలూకాలో సుప్రసిద్ధ సహకారవేత్తలునగు శ్రీయుత ద్రోణంరాజు వెంకటకృష్ణరావుగారు వచ్చినవారికి, చక్కని ఏర్పాటులు గావించి, సభలు జయప్రదముగ జరుగుటకు గావించిరి. (ఉ. వి.)

# నిషేధపుటుత్తరవులను రద్దుచేయుట

చిటగాంగు, జూన్ 8:—

ఎట్టి నీలవర్ణముగల "ఐడెంటిటి" కార్డులుగల వారుకొన్నిరాజాలలో సూర్యాస్తమయము మొదటి సూర్యోదయమువరకు ఇండ్లనుండి బైటికి రాకూడదని 1936 - 1934 సం॥లలో బెంగాలు విప్లవాందోళన దురంతముల నిజంధన ననుసరించి గావించిన నిషేధపుటుత్తరవును జిల్లామేజస్ట్రేటు రద్దుచేసిరి. పైనిషేధపుటుత్తరవులో హిందూ భద్రాలక్ యువకులు కొన్ని ప్రాంతములందు సైకిళ్లను ఉపయోగింపకూడదని గూడ గలదు.

(అ. ప్రె)

# జె. జి. థామస్‌గారు

## అలహాబాదు హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా నియమించుట

సిమ్లా, జూన్ 9:—

ప్రభుత్వమువారి రీక్రింది ప్రకటన గావించిరి:- అలహాదు హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి సర్ షాదీలాల్ మరణించుటచే సులైమాన్‌గారిని 1-10-37 తేదినుండి ఫెడరల్ కోర్టు జడ్జిగా నియమించెదరు. సులైమాన్‌గారిస్థానే న్యాయమూర్తి కె జి. థామస్‌గారిని నియమించుటకు సార్వభౌముడు ఆమోదించిరి. (యు. ప్రె)

# రెడ్డినాయుడుగారు

## కోటిపల్లి ద్రాక్షారాం సంచారము

పినపళ్ల, జూన్ 5:—

గౌ॥ సర్ కె. వి. రెడ్డినాయుడుగారు నేడుదయము అమలాపురం విడిచి పినపళ్ల చేరిరి. జిల్లా కలక్టరు, జిల్లా పోలీసు సూపర్నెంటు, వెంటనుండ మంత్రిగారు ఉదయం 7 గం. కోటిపల్లిరేవుకి వచ్చిరి. కాకినాడ జిల్లాబోర్డు అధ్యక్షుడగు మెండు వీరన్నగారు రాజా సాలి టి. గోపాలరావు నాయుడుగారు, మోతే రంగయ్యనాయుడుగారు మున్నగువారు వచ్చి వారికి పూలమాలలు వేసిరి. ప్రత్యేకముగ నమర్చబడిన పందిరిలో మంత్రిగారికి వీరవల్లిపాలెం గ్రామస్థులు, నిమ్నజాతి విద్యాసంఘము, సత్యవాద గ్రామస్థులు, సుందరపల్లి పంచాయతీబోర్డువారు, కోటిపల్లి మూలవాండ్రు సన్మానపత్రములు నొసంగిరి.

రెడ్డినాయుడుగారు ప్రత్యుత్తర మొసంగుచు, తాము మంత్రిపదవులబాధ్యతను కాంగ్రెసువారు నిరాకరించినందునే, గైకొంటిమనియు, కాంగ్రెసువారు బుద్ధి మార్చుకొనినట్లు నాటి పత్రికలు దెల్పుచున్నవనియు, ప్రతిష్ఠకొరకు దేవులాడుచున్నారనియు, కాంగ్రెసువారు యింకా నెట్టి వివాదములు పెంచక వెంటనే మంత్రి పదవుల స్వీకరింపవలెననియు, తెలిపిరి. కాంగ్రెసువారికొరకై మంత్రిపదవి ఖాళీ చేయుటకు తాము స్వస్నిద్ధముగ నున్నామనియు దెల్పిరి.

### వీరుడు కూర్మా సాంబన్న

ద్రాక్షారాంలో పంచాయతీబోర్డు సభ్యులు అధ్యక్షులును సభ్యులును మంత్రిగారికి సన్మానపత్రి మొసంగి తమ గ్రామమునకు శాశ్వతముగ నీటి సరఫరాయను చేయవలెనని కోరిరి. సర్ రెడ్డినాయుడుగారు ప్రత్యుత్తర మొసంగుచు, ద్రాక్షారామనందు తమ పూర్వీకు లొకరుకు మందంతు కూర్మ సాంబన్నగారు వేయిమంది అనుచరులతో డచ్చివారితో యుద్ధము చేసి ప్రాణము లర్పించెననియు, వారి వీరత్వమునకు మెచ్చి డచ్చిసైనికులువారి శవమును తామే దహనపరచి రనియు దెలిపిరి.

గ్రామమునకు నీటి సరఫరా గూర్చి దెల్పుచు, ప్రతి గ్రామమునకు మంచి నీటి వసతులు యేర్పాటు చేయుటకు ప్రభుత్వమువారు ప్రయత్నించుచున్నారనియు యీ విషయమున పంచాయతీ బోర్డువారు గాని, జిల్లాబోర్డు వారుగాని తగు శ్రద్ధ వహింప వలెననియు, అవసరమయిన చిన్న పన్ను గూడ వసూలు చేయవలెననియు దెలిపిరి. అయినను వారి కోర్కెను స్థానిక స్వపరిపాలన శాఖ మంత్రికి అందజేయుదు ననిరి.

జగన్నాయకులుపాలెమునందు మంత్రిగారి పార్టిని గ్రామస్థులు నిలిపివేసి సన్మాన పత్రమొసంగి, భూమిశిస్తు 25% వంతు తగ్గింపగోరిరి. మంత్రిగారు ప్రత్యుత్తర మొసంగుచు, తాము మంత్రిపదవి స్వీకరించిన అనతికాలమునందే రూ 75 లక్షలు శిస్తు రిమిషను ప్రకటించితి మనిరి. పశువులను మాంస విక్రయదారులు తోసి అమ్మకుండ కాపాడ వలెనని కోరగ, హింగువులు తమ పశువులను కసాయివారికి అమ్మకుండిన యీ చిక్కు తొలగ గలదనిరి.

రామచంద్రపురం ఆదిఆంధ్ర హాస్టలు విద్యార్థులుగూడ సన్మానపత్రము నొసంగిరి. నిమ్నజాతుల మంచిచెడ్డల చూచుటకు ప్రత్యేకముగ నొక లేబరు కమిషనరు నియమింపబడిరనియు, యిపుడు వారికులమువారగు ఎం. సి. రాజాగారొక మంత్రిగ నున్నారనియు దెలిపిరి.

క్లాసు కష్టు చికిత్సాలయం ఉద్యోగి డా॥ జోషిగారుగూడ మంత్రిగారికి సన్మానపత్ర మొసంగి, తమ చికిత్సాలయం జూపిరి.

# గాంధిమహాత్ముని కడపటి ప్రకటనము

## ఖానుబహాదరు మియాను అహమదు యార్ ఖాను దౌలతానా ఎం. ఎల్. ఎ. గారి అభిప్రాయము

లాహోరు, జూన్ 4:—

"మంత్రులు రాజీనామా నియ్యవలె నని నేను ఆజ్ఞాపించెదను" అని గవర్నరు స్పష్టపరచినప్పుడే కాంగ్రెసువారు పదవులను స్వీకరించవచ్చునని నా వ్యక్తి అభిప్రాయము." అని గాంధిమహాత్ముడు తితల్ గ్రామమున తమ విలేఖరితో తెలిపినట్లు ఇటీవలనే టైమ్సాఫ్ ఇండియా పత్రికలో ప్రకటింపబడెను. నూతన రాజ్యాంగవిధానము అమలులోనుండి తొలగింపవలసినట్టి స్థితి కలుగుటకు నా కెంతమాత్రమును ఇష్టములేదు; అటుల జరిగినచో ఇండియా బ్రిటను దేశములవారి కిరువురి ద్వేషభావము మరింత అధికమగును. అట్టి దుస్థితిని కలుగకుండ చేయుటకు నేను నా ప్రాణములనర్పించెదను."

అని గాంధిమహాత్ముడు తెలిపినట్లు ప్రకటింపబడెను. గాంధీజి యిపుడు కోరిన రీతిని గవర్నరు వాగ్దానమునకనిపించో కాంగ్రెసువారు పదవులను స్వీకరింతురుగాని యిపుడు కాంగ్రెసు రాజకీయములలో నూతన రాజ్యాంగ విధానము భగ్నము మొనరించుటనుగూర్చి కలిగియున్న కలవరి మంతయును అడగిపోవును.

నూతన రాజ్యాంగ విధానమును కాంగ్రెసువారు భ

## ఆర్థికమంత్రుల సభ

తీర్మానములులేని చర్చలతో ముగియుట

ఎవరి యిష్టము వారిది

బొంబాయి, జూన్ 6:—

ఆర్థికమంత్రులసభ నేడు 1.15 గంటలకు ముగిసెను. ప్రకటన ఏమియు వెలువడలేదు. మంత్రులు కార్యదర్శులు తమతమ తావులకు నేడు రాత్రి బయలుదేరిపోవుచున్నారు.

"మేమేమియు తీర్మానములు గావింపలేదు. కాని శ్రాండుపేపిలు సభలో వలె కొన్ని ఒడంబడికలు గావించుకొని, కొన్ని సూచనల సంగీకరించి, కొన్నింటి నిరాకరించితిమి. ఏ రాష్ట్రము నకు తోచిన విధానము ఆ రాష్ట్రము అనుసరించుటకు స్వేచ్ఛగలదు." అని సభకు హాజరయిన ఒకరు నుడివిరి. అనగా యీసభ జరుగుటవలన ఒకరి అనుభవములు మరొకరికి తెలిసినవి.

(1) మంత్రుల కార్యక్రమము నిర్వహించుటకు ఋణము చేయరాదని సభలో అంగీకరించబడెను.

(2) ఇండియా చట్టము 7 వ షెడ్యూలులో గల జాబితాయందు అనేకాంశము లున్నను, అందు మునిసిపాలిటీలకు, లోకలు బోర్డుల హక్కుల నష్టపరుచకుండ రాష్ట్రప్రభుత్వములు విధింపగల క్రొత్తపన్నుల అంశము లేన్నో లేవని సభలో తెలుసుకొనబడెను.

(3) అట్టి అంశములను మీరహాయించినచో యింకా రాష్ట్రమంత్రులకు మీరులునని పదిపండ్రెండుకున్న యొక్కువలేవు.

4 వివిధరాష్ట్రములందలి పరిస్థితులు వేరువేరు గనుండును కావున అన్నింట ఒకేవిధమగు క్రొత్తపన్నులు విధింపబేలుండదు. అయినను యీ పండ్రెండు అంశములందు పన్నులువిధించి వసూలుచేసిన ద్రవ్యము మంత్రులకార్యక్రమము కొనసాగించుటకు ఉపయోగపడునని సభలో అంగీకరించబడెను. అయితే యీకార్యక్రమము కొనసాగింపవచ్చునా కూడదాయను విషయము శాసన సభల యిష్టముపై నాధారపడియుండును - అని అసభ్యులతో ప్రసంగమునందు తెలిపెను.

(అ. ప్రె)

## బెంగాలు-నాగపూరు రైల్వే పనివాండ్రు

బహిరంగసభలో మూడీయే రిపోర్టుపట్ల అసమ్మతిని వెల్లడించుట

బిలాసపూరు, జూన్ 8:—

బి. యన్. ఆర్. ఇండియన్ లేబరు యూనియన్ బిలాసపూరు బ్రాంచి కార్యదర్శి ఈ క్రింది విధముగా వ్రాసిరి:—

బాలసుబ్రహ్మణ్యంగారి అధ్యక్షతను నిన్నటి సాయంకాలము బహిరంగసభ జరిగెను. బ్రాంచి కార్యదర్శి సభవారికి మూడీయే రిపోర్టుకు చెందిన సంగతి సందర్భములను వివరదనిచిరి. ఈ నివేదిక పనివాండ్రకు, రైల్వే అధికారులకు గల భేదాభిప్రాయములను ఎక్కువ చేసినదేకాని తగ్గింపలేదు. లేబరు యూనియన్‌తో సమాధానపడవలసినదని వీరు రైల్వే అధికారులకు విన్నవించిరి.

మూడీయే రిపోర్టుపట్ల సభవారు అసమ్మతిని వెల్లడించిరి. యూనియన్‌పట్ల సభవారు సంపూర్ణ విశ్వాసమును ప్రకటించిరి. నిష్పక్షపాతముగా నుండువారి అధ్యక్షతను రైల్వే, కార్మిక సమాన ప్రతినిధులతో కూడిన ట్రిబ్యునలు ఏర్పాటు చేయవలసినదని సభవారు భారత ప్రభుత్వమునకు విన్నవించిరి (యు. ప్రె.)

## భారతకాంగ్రెసుసంఘ కార్యదర్శి

పంజాబులో సంచారము చేయదలచుట

నేడు లాహోరు చేరుట

లాహోరు, జూన్ 8:—

భారతకాంగ్రెసుసంఘ కార్యదర్శి డాక్టరు అజ్రపుగారు పంజాబు సోషలిస్టులసభ నిమిత్తము మృతసరు పట్టణమునుండి నేడుమధ్యాహ్న మిచటికి వచ్చిరి. పంజాబు అసెంబ్లీ కాంగ్రెసుపార్టీ కార్యదర్శియగు మియాను ఇఫ్తికరుద్దీనుగారిగృహమున బసచేసిరి. ఇచట రెండురోజులుండి ముస్లిములను కాంగ్రెసులో చేర్చు నిమిత్తము పంజాబురాష్ట్రమునం దంతటను సంచారము చేసెదరు.

(అ. ప్రె.)

## సూర్యగ్రహణము

శాస్త్రజ్ఞులు ఛాయాపరములు తీయుట

లిమ, జూన్ 8:—

నేటిదినము మధ్యాహ్నము సూర్యగ్రహణమగుటచే, గ్రహణసమయమున సూర్యుని ఛాయాపటములను తీసికొనుటకై పలువురు శాస్త్రజ్ఞులిచ్చటికి వచ్చిరి. చక్కని ఛాయాపటములు తీయబడెను. (లిమనగరము దక్షిణ అమెరికాయందలి పెరురాష్ట్రమునందున్నది. ఈ నగరమున 15 వేల అడుగుల ఎత్తున దూరదర్శిని యంత్రము స్థాపింపబడియున్నది.)

## పండిత జవహరిలాలుగారి సంచారము

12 వ తేదీవరకు మాత్రము చిటగాంగులో నుండరు

చిటగాంగు, జూన్ 8:—

ఈ నెల 12 వ తేదీ శనివారమునాడు మధ్యాహ్నమునకు నెహ్రూగారు చిటగాంగు చేరెదరు. ఆ నాడే అటనుండి బయలుదేరెదరు మరికొన్ని రోజులుండగోరుచు మండల కాంగ్రెసు సంఘ కార్యదర్శి నెహ్రూగారికి తంతివార్త సంపగా శనివారమునాడు చిటగాంగునుండి బయలుదేరక తప్పదని నెహ్రూగారు మరల తంతి సంపిరి. నెహ్రూగారికి ఘనతమమునుస్వాగత మొసగుటకు యేర్పాటులు చురుకుగా జరుగుచున్నవి. నేడు సాయంకాలము జరిగిన సభలో సన్మానసంఘ మేర్పడినది. నెహ్రూగారు పాటియాకు వెళ్లరు. నేరుగుప్తా, సి. ఆర్. దాసు, కమలానెహ్రూ మున్నగు నాయకులపేర్లతో ఎనిమిది గోలుకొండ దర్వాజాలను కట్టించుచున్నారు.

బర్మాకాంగ్రెసు కార్యసంఘసభ్యులతో నెహ్రూగారు సంభాషించుట

నేడు ఉదయమున రంగూనులో బర్మా కాంగ్రెసు కార్యసంఘ సభ్యులతో నెహ్రూగారు చాలసేపు సంభాషించిరి. బర్మా కాంగ్రెసు సంఘమువారు భారతకాంగ్రెసు సంఘమువారికి నివేదికలో బర్మావారిని కాంగ్రెసులో చేర్చుటగూర్చి కొన్ని సూచనలు చేయబడెను. దానినిగూర్చియే నేడు నెహ్రూగారు బర్మా కాంగ్రెసు కార్యసంఘ సభ్యులతో సంభాషించిరి. ఇటుపైని ఈ నివేదిక భారతకాంగ్రెసు సంఘసభలో చర్చింపబడును.

బర్మాలో నిప్పు జేర్చడిన రాజకీయ స్థితిని బర్మా స్వరాజ్య పక్షము(డొబామాపార్టీ) వారు చేయుచున్న పనినిగూర్చి ఆ పక్షపు అధ్యక్షుడును సభ్యులు కొందరును నెహ్రూగారి కెరిగించిరి. కాంగ్రెసు నిధికి 8000 రూపాయిల నిచ్చిరి.

పండిత నెహ్రూగారు తన కుమార్తెతో కార్యదర్శితోను పినాంగునుండి స్టీమరులో నేడే రంగూను వచ్చిరి. మరల నేను మధ్యాహ్నమే స్టీమరులో రంగూనునుండి చిటగాంగుకు బయలుదేరిరి. దారిలో కయుకుపన్నాలోను అక్యాబులోను స్వల్పకాలము ఆగి 12 వ తేదీకి చిటగాంగు చేరెదరు. ఆ రాత్రియే మెయిలు ట్రెయినులో చిటగాంగునుండి బయలుదేరి 13 వ తేదీ రాత్రికి కలకత్తా చేరెదరు. (అ. ప్రె.)

## పరిశ్రమలను ఏర్పాటు చేయు సహకారసంస్థ

సం॥ రా॥ ఎకొంటెంటు జనరలు అధ్యక్షతను సంఘ మేర్పడుట

అహమదాబాదు, జూన్ 8:—

పరిశ్రమలను ఏర్పాటుచేయుటకు, పరకుకు తగిన మార్కెటు సంపాదించుటకు అనుకూలించు సహకారసంస్థ ఒకటిస్థాపింపవలెనను సమస్యను గూర్చి అలహాబాదు పారిశ్రామికులు కొందరు సం॥ రా॥ ఎకొంటెంటు జనరలు ఎ. పి. గుప్తగారి కార్యాలయమున క్రిందటి ఆదివారము ప్రత్యేకముగా సమావేశమైరి.

ప్రభుత్వము సగముసహాయము చేయుచెడల రలక్షలమూలధనముతో ఒకశకం పెనీని స్థాపించవలచిరి. సభవారు ఉపసంఘమును నియమించిరి. డా॥ అస్తనగారు అధ్యక్షుడు. రాయిఅమరనాథ, నితకజ్‌లాల్ భారతగార్లు, సభ్యులు వీరుప్రభుత్వమువారి సమాధానమును విమర్శించి, స్కీమును తయారుచేయుదురు (యు. ప్రె.)

## పనివానిని కొట్టుట

అసమ్మతిని వెల్లడించుటకు పనివాండ్ర నిరశనదీక్ష

ఖరగ్పూరు, జూన్ 8:—

పైప్‌లైన్ ఫిట్టరునుపైబడి కొట్టినందున తమ అసమ్మతిని వెల్లడించుటకుగాను బి. యన్. ఆర్. ఇంజనీరింగు ఇ. డబ్ల్యు. స్టాఫ్ నేటిఉదయము నుండ నిరశనదీక్ష సాగించుచుండి కని తెలియుచున్నది. (అ. ప్రె. స్పె.)

## భారతదేశమున చక్కెరపరిశ్రమ

ఫాక్టరీలలోని సరకు వివరములు

సిమ్లా, జూన్ 8:—

1935 సం॥ చక్కెరఉత్పత్తి నిబంధనల ప్రకారము చక్కెరపరిశ్రమకు చెందిన ఇంపీరియల్ డైరెక్టరు ఇన్‌స్టిట్యూటుకు చేరిన వివరములు ఈ క్రిందివిధముగా నున్నవి:—31-4-37 తేదితో అంతమగు 15 దినములకు ప్రారంభమున నిల్వపరకు 97,33,698 మణుగులు తయారైన సరకు 15,83,744 మణుగులు పైటికిపంపిన సరకు 8,07,717 మణుగులు చివరకు నిల్వ 105,11,725 మణుగులు ఈ వివరములు 88 ఫాక్టరీలకు చెందినవి. ఫాక్టరీలలో తయారగు చక్కెరలో 67 5% ఇక్కడ కిటిలో తయారగును.

(అ. ప్రె. స్పె.)

## కొత్తపట్నం కేసులో 16 గురు ముద్దాయిల విచారణ

36 మందిని వదలివేయుట

తెనాలి, జూన్ 7:—

ఇచట డిప్యూటీ మేజస్ట్రేటు (ఆర్. సి. రథగారు)కోర్టులో నేడు యీకేసు విచారణ జరిగినది. మేనెల 23 వ తేదీనుండియు యీకేసు పెండింగులో నున్నది.

43 మంది ఊరేగింపు జరుపుట

"86 మందిపైని కేసులు తీసివేయబడెను." అని మేజస్ట్రేటు తెలుపగానే అచట నున్నవారిలో 86 మందియును కోర్టులోనుండి సోషలిస్టు జయధ్వనులనొనరించుచు బయటకు వెళ్లి వీధులవెంట ఊరేగింపు జరిపిరి. మేనెల 28 వ తేదిని వదలబడిన ఏడుగురు స్త్రీలును గూడ ఊరేగింపులో నుండిరి.

16 మందిపైని కేసు విచారణ

తక్కిన 16 మందినిగూర్చి విచారణ జరిగినది. కోర్టుహాలు ప్రజలతో నిండిపోయినది. 16 మంది ముద్దాయిలును కోర్టులోనికి రాగానే సోషలిస్టు జయధ్వనుల నొనరించిరి.

ముద్దాయిలపేర్లు

సమ్మన్సుకేసులపద్ధతిని విచారణ జరిగినది. నీవుసేరమును చేసితివా? అని మేజస్ట్రేటుఒక్కొక ముద్దాయిని అడిగెను.

"నేను సేరమును చేయలేదు" అని ఒక్కవాక్యముసే ప్రతిముద్దాయియును చెప్పి మన్నకుండ్లే సేరని మరెట్టి స్టేటుమెంటును చేయలేదు.

"మే మిపుడు స్టేటుమెంటులను చేయము. మాకు మతము లేదు, జాతీయసేవయే మావృత్తి"అని వారందరును చెప్పిరి.

1. కంభంపాటి సత్యనారాయణ, 2. అల్లూరి సత్యనారాయణరాజు, 3. మునిపల్లి రామారావు, 4 మైలవరపు రామారావు, 5 సి. పి. ఎల్లాంగో, 6. ఉద్దరాజు సూరపరాజు, 7 రాచి అరిశేనయ్య, 8 చాకిరి కృష్ణస్వామి, 9. వీరం రామనాథం. 10. పూనపాటి నరసింహరాజు, 11 కోనూరిసుబ్బరాజు, 12. కలిదిండి బంగారురాజు, 13 శ్రీ గిరిరాజు సత్యనారాయణ, 14 కోట అబ్బయ్యశ్రేష్ఠి, 15. తిమ్మనరసులు తరసింహం, 16. వాసిరెడ్డి నారాయణగార్లు 16 మందియును కోర్టులో హాజరైరి.

గుంటూరు పోలీసు సబు ఇనస్పెక్టరు సాక్ష్యము

"నేను స్పెషలుబ్రాంచికి చేరినవాడను. నేను కొత్తపట్నములోనుండి శిబిరమును పరికించుచుండెను. క్రిమినలు లా చట్టముప్రకారము పాఠశాల వారికందరికిని నోటిఫికేషనులు పెక్కు వేయబడెను. నేను అన్నిశిబిరములను సోదాచేసితిని. భోజనపల్లి సీకిమ్మ అను నామె యింటిలో కార్మికభజనావళి 'కారలుమార్క్సు' ఉపదేశము అను పుస్తకములు దొరకినవి ఈరెండు గ్రంథములను దొరతనమువారిదివరకే నిషేధించిరి. పాఠశాలవారు ఉత్తరువును తిరస్కరించి అసంగతిపోలీసు సూపరింటెండెంటుకు తెలియజేయగా, వారు పోలీసుదళముతో వచ్చి అందరిని అరెస్టు జేసి ఒంగోలు తీసుకొనివెళ్లిరి. అని యీసాక్షి తెలిపెను.

క్రాసు ఎగ్జామినేషను

గుంటూరు వకీలు ఎం. నరసింహాచారిగారితనిని క్రాసుపరీక్ష చేసిరి.

"ఆంధ్ర ప్రావిన్షియల్ కాంగ్రెసు సోషలిస్టు పార్టివారును ఆంధ్రప్రావిన్షియలు యూత్‌లీగువారును కలసి యీపాఠశాలను ప్రారంభించిరనినే నెరుగుదును. ఈరెండుసంఘములును అక్రమసంఘములు. దొరతనమువారు ప్రకటించియుండలేదు. జగన్నాథం అనువకని యింటిలో పాఠశాల నేర్పరచిరి. 18-5-37 వ ఉదకమండలములో జి. ఓ. ప్రకటింపబడెను. అది 20 వ తేదిని బంగోలు చేరినది. ఆ నాడు పగలు 11 గంటలకు పెర్చి వారంటు గుంటూరులో నున్నది. నేను ఆనాడు సాయంకాలము 5 గంటలకు కొత్తపట్టణము వెళితిని. నేను స్కెచ్చారంటులు నడుగగా పాఠశాల జరుగుచునే యున్నదని చెప్పిరి. నిషేధింపబడిన సోషలిస్టు గ్రంథములను తీసుకొనుటకు నేను స్కెచ్చారంటులను తీసుకొనివెళ్లితిని. నాకు దొరకిన రెండు పుస్తకములను కమ్యూనిస్టు గ్రంథములు కావు గాని అవి రెండును నిషేధింపబడినవే. ఉపదేశమను పుస్తకములు 19 5-37 తేదీన దొరతనమువారు నిషేధించిరి. నేను ముద్దాయిలకు నోటీసుల నిచ్చినపుడు వారిచేత సంతకమును చేయించలేదు మీరు వెడలిపొండు అని వారిలో కొందరితో చెప్పితిని. మీరు వెడలిపోవలెనని తెలుపునట్టి నోటీసును నేను అతికించలేదు. 21-5-37 వ తేదీ ఉదయమున 8 గంటలకు బహిరంగమైన సత్రములో బహిరంగమైన పసాఖాలో దాదాపు 60 మంది విద్యార్థులు కూర్చుండియుండిరి. మామూలుగా అచటనే పాఠములు చెప్పబడుచుండును. నే వచటికి వెళ్లుసరికి రెండవ ముద్దాయి (సత్యనారాయణరాజు) పాఠశాల అక్రమసంఘమని ప్రకటింపబడిన జి. ఓ. మరుగూర్చి యును సోషలిజమును గూర్చియును ఉపన్యసించుచుండెను. పిక్కిన ముద్దాయిలందరును విరుచుండిరి. మీరందరును వెడలిపొండు అని నేను తెలిపితిని. వారు పాఠములను చెప్పుచునే యుండిరి. అచటికి జిల్లా మేజస్ట్రేటు వచ్చినతరువాత కామేశ్వరరావుగారిని మరి 14 మందిని అరెస్టుచేసిరి. మీరు వెడలిపొండని జిల్లామేజస్ట్రేటు గూడ హెచ్చరించెను. అయినునిమిషములు చూచి పిమ్మట వారిని అరెస్టుచేసిరి. మీరు వెళ్లిపొండని 20 వ తేదీని నేను వారి కరింగించినపుడు అందులకు కాలనిర్ణయమును చేసియుండలేదు.

అరెస్టుపద్ధతి

అరెస్టుచేసినపుడు ముద్దాయిలును మరికొందరు జయధ్వనులొనరించిరి. కొందరు తిరుగబడిరి. వారెటులు తిరుగబడినదియును నేను చెప్పజాలను.

ముని॥ న్యాయవాది— (గుంటూరు వకీలు ఎం. నరసింహాచారిగారు) దొరకకుండ పారిపోవుట, భూమిమీద పడుకుని లేవకపోవుట మున్నగునవి తిరుగుబాటులలో చేరును.

సాక్షి— ముద్దాయిలలో కొందరు పోలీసు ఆఫీసరులను యితరముద్దాయిల దగ్గరకు లాగ సాగిరి.

ప్ర—విద్యార్థు లెవరును ప్రతిఘటించ లేదు. అరెస్టుచేయుటలో పోలీసువారు ఫోర్సు నుపయోగించిరి. ఇది నిజమేనా?

సా— ఇది నిజముకాదు.

ప్ర:—జిల్లామేజస్ట్రేటు వార్నింగు నిచ్చెనా?

సా:—లేదు.

ప్ర:—ముద్దాయిల శరీరములమీద దెబ్బలు ఎటుల తగిలినవి?

సా:—అరెస్టుచేయుటలో తగిలియుండును.

ప్ర:—ముద్దాయిలే వాటిని కలుగ జేసుకొనిరా?

సా:—లేదు.

ప్ర:—అపు డచట యితరప్రముఖులుగూడ నుండిరా?

సా:—ఉన్నారు. పోలీసు పార్టుహాండు రిపోర్టరు లచట నున్నారు. పత్రికల రిపోర్టరులున్నారో లేదో నాకు తెలియదు.

ప్ర:—ఉపన్యాసకు లందరును 21 వ తేదీ ఉదయమునకు కొత్తపట్టణముండి వెళ్లిపోయిరా?

సా:—ఎస్, జి. రంగాగారు వెళ్లిపోరని నాకు తెలియును.

ఫి:—న్యాయవాది (సి. టి కృష్ణమాచారిగారు), విద్యార్థులకు 5 నిమిషములు గడువియ్యబడినపుడు వారేమిచేసిరి?

సా:—వారచటనే యుండిరి.

రెండవ సాక్షి

ఒంగోలు పోలీసు సబు యిన్‌స్పెక్టరు ఇబ్రహీం సాహెబుగారు

"21-5-37 వ తేదిని పోలీసు సూపరింటెండెంటు గూడ అచటనున్నపుడు నేను జిల్లా మేజస్ట్రేటుబద్ధ నుంటిని. నిషేధింపబడిన స్థలములలో నొకదానిలో నింకను క్లాసులు జరుగుచున్నవని మాకు తెలిసినది. అపుడు నేను సూపరింటెండెంటును కొంతమంది రిజర్వు పోలీసులతో వెళ్లితిమి. అపుడు పత్రములో దాదాపు 60 మందియుండిరి. వారిలోముద్దాయిలు గూడ నుండిరి. మీరు వదలిపొండని మేము తెలిపినను వారు జయధ్వనులొనరించుచు అచటనేయుండిరి. ఎ. సత్యనారాయణరాజు సోషలిజమునుగూర్చి మాటలాడుచుండెను. వారువెళ్లి పోనంగున ఒకరితరువాత నొకరిగా అర్గనైజరు కామేశ్వరరావుగారిని మరి 14 మందిని నేను అరెస్టుచేసితిని. నేరముజరిగినస్థలమునకు 50 గజములదూరమునందున్న లారీపద్దకువారిని పంపించితిమి అపుడు ఉదయమున 10 గంటలైనది. వారికి కొంతగడువిచ్చినను వారువెళ్లిపోలేదుగాన వారిని అరెస్టుచేసితిమి 60 మందిని అరెస్టుచేసి వంగోలుపంపితిమి. వారిలో కొందరు తిరుగబడినందున వారిని బలవంతముగా తీసుకొనిపోయిరి.

ము. న్యాయవాది:—"ఈసాక్షి కడపటివాక్యమును ఎవరును అడుగకుండనే చెప్పెను. దీనిని తొమ్ము వ్రాయింగు గోరెదను.

మేజి:—దానిని వ్రాసుకొనెను.

ఈసాక్షిని క్రాసుపరీక్ష చెయ్యలేదు.

సి. ఐ డి ఆఫీసరు సాక్ష్యము

నేను మదరాసులో పోలీసు డిప్యూటీ ఇనస్పెక్టరు జనరలు ఆఫీసులో సి. ఐ డి పబు యిన్‌స్పెక్టరుగా నున్నాను. మేనెల 20 వ తేదీన నేను కొత్తపట్టణములో నున్నాను. అచటి శిబిరమును నేనుగూడ సోదా చూచితిని ఇండియాలోని సోషలిస్టుపార్టీవారు ప్రకటించుచున్న 'కమ్యూనిస్టు' అను పత్రిక పంచిక యొకటి నా కచట దొరకినది. ఆపంచిక 1937 మార్చిలో మొదటిసంపుటము 15 వ పంచికగా వెలువడినది. ఇండియాలో సోషలిస్టుపార్టీ అక్రమసంఘమని దొరతనమువా రిదివరకే ప్రకటించిరి. కావున యీపంచికగూడ అక్రమపంచికయే. 'కార్మిక భజనావళి' అను పుస్తకమును ఒక నోటుబుక్కుమగూడ దొరకినవి. ఆనోటుబుక్కులో నొకపుట మీద "హాండుబుకు ఆఫీసర్కు నిజము. ఒక మింగుస్టర్రీగులుఘరువరు 8. మేనెనుఆఫ్ ఫాసిజం 4 థియరీ అండ్ ప్రాక్టిసు ఆఫ్ సోషలిజం. 5 పి. దస్తువాసిన "వరల్డు పోలిటిక్సు"అను పుస్తకముల పేర్లు వ్రాయబడి యున్నవి. ఇవన్నియును బహిష్కరింపబడిన సోషలిస్టు గ్రంథములు.

క్రాసుపరీక్ష కొత్తపట్నము

స్కూల్ విద్యార్థులలోనొకరును బి. మల్లికార్జునరావు అనునతని ట్రంకులో కమ్యూనిస్టు పత్రికదొరకినది. ఆవిద్యార్థికి నోటీసును మాడగానే అటనుండి వెడలిపోయెను. ఇతనివలెనే అటనుండి వెళ్లిపోయిన మరియొక విద్యార్థి యగు ఎల్. బాలగంగాధరరావు ట్రంకులో ఎం. వో. 3 డయరీ నాకు కనబడెను. ఆని కమ్యూనిస్టుపార్టీ బహిష్కరింపబడెను గాని దానిగూర్చి నేను నోటిఫికేషనుగా ఘయిలుచేయలేదు. ఈ పంచిక బహిష్కరింపబడలేదు గాని ఇది రహస్యముగా ప్రకటింపబడుచుండుటచే ప్రెసిడెన్సీ మజిస్ట్రేటు చట్టముక్రింద నెపుడైనను చర్యను జరుపవచ్చును. ఎం. వో. 3 లో తెలుపబడిన పుస్తకములన్నియును నిషిద్ధగ్రంథములే అను నోటిఫికేషనును నేను ఘయిలు చెయ్యలేదు. ఆ పుస్తకము నెవరు వ్రాసిరో నేను చెప్పజాలను గాని దానిని బహిష్కరించుకొనినప్పిమ్మట నది వ్రాయబడలేదు. అని సాక్షి చెప్పెను.

ము. న్యాయవాది: - ఈనిమిషములను సాక్షి అడగకుండనే చెప్పెను.

మే.- అటులవ్రాసుకొనెను.

పార్టుహాండు రైటరు సాక్ష్యము

"నేను వేలూరు పోలీసుఆఫీసులో తెలుగు పార్టుహాండు రైటరుగా నున్నాను. కొత్తపట్టణములో శ్రీరామకేంద్రంగం పత్రికలో సభ జరుగుచున్నదని మేనెల 20 వ తేదీ ఉదయమున 9 గంటలకు నాకు తెలిసినది. నే నిందటికి వెళ్లుసరికి పత్రము వసారాలో దాదాపు 60 మంది యుండిరి. ఏ. సత్యనారాయణరాజు మాటలాడుచుండెను. అచట నున్నవారందరును వినుచుండిరి. నేను పార్టుహాండులో వ్రాసుకొంటిని. కాపిటలిజం, సోషలిజం, ఇంపీరియలిజం, రైతు ఉద్యమము వీటినిగూర్చి అతడు మాటలాడెను. ఈ జి. ఓ. అక్రమము గాన దీనిని ప్రతిఘటింపుడుం అని అతడు తెలిపెను. అటుతరువాత మొదటి ముద్దాయి కంభంపాటి సత్యనారాయణ మాటలాడెను. ఇపుడు స్పెయిను లో జరుగుచున్న యుద్ధము, కాపిటలిజం, సోషలిజం-వీటినిగూర్చి యితడు మాటలాడెను. కాంతముగా జి. ఓను తిరస్కరింపుడు-అని యితడు నుడివెను అటుపిమ్మట మరిముగ్గురు మాట్లాడిరి. అక్కరెన్సు రిపోర్టును ఆపరికి సంబంధించిన ఆఫీసరులకు నేను పంపితిని.

క్రాస్ ఎగ్జామినేషన్

అరెస్టులు జరిగినతరువాత నే అక్కరెన్సు రిపోర్టును నేను పంపితిని. నేను బి.ఏ పరీక్షలో పట్టములబడసిన గ్రాడ్యుయేటును. తెలుగు అష్టలుగా నేను బి. ఏ. పరీక్షలో నెగ్గితిని. పార్టుహాండు రైటింగు పూర్తికాగానే అపుడు అచటనున్న గెజిటెడు ఆఫీసరులలో నొకరిచేత దానిక్రింద సంతకము చేయించెదను, కొత్తపట్నములో అరెస్టులు జరిగినతరువాత పోలీసు సూపరింటెండెంటు సంతకము చేసెను.

అని యీసాక్షి చెప్పెను. నరిముగ్గురు సాక్ష్యము చెప్పెదరని ఫిర్యాదీలు మొదట తెలిపిరిగాని యిపుడు వారిని వదలికొనిరిగాన ఫిర్యాదీల సాక్ష్యము ముగిసినది ముద్దాయిలసాక్షుల విచారణకొరకు 14 వ తేదికి వాయిదా వేయబడెను. ముద్దాయిలు పాఠశాలజాబితాను రేపు దాఖలు చేసెదరు.

ముద్దాయిలకు

జామీనుమీద వదలకపోవుట

ముద్దాయిలందరిని జామీనుమీదవదలరలేనని న్యాయవాది పిటిషను పెట్టెను. ఈ కేసువిచారణ 14 వ తేదీనే జరుగునుగాన తొందరలేదని మేజస్ట్రేటనెను. ఫిర్యాదీసాక్షము పూర్తియైనది. నుండుకేసులలో ఖైదీలుకొట్లలోపడుటచాల కష్టముగానున్నదిగాన జామీనుమీద వదలకలేనని న్యాయవాది తెలిపెను.

జామీనుమీద వదల వీలులేదని మేజస్ట్రేటు తెలిపెను.

సాయంకాలము 4½ గంటలకు విచారణ వాయిదాచబడెను. (స్వ. వి.)

## కొత్తపట్నం లాటిచార్జి

(ఒకవిలేఖరి)

నిరసన దినము

తెనాలి, జూన్ 7:—

నేటిసాయంత్రం గాంధి పార్కులో శ్రీ వెంధ్యాల పూర్ణయ్య శాస్త్రిగారి అధ్యక్షతను జహిరంగ సభ జరిగినది. పౌరులు చాలమంది బచ్చిరి. శ్రీయుతులు వంక సూరిశాస్త్రి, ఇ. వంకటేశ్వర్రావు, మల్లెల శ్రీరామమూర్తిగార్లు కొత్తపట్నం పాఠశాల లాఠిచార్జి యువంతములనుగూర్చి విపులముగా మనన్యసించుచూ, మదరాస్ ప్రభుత్వము వారి చర్యను నిరసించి, డి ఫెన్సు కమిటీకి ధనసహాయమొనర్చి, లాటిచార్జీలకు లోనయిన తోటి యువకులకు తోడ్పడవలెనని యుద్బోధించిరి. పిమ్మట వి. పన్నయ్యగారు కూడా మాట్లాడిరి.

## రాబడిపన్ను చట్టము

దక్షిణ ఇండియా వాణిజ్య సంఘమువారి సలహాలు

మదరాసు, జూన్ 4:—

భారతదేశ వాణిజ్యసంఘసమితికి దక్షిణ ఇండియా వాణిజ్యసంఘమువారు రాబడిపన్ను విచారణసంఘమువారి 1936 వ సంవత్సరపు నివేదికమగూర్చి తమ అభిప్రాయముల నెరింగించిరి

రాబడి పన్నును విధించుటకై ప్రస్తుతము దర్యాప్తు చేయుచున్న విధము తృప్తికరముగ లేదని రాబడి పన్నువిచారణకర్తలు అభిప్రాయపడవలసి వాణిజ్య సంఘమువారు కూడ అభిప్రాయపడుచున్నారు. అట్టి విధముగ పన్నులు విధింపబడుట అనుచితమని, ఆ పద్ధతిని ఆపుదల చేయుట ఉచితమనియు వాణిజ్య సంఘమువారు అభిప్రాయపడుచున్నారు. బిరిజినల్ ఇన్‌కాయిసులను దాఖలు చేయవలసినదని ఇన్‌కంటాక్సు శాఖవారు కోరుచున్నారు. వడ్డీ వసూళ్లు, రాయల్టీ వసూళ్లు, కమీషన్ వసూళ్లు పట్టికలు దాఖలు చేయబడ వలెనని ఇన్‌కంటాక్సు శాఖవారు కోరుచున్నారు. రిజిస్టర్డు అక్కౌంటెంట్లులెక్కలను తనిఖీ చేయవలసినదని యేర్పాటు చేయబడినచో బాగుగ నుండునని వాణిజ్య సంఘమువారు అభిప్రాయపడు చున్నారు. ఇండియన్ అక్కౌంటెన్సీ బోర్డు వారి చే నిర్ణయింపబడిన పద్ధతులను రిజిస్టర్డు అక్కౌంటెంట్సు బాగుగ గమనింతురు, అట్టిపద్ధతిగ గమనింపబడినచో బోర్డువారికి తెలియపరచబడుట ఉచితము, మోసము జరిగినట్లు తోచినచో కమిషనరుగారి వ్రాత పూర్వకమైన అనుమతిపొంది ఇన్‌కంటాక్సు ఆఫీసరు కార్యాలయములోనికి బోయి కావలసిన పుస్తకములను కోరవచ్చును. తటాలున అట్టి పుస్తకములు యెత్తివేయబడినచో వ్యాపారమునకు నష్టములుకలుగవచ్చును, అట్టి విధముగ యెన్నిచోట్ల కార్యాలయములలోనికి పోయి లెక్కపుస్తకములు కోరబడినవి కమిషనరుగారు సెంట్రల్ బోర్డు ఆఫ్ రెవన్యూవారికి ఆరునెలల కొకపర్యాయము తెలియపరచవలసియున్నది.

రాబడిపన్నును చెల్లించవలసినవారందరు 2-వ సెక్షను నమసరించి లెక్కలను దాఖలుచేయవలసియున్నది. రాబడిపన్ను చెల్లించువారిలో అత్యుత్తర జ్ఞానములేనివారు పెక్కుమందికలరు. కేరేద్ధతిని అనుసరించి యితరపన్నులను విధించుశాఖలకు తృప్తికరముగ్ధపనిచేయుచున్నవి

అక్కౌంట్లు ఆడిటు చేయబడవలసియున్నవి

వ్యాపారలెక్కలు ఆడిటుచేయబడిన పిమ్మట స్టేట్‌మెంట్లను అధికారులు సెక్షను 5 ఏ అనుసరించి కోరవలసియున్నది. అట్టి స్టేట్‌మెంట్లు దాఖలు చేయబడుటకు గడువు ఒసగబడును. లెక్కలు అనుమానమానముగా ఉన్నచో అధికారులు కాతా పుస్తకములను కోరవచ్చును.

రాబడిపన్నును చెల్లించ వలసిన వారందరు ఆదాయము ఖర్చులను సక్రమముగ వ్రాయించవలసియున్నదనియు వాణిజ్య సంఘమువారు అభిప్రాయపడుచున్నారు. సామాన్యముగా లెక్కలు అన్నియు ఆడిటు జరుగవలసియున్నవి. ఒకవేళ పొరపాటు జరిగినచో ఇన్‌కంటాక్సు ఆఫీసరు అట్టిపొరపాటును మన్నింపవచ్చును. రాబడిపన్నును చెల్లించు సంవత్సరమునకు మూడేండ్లు ముందరనాటి లెక్కలు కోరబడవు. పౌచర్లు కాన రాకుండినచో వాటిని వెతకుటకై వొసగబడవలసియున్నది

అంచనాచేయబడిన లాభముపై పన్నువిధించునప్పుడు అట్టికేసులలో అప్పీలు చేయుటకు అవకాశమొసగబడవలసియున్నదని వాణిజ్యసంఘమువారు కోరుచున్నారు రాబడి పన్నుకేసులు మరుసటి సంవత్సరము రాకమునుపే పరిష్కరింపబడవలసియున్నది. యేరేద్ధతుల ననుసరించి పన్ను విధింపబడినదో పార్టీలకు అధికారులు తెలియపరచవలసియున్నది. వారు కౌంటరు పెట్టుకొనుటకు అవకాశమొసగబడవలసియున్నది. వ్యక్తుల హోదా జీవనమునుబట్టియు, నిత్యఖర్చులను బట్టియు లాభమును అంచనావేయుట అనుచితము. ఒకేరుదిరి వ్యాపారము చేయువారందరికిని ఒకే విధమగు శేష్టమును సరించి పన్నువిధింపబడునట్లు జాగ్రతతీసికొనబడవలసియున్నది.

## అప్పీలు అధికారులు

అప్పీలు అధికారులకును, రాబడి పన్నుశాఖ వారికిని సంబంధముండ కూడదు. ఒకరి విషయమై తెలిసికొనుటకుగాను మరొకరి లెక్కలను తనిఖీ చేయుట అనుచితమని వాణిజ్య సంఘమువారు అభిప్రాయపడుచున్నారు. అప రాధము ను విధించు విషయమై ఇన్‌కంటాక్సు ఆఫీసరు ముందుగ ఇన్‌స్పెక్టింగు ఆఫీసరుగారి అనుమతిని పొందుటచే చిన్న పాహుకార్లకు కొంతవరకు మేలుకలుగగలదని వాణిజ్యసంఘమువారు అభిప్రాయపడుచున్నారు.

సామాన్యముగా పాహుకార్లు కేసులను అప్పీలుచేయు కుండునట్లు తగాదాలు పరిష్కరింపబడుట ఉచితమని వాణిజ్యసంఘమువారు అభిప్రాయపడుచున్నారు

అక్కౌంటెన్సీలో కృతార్థులైనవారినే ఇన్‌కంటాక్సు ఆఫీసర్లుగ నియమించుట ఉచితమని వాణిజ్యసంఘమువారు అభిప్రాయపడుచున్నారు. రాబడిపన్నును వాయిదాల పూర్వకముగ చెల్లించుటకు చట్టము సవరింపబడుట సమంజసమేయనియు, వాయిదాలలో పన్

## వార్తావళి


**దేశీయవార్తలు**

ఇండియాట్రస్టులో రాజ్యాంగ విషమపరిస్థితుల గూర్చి ప్రశ్నలకు, ప్రభువుల సభలో జట్లండుగారు ప్రత్యుత్తర మొసంగుచు గవర్నరు కర్తవ్యము గూర్చి స్పష్టముగ దెలిపిరి 7

మదరాసు హైకోర్టుజడ్జీలుగ న్యూసామ, హార్విలుగార్లు నియమింపబడిరి 8

బొంబాయిలో ఆర్థికమంత్రుల సభ విఫలమయినది 8

బి. యన్. ఆర్. ఖర్గపూరు పరిశ్రమ నిరశనవ్రతమునకు గడంగిరి 5

కొత్తపట్నము కేసుల విచారణ 5

**విదేశవార్తలు** 7

స్పెయినులో మూడు ముఖ్య నగరములపై ఒకే మారు బాంబులు వేయబడెను 7

**స్థానికవార్తలు:—** 8

**వ్యాయామక్రీడలు** 8

ఆంధ్రపత్రిక

1937-వ సం॥ జూలై నెల 9వ తేది

బుధవారము


# ఉభయ బాధ్యత!

మంత్రు లిచ్చిన సలహాతో గవర్నరు యేకీభవింపక పోయినయెడల మంత్రులను డిస్మిసు చేయవలెను, వారు రాజీనామాల పెట్టరని గాంధిమహాత్ముడు చెప్పుచున్నవిషయమును బహుస్వల్పముగ నీదేశీయులు భావించియుండిరి. రాజీనామా నిచ్చిననేమి, డిస్మిసు చేసిననేమి యని భేదము లేనటుల మాట్లాడుచుండిరి. ఈమధ్య గాంధిమహాత్ముడు టైమ్సు ఆఫ్ ఇండియా విలేఖరితో మాట్లాడుచు గవర్నరులు మంత్రులతో నేకీభవింపజాలనపుడు రాజీనామాల నివ్వవలసినదిగ కోరినను తనకు జాలు నని చెప్పిన మాటలును అల్పములుగ దలంపబడెను. ఆవిధముగ కోరుట పార్లమెంటుచట్టమునందుద్దేశించిన పద్ధతికి భిన్నముగ నుండు ననియు, యిప్పు డావిషయమున నొడంబడికలేకుండ వడలివేసిన బాగుండు ననియు జెట్లండుప్రభువు ప్రభువుల సభలో దీర్ఘోపన్యాసము గావించుచు నిన్న వ్యక్తముచేసియుండిరి.

మొన్న కామన్సుసభలో ప్రశ్నోత్తరములసమయమున దెల్పిన జవాబులును దీనికిని భేదము లేదు. ఇందు ఆ భావోద్దేశములు వినరింపబడినవి. ప్రభువులసభలో లాయడుగారు రాష్ట్రీయ ప్రభుత్వముల విషయమున పార్లమెంటుసభ్యులు యెంతవరకు ప్రశ్నలడుగవచ్చునని యు, ఆమంత్రివర్గములు పార్లమెంటు కోరినయంశములకు సమాధానము చెప్పనక్కరలేదా యనియు నడిగియుండిరి. దానిపై మంత్రు లెవరికి బాధ్యులో, గవర్నరు లెవరికి బాధ్యులో, యెంతవరకు యేయేవిషయముల బాధ్యతగలదో లోధియనుప్రభువు జెట్లండు ప్రభువును వివరించియుండిరి. రాష్ట్రములం దొకమంత్రి తన యధీనమం దున్న విషయముల నొకవిధముగ సంచరించినపుడు ఆవిషయమై ఆయనను ప్రశ్నించి వివరముల దెలుపవలసినదిగ కామన్సులో ప్రశ్నింపరాదను కన్వైస్సను ఉన్నటుల లోధియనుగారు చెప్పియుండిరి. ఈ విషయమునే జెట్లండుప్రభువు ప్రసంగించుచు బాధ్యత బ్రిటిషు పార్లమెంటునుండి భారతదేశమున ప్రజానియుక్తసభలకు మార్చినటుల చెప్పిరి. మంత్రులగ బాధ్యతగల విషయములందు బ్రిటిషు పార్లమెంటు కెట్టిసంబంధమును లేదని స్పష్టము చేసిరి. గవర్నరుల కీయబడిన ప్రత్యేక బాధ్యతలవిషయమునే పార్లమెంటుకును అజమాయిషీ కనుగొను అధికారమున్నటుల దెల్పిరి. ఆవిషయముల మాత్రము ప్రశ్నోత్తరములను పార్లమెంటులో జరుపవచ్చు ననిరి. గవర్నరులకు ప్రత్యేకవిచక్షణాధికారముల నొసంగినపట్టుననే వివాద మేర్పడినది. మంత్రులసలహా నిచ్చట గవర్నరులు వినవప్పుడు చేయవలసిన దేమి యనియే తేలవలసియున్నది.

"మంత్రులు సలహా నిచ్చుటయు గవర్నరు లాసలహా నంగీకరింపకుండుటయు జరిగినపుడు యేమి చేయవలెనో గవర్నరుకు విచక్షణాధికార మీయబడెను. డిస్మిసుచేయవలెననికాని, రాజీనామానీయ కోరవలెననికాని లేదు. రెండు జరగకుండవచ్చును" అని జెట్లండుగారి వాదము. గవర్నరులు తమకు ప్రత్యేక బాధ్యతగల విషయములందు మంత్రుల సలహాల నంగీకరించినందువలన నేర్పడు ఫలితములకు మంత్రులు తమబాధ్యత లేదనజాలరనియు వారివాదము. మంత్రులావిషయముల నొకసలహా యిచ్చినప్పుడు దాని నాచరించుటా, నాచరింపకపోవుటా అని ఆలోచించియే నిర్ణయమునకు వచ్చినను అందు బాధ్యత ఒక్కగవర్నరుదిమాత్రమే కాక మంత్రులదికూడ నుండు ననియు, ఉభయులును భారతమంత్రికిని పార్లమెంటుకును బ్రిటిషు నియోజకవర్గమునకును గూడ సమాధానము చెప్పవలసియుండు ననియు సాధింపబూనిరి. ఈమాటలను యింతదూరము చెప్పుటలో మంత్రులకును బాధ్యత యున్నందువలన గవర్నరులు మంత్రులసలహాల నంగీకరింపకపోయినపుడు రాజీనామా నిచ్చిపోవుటయే చట్టముయొక్క భావ మని తెలుపబూనిరేమో తెలియదు. కాని కేవలము బాధ్యతను నెత్తిపై వేసి అధికారము లేకుండ చేసిరనియే భారతజాతీయవాదులును కాంగ్రెసును చేయుచున్న ఆక్షేపణ. అధికారములేని బాధ్యతలను మంత్రులు వహించుట కిష్టము లేదు. ఆవిషయముల గవర్నరులకు ప్రత్యేకాధికారము లున్నపుడు మంత్రులు చెప్పు సలహాను స్వీకరింప నిష్టము లేనపుడు వారే మంత్రులను వెళ్లిపొమ్మనుటలో నసమంజస మేమియును లేదు. చట్టముయొక్కయుద్దేశము గవర్నరు ఆకు ప్రత్యేకాధికారము లిచ్చిన యంశము లందు మంత్రులకు బాధ్యత మాత్రమున్నదనియు అధికారము లేదనియు వివరించునపుడుమంత్రులసలహాతో నేకీభవింపకపోయినయెడల డిస్మిసు చేయుటయు, లేదా గాంధిజీ కోరినటుల రాజీనామాల నివ్వవలెనని కోరుటయు చట్టసమ్మతమే యని స్పష్టము కాగలదు. గవర్నరులు యీసారి కాంగ్రెసునాయకులను పిలిపించి యీవిషయము లన్నియును చర్చించునెడల నియ్యది తెలియకపోదు.

లోధియనుగారు ఆచరణలో డిస్మిసు చేయవలెననుటకు రాజీనామా నిచ్చుటకును భేద ముండ దని తెలియగల దని తలంచుచున్నారు. మే మటుల తలంపజాలము. కాంగ్రెసు మంత్రులు బాధ్యతను వహించినపుడు దేశమునకై కొంత సేవ చేయబూనిరి. వర్ణభేదమును పాటింపక, అల్పసంఖ్యాకవర్గములకు నష్టమేమియును కలుగకుండ దేశాభివృద్ధినే ముఖ్యముగ భావించి పనిచేసెదరు. గవర్నరులు వారిచ్చు సలహాలతో నేకీభవింపనపుడు అధికారములేని బాధ్యతను పై వేయునపుడు డిస్మిసుచేసెదరని యేల చెప్పరాదు? బ్రిటిషురాజకీయనేతలును యింకను ఆలోచించి యెడల కాంగ్రెసు కోరిన యీ యంశము నంగీకరింపక తప్పదు. ఉభయ బాధ్యత యనుచున్నారు కావుననే ప్రత్యేకాధికారముగల గవర్నరు డిస్మిస్ చేయవలెనని కోరుట. లోధియను ప్రభువు గాంధిమహాత్ముడు టైమ్సు ఆఫ్ ఇండియా విలేఖరితో మాట్లాడినయంశమునందలి ప్రధానభాగమును గైకొనిరి. కాని వారీపరతును కోరుటలో నుద్దేశమును గూడ గ్రహించియున్నయెడల బాగుండెడిది. ఉభయత్ర యిరువు యీ పద్ధేదమే యున్నయెడల దానిని ప్రభుత్వమువారు సమన్వయము చేసికొనవచ్చును జట్లండుగారి ప్రత్యుత్తరము సమన్వయ మార్గమునకు వచ్చినను యిప్పు డావిషయమున ఒడంబడికయెందు కని తేల్చివేయుచున్నారు. ఏ మాత్రమును సరిపడనపుడు డిస్మిసు చేసెదరనే చెప్పరాదా? గవర్నరులు ప్రత్యేకాధికారముల నుపయోగించుటకు ముందు యెంతయో ఆలోచించునపుడు సాధ్యమైనంతవరకు వాని నుపయోగింపకుండుమార్గమునే యనుసరింపవచ్చును. అట్లే కానలేనని అట్టి పరిస్థితిని మంత్రులును తెచ్చిపెట్ట రని చెప్పగలము. ఇపుడు బాధ్యత యంతయును ప్రభుత్వముమీదనే యున్నది. నిజముగా నీ ఆరు రాష్ట్రములందును అధికసంఖ్యాకముగ గెల్చిన కాంగ్రెసు మంత్రివర్గముల నిర్మించుట యిష్టమైనయెడల యిపు డేర్పడిన యవకాశము యుక్తమైనది. చట్టముప్రకారము పోయెదమని కాంగ్రెసు చెప్పనపుడు ఆ నాయకులు చెప్పుమాటలు చట్టమునకు విరుద్ధమని చెప్పుట విచిత్రముగ నున్నది. ప్రభుత్వమువా రిప్పటికైనను మనోనిశ్చయము జేసికొని కాంగ్రెసు కోరిన హామీల నొసంగెదరు గాక!

## పురాతనవస్తురక్షణము

భారతదేశమున గల పురాతనవస్తు ప్రదర్శనశాలలను పరీక్షించి మార్క్విస్ ఆఫ్ లిన్లిత్గో గారు ఉభయులును భారత ప్రభుత్వమున కొక నివేదికను సమర్పించిరి. ఆ నివేదికాంశములు పూర్తిగ దెలియుటలేదు. అయినను భారతప్రభుత్వము మ్యూజియముల పాలనమునెడ వహించుచున్న అశ్రద్ధను నిరసించుచు ఆ నివేదికలో వ్రాసిన వాక్యములను మా సిమావిలేఖరి తెలుపుచున్నాడు. ఆవాక్యములం దిటుల గలదు:

"త్వరలోనే యీ మ్యూజియముల పాలనాపద్ధతి మారవలయును. లేకున్న మనము చూచుచుండగనే భారతదేశ విజ్ఞానముయొక్క గొప్పదనము చేతి పనులలో నెటుల ప్రత్యక్షమైనదియు మాసిపోగలదు. ఇకముందు చరిత్రను వ్రాయువారు యూరోపునకు బోయి కొన్ని శతాబ్దముల క్రింద భారతదేశమున మంచి నేత పనులు, చెక్కడపుపనులు, కళాసమృద్ధిని జూపు వస్తువులు సిద్ధమయ్యెడివని దృష్టాంతముల జూడవలసి యుండును. భారతదేశమున అధికారులు అమూల్యములగు వస్తుజాలమును భద్రముచేసి ముందుసంతతివారు వాని గొప్పదనమును బాగా తెలుసుకొనుటకు దగిన స్థితిలో నుంచవలసియున్నది ఈపనిని ఆలసింపక వెంటనే చేయవలసియున్నది."

ఈమాటలను జూడ నేడు పురాతనవస్తురక్షణపరిశోధకశాఖ యేమాత్రమును తృప్తికరముగ పనిచేయుటలేదని స్పష్టము కాగలదు. ఆశాఖ నివేదికలును యేనంవత్సరమున కానంవత్సరము వెలువడుచున్నటుల గాన్పించదు. ఆ శాఖ యేమి చేయుచున్నదియు ప్రతికాప్రపంచము తెలుసుకొననక్కరలేదను భావముకూడ వ్యాపించియుండె నేమో తెలియదు. వారినివేదికలు మా కెప్పుడును చేరలేదు. అవి చారిత్రకపరిశోధకులకు సంబంధించినవైనను లోకమును యీశాఖ చేయుచున్నపనులను దెలుసుకొనుటకు హక్కు కలిగియున్నది. ఈమధ్య కాబోలును భారతప్రభుత్వమువారును పురాతనవస్తురక్షణశాఖ వారును పురాతనవస్తువులను చెడగొట్టకుండ భద్రముగ నుంచవలసిన యవసరమును దెల్పుచు ప్రజాసామాన్యము యొక్క సహకారమును గోరిరి. అంతమాత్రము చాలదని యీ నివేదికకర్తలు చేసినసలహాలనుబట్టి తెలియగలదు. మ్యూజియముల ఇనస్పెక్టరు జెనరలుండవలె ననియు, క్యూరేటర్లు శిక్షణము నొసంగుటకు ఉపకారవేతనముల నీయవలె ననియు, మ్యూజియముల స్థాయినంఘములను పునరుద్ధరింపవలె ననియు, ఎక్కువధనము నీశాఖకు వినియోగింపవలె ననియు, యీపనినే చూచుటకు క్యూరేటరును నియమించవలె ననియు, మ్యూజియములు విద్యాప్రయోజనముల కుపయోగపడు సంస్థలుగ నభివృద్ధికావలె ననియు, భారతదేశ మంతటను మ్యూజియము లొకపద్ధతిని అభివృద్ధియగుటకు మార్గముల పరిశోధింపవలెననియు వారు సూచించియుండిరి.

ఈవిషయముల నాలోచించుటకు వివిధరాష్ట్రముల సమాలోచకసభను భారతప్రభుత్వమువారు జరుప నుద్దేశించినటుల మా విలేఖరి తెలుపుచున్నాడు. ఇందు ప్రభుత్వపక్షముననే కాక అనధికారులుగనుండి యీపరిశోధనము చేయుచు అదియే తమవృత్తిగ నుంచుకొనిన వారి సలహాలను దీసికొనుటకు గాను వారలనుగూడ ఆసభకు ఆహ్వానింపవలసియుండు నని తెలుపగోరెదము. వారిచ్చెడి సలహాలను గైకొని కర్తవ్యమును నిర్ణయింపదగును. ఆయా రాష్ట్రములం దీపురాతనవస్తురక్షణము నందున్న లోపములు అధికారవర్గమునందున్నవారికి యీవలనుండి పరిశోధనముచేయుచు మ్యూజియములను విద్యాప్రయోజనముల కుపయోగించుకొనువారికి తెలిసినంతగ తెలియవు. అందు కనియే వారలసహాయము నపేక్షించి యేపద్ధతుల నీదేశముల మ్యూజియం ఉద్యమమును వృద్ధిచేసి దానిలాభముల నందరును బడయవచ్చునో వారితో ఆలోచింపవలయు నని తెలుపుచున్నాము.

## గుంటూరు పట్టణమునకు క్రొత్త నీటిసప్లయి స్కీము

### రూ 14½ లక్షల అంచనా

కొండా వెంకటప్పయ్య పంతులుగారు

శ్రీయుత కొండా వెంకటప్పయ్యగారిట్లు వ్రాయుచున్నారు:— గుంటూరు పట్టణమునకు సమృద్ధిగా కొళాయి నీటిసప్లయి చేయుటకు వేరొక పెద్ద జలాశయమును ఏర్పాటుచేయవలెనని గత 10 సంవత్సరములనుండి ఆలోచనలు ప్రయత్నములు జరుగుచున్నవి. ప్రస్తుతము యీపట్టమునకు నీటికొళాయిలు గలవుగాని యీ కొళాయిలు వీథులలో మాత్రమే అమర్చబడియున్నవి. ఇండ్లలోనికి లేవు. వీథులలోని కొళాయిలైనను ఏకొలదిగంటలకాలమో నీటినిసప్లయి చేయును. బంగలాయపాలెం నుండి యీ నీరు సప్లయి యగుచున్నది. ఈ నీటి సప్లయి చాలా హీనముగా స్వల్పముగా నున్నది. ఈబెంగలాయపాలెము జలాశయములను వృద్ధిచేయుటకు చాలా ఎక్కువ ద్రవ్యము ఇరివరలో వెచ్చింప బడెను గాని ప్రయోజనము లేకపోయెను.

అందువల్ల ఇంతకంటె ఎక్కువనీటిని సమృద్ధిగా సప్లయిచేయుటకు తగిన జలాధార మెక్కడ సమీపమలో లభించునాయని పరిశోధనలు జరుపబడెను. మొట్టమొదట సీతానగరమువద్ద కృష్ణానది పడకలో సమృద్ధిగా జలలభించునేమో పరీక్షించిరి. కాని అచటి నీటియూట తగిలినంత వరివిగా లేదనియు లోపలి మట్టిపొరం బాగా లేదనియు కనుగొనబడెను.

కృష్ణానది యొక్కపుడు ఉండవల్లికొండలు తాడేపల్లి కొండలుమధ్యగా ప్రవహించియుండె ననియు, అది ప్రాతిఏటిపడికయని యు భావింపబడుచున్నది. ఆ ప్రాంతములోని పొలములకు జలాధారములైన బావులు కలవు. వానినిబట్టి అచట నీరు సమృద్ధిగా లభింపవచ్చునని యూహించి బోరింగుగొట్టములను దింపిరి. కాని ఆ పరీక్షవల్ల తృప్తికరమైన నీటిసప్లయి కన్పించలేదు. పరీక్షార్థముగా ఒక పెద్ద బావిని అచట త్రవ్వించి ఎంత నీరు దానివల్ల సప్లయికాగలదో పరీక్షించి చూచిరి. అప్పటికిని నీటి సప్లయి సమృద్ధిగా లేక్క తేలలేదు.

అటుసిమ్మట ఆప్రాతఏటిపడకలోనే తూర్పుదిశగా బకింగుహాంకాల్వకును యం. యస్. యం. రైల్వేకును మధ్య నొక ప్రదేశమును పరీక్షింపగోరిరి. అచటనున్న పొలము బావులనుబట్టి నీరు సమృద్ధిగా కోరినంత లభించునని యూహించిరి. బోరింగుగొట్టములను దింపిరి. అచట బోరింగుగొట్టములను దింపిచూడగా 35 అడుగులలోతువరకు ఇసుకపొర కన్పించుచునే యుండెను. ఇచటనుసమృద్ధిగా నీరులభించునని యూహించిరి. అందువల్ల యిచటనే పెద్దబావులను తీసి క్రొత్తజలాధారమును ఏర్పాటుచేసి ఇచటినుండి గుంటూరు పట్టణమునకు నీటిని సప్లయిచేయుట కొక స్కీముతయారుచేసి యున్నారు. ఇచట బోరింగుగొట్టములను దింపి చూచినే గాని, ఇచట కూడ పరీక్షార్థముగా ఒకబావిని నిర్మించి నీటి యూటను పరీక్షించి చూడలేదు. ఈపరీక్షకూడ చేయకనిరమించుట వారి పరిశోధనలయం దొక పెద్దలోపమైయున్నది. కాబట్టి పూర్తిగా పరిశోధనచేయక తొందరపడి లెక్కలమీద పెక్కులక్షల ద్రవ్యమును ఇచట వినియోగించుట చాలా ఆవాలోచితమైన పని-అది ఆమోదింప దగినది కాదు.

1931 సంలోని జనాభా లెక్కలను బట్టి గుంటూరుపట్టణమందు 65 వేల జనసంఖ్య కలదు. అనగా 1921 సం॥ నుండి 1931 సం॥ నకు పట్టణములోని జనసంఖ్య 17 వేలు హెచ్చెను. ఆ రేటు చొప్పున 1931 సం॥ నుండి 1937 సం॥నకు మరికొంత జనసంఖ్య వృద్ధియై ప్రస్తుతము 75 వేలు జనసంఖ్య యుండగలదు.

ఈపట్టణము పెద్ద వ్యాపారరంగము ఇంకను జనసంఖ్య వృద్ధిపొందుచునే యుండగలదు. ప్రస్తుతము యీపట్టణమునకు కొళాయి నీటిసప్లయి జేయుచున్న బెంగలాయపాలెం జలాశయములోని నీరు 15 వేల మంది జనులకు మాత్రమే సరిపడిన నీటిని సప్లయిచేయగలదైయున్నది. మనిషి 1 కి 15 గాలనుల చొప్పున లెక్కకట్టిన యెడల 15 వేల మందికే బెంగలాయపాలెం జలాశయము నీటిని సప్లయిజేయును. ఇప్పుడు క్రొత్తగా తల పెట్టిన జలాశయములవల్ల 75 వేల మందికి సరిపడిన నీరు సప్లయి కాగలదు. కాబట్టి బెంగలాయపాలెం స్కీములవల్లను, క్రొత్తస్కీములవల్లను మొత్తముమీద 85 వేల మంది జనులకు సరిపడిన నీరు సప్లయికాగలదు. అనగా ప్రస్తుతము యీ పట్టణమందున్న జనాభాకంటె మరొక 10 వేలమందికి సరిపడిన హెచ్చునీరు సప్లయి కాగలదు. ఇంకొక 6 సం॥లకు ఆపదివేల జనసంఖ్యకూడ భర్తీకాగలదు. అటుపిమ్మట ఇంకను పట్టణములోని జనాభా హెచ్చినయెడల ఇంకను ఎక్కువనీటిని సప్లయిచేయుటకు యీ జలాధారకమును వృద్ధిచేయుటకు మరికొన్ని క్రొత్త ప్రయత్నములను కొలది సంవత్సరములలోనే చేయవలసిన గతి పట్టును, ఈ పట్టణములో ఫ్యాక్టరీలు వృద్ధిపొందుచున్నవి. యిరుసుపొరుసు గ్రామములనుండి కూలిజనులువచ్చి యిచట చేరుచున్నారు. ఇచట హైస్కూళ్ళు కాలేజీలు ఆస్పత్రులు కలవు. చాలమంది జనులను ఇవి ఆకర్షించుచున్నవి. ఇంకొక 30 సం॥లో యీ పట్టణము యొక్క జనాభా ఒకలక్ష యాభైవేలవరకు వృద్ధికాగలదు, కనుక యీ జలాశయములను ప్రతి 5 సం॥ల కొకమారుగాని ప్రతి 10 సం॥ల కొకమారుగాని జనసంఖ్యారపరములనుబట్టి వృద్ధిచేయు పూనుకొనుచుండుట నిరర్థకవ్యయముగా నుండును. బావుల జలాధారమును నమ్ముకొని యింత ప్రయత్నము చేయుట వ్యర్థకార్యమేయగును.

బెజవాడకు నీటిసప్లయిచేయుటకై కృష్ణానదిలోనే బావులను తీసికి, అచటిబావుల నీటియూట అపారముగా నున్నది. కాని యిప్పుడు గుంటూరు నీటిసప్లయి కొరకు తలపెట్టిన బావుల నీటిసప్లయి సమృద్ధియైన జలాధారము కలదికాదు. ప్రాతఏటి పడకలోని బావులివి.

ఈక్రొత్తస్కీమునకు 14½ లక్షలు ఖర్చు అగునని అంచనా వేయబడెను కొలదికాలములోనికి దీనివృద్ధిచేయుటకును పెంపుచేయుటకును మరికొన్ని లక్షలు ఖర్చుకావలసియుండును. తరుగా యీవిధంగా ఖర్చుపెట్టవలసియుండును. ఇది మ్యునిసిపాలిటీకి భరింపరాని వ్యయముగా నుండును.

ఈబావులను త్రవ్వించెడి స్కీముగాక, మరొక గత్యంతరము కలదు. ఈరెండరపద్ధతికూడ మంతిదనియే ప్రారంభపరిశోధకులు నూదించియుండిరి. బావుల నీటి విషయమై పరిశోధనచేయవలసినదని మ్యునిసిపలు కవున్సిలువారు కోరినందువల్లనే ప్రారంభదశలో అట్టి పరిశోధనలు జరిగెను. కృష్ణా కెనాలునుండి నీటినితీసికొని పెద్దజలాశయములయందు నిల్వచేసి యుంచి గుంటూరుకు సప్లయిచేయుట మంచిపద్ధతియని సూచించిరేగాని దానివిషయమై పట్టుదలగా ఆలోచింపలేదు.

జాగర్లమూడి వద్దను చెరువులు వద్దను పెద్ద పంపింగు యింజనులను ఏర్పాటుచేసి కాల్వనీటిని నిల్వచేయువిషయమై అంచనాలెక్కలన్నియు తయారుచేయబడెను. కృష్ణానది సంవత్సరమంతయును జలసమృద్ధిగలది. కనుక ఆ నీటిసప్లయిని నమ్ముకొని ఏర్పాటు చేసినయెడల గుంటూరు పట్టణములో జనాభా యెంతయెక్కువగా ఉత్తరోత్తరవృద్ధియైనను కావలసినంతనీరు జనులకుసప్లయిచేయుటకు అవకాశముండును. వేసంగిలో కాల్వలుమూయబడినప్పుడుమాత్రము నీరులభింపదని ఆక్షేపింపవచ్చును.

వేసంగిలో నీటిని నిల్వచేసియుంచుటకై పెద్ద జలాశయములను నిర్మింపవచ్చును. కాకినాడ, ఏలూరు, మచిలీపట్నములకు యీ రీతిగా కాల్వనీటినే చెరువులలో నిల్వచేసి సప్లయి చేయుచున్నారు. కాల్వనీటిని నిల్వచేయు పద్ధతి విశేషవ్యయభరితమైనది కాదు. జాగర్లమూడి కాల్వస్కీమునకు 17 లక్షలును చెర్లోలు స్కీమునకు 12 లక్షలును ఖర్చు అగునని అంచనా వేయబడెను. బావులనీటి సప్లయి స్కీమునకుమాత్రము అంచనా వేయగా విలక్షలు లెక్కతేలెను. కాని యిటీవల వస్తుసామగ్రుల వెలలు తగ్గినందున 20 లక్షలు అక్కరలేదనియు 14½ లక్షలు చాలుననియు మదింపు మొత్తము తగ్గింపబడెను. ఆవిధముగా కాల్వనీటి స్కీముల మదింపులుకూడ తగ్గగలవు.

కాల్వనీటి స్కీమునకు యంత్రములు పనిచేయుటకై నిత్యమైమిత్తికవ్యయము సాలీనా 35 వేలుగా లెక్కతేలును. క్రొత్తగా ఇంజనులను నడిపించేయెడల అంత ఖర్చుఅగును. కాని, బెజవాడలో విద్యుదుత్పత్తి యంత్రప్రతిష్ఠాపన జరుగుచున్నది. అచటి విద్యుచ్ఛక్తిని స్వీకరించి యిచటి పంపింగుయింజనులను పనిచేయించేయెడల సాలీనానిత్యకృత్యవ్యయము ఇంకను తగ్గగలదు.

నీటిబావులస్కీములవల్ల ఏర్పాటు అయ్యెడి యింజనులకును, బెంగలాయపాలెపు నీటిసప్లయి యంత్రములకును అయ్యెడి మొత్తపు నిత్యకృత్యవ్యయముకంటె కాల్వనీటిసప్లయి స్కీముయొక్క నిత్యకృత్యవ్యయమే చాలతక్కువగా నుండగలదు. కాల్వనీటిస్కీమును సంకల్పించినయెడల బెంగలాయపాలెం వాటరువర్క్సును ఎత్తివేయవచ్చును. కనుక ఆ ఖర్చు లేకుండాపోవును. గుంటూరుపనిచేయవలోనున్న ఉప్పలపాడు వద్దనున్న పెరకకాల్వలోని నీటిని తీసికొన్నయెడల, కాల్వనీటిసప్లయి స్కీమునకయ్యెడి నిత్యకృత్యవ్యయమింకను తగ్గగలదు.

నీటిబావులను ఏర్పాటు చేసేయెడల, అవి గుంటూరుకు 17 మైళ్లదూరములో నుండును. జాగర్లమూడికాల్వనీటిని సప్లయి చేసేయెడల అది 12 మైళ్లదూరమున నుండును. చెర్లోలు వద్దనున్న కాల్వనీటిని గ్రహించేయెడల అది గుంటూరుకు 10 మైళ్లదూరములోనే యుండును. ఉప్పలపాడువద్ద కాల్వనీటిని గ్రహించేయెడల అది గుంటూరుకు 8½ మైళ్ల దూరములోనే యున్నది

కాబట్టి నిరంతరజలసమృద్ధిగల కృష్ణాకెనాలు నీటిసప్లయిని ఆధారముగా గైకొనక, అనిశ్చయమైన అల్పజలాధారమగు బావుల నీటిని నమ్ముకొని యింత ద్రవ్యమును చేయుట వృథావ్యయమగును. గుంటూరు పౌరులకు కీడు చేసినట్లగును కనుక యీ నీటి బావుల స్కీమును విరమించుటయే ఉత్తమము ఈ స్కీమును సాగించుటకు కావలసిన భూములను ప్రదేశములను సంపాదించుటకై గవర్నమెంటు వారు రూ. 43,000 లను కాంక్షను చేయుటకు సిద్ధముగా నున్నారని తెలియుచున్నది ఈ పైకమును ఖర్చు పెట్టుటకు పూర్వము యీ స్కీమును గూర్చి పునరాలోచన చేయవలసియున్నది. కాల్వనీటి సప్లయి స్కీమును ఈ పక్రమించు విషయమై ఆలోచింపవలసియున్నది.

ప్రస్తుతము గుంటూరు మ్యునిసిపలు పరిపాలనాధికారమును గవర్నమెంటువారే వహించియున్నారు కనుక యీ క్రొత్త స్కీముయొక్క ప్రయోజనమునకు గవర్నమెంటువారే బాధ్యులగుదురు. పౌరులుకూడా తమ యభిప్రాయమును గవర్నమెంటువారికి వెల్లడించవలసియున్నారు. తమకొరకై ఏర్పాటుచేయబడు క్రొత్త నీటిసప్లయి ఏర్పాటు తమకు అక్కరకు రాగలదై లాభకరముగా నుండునట్లుగమనించి చూడవలెను. అట్టి జవాబుదారీ గుంటూరు పౌరులకు కూడ కలదు.

## రాజుగారి జన్మదినోత్సవము

తిరువనంతపురము, జూలై 9:—

రాజుగారి జన్మదినోత్సవము నేడు తిరువాన్కూరు సంస్థానమునం దంతటను అతి వైభవముగా జరిగెను నేడు సంస్థానమునం దతితటసెలవు దినము. మామూలు ప్రకారము ఫిరంగులను ప్రేల్చిరి పల్లికు భవనములపై జండాలను ఎగుర వేసిరి. క్రైస్తవ, హిందూ, మహమ్మదీయ దేవాలయములందు ప్రత్యేక ప్రార్థనలు సలిపిరి. అన్నదానము చేసిరి.

* * * *

### రాంచి

రాంచి, జూలై 9:—

నేటి ఉదయము పెరేడు జరిగినది. గవర్నరు దంపతులు హాజరైరి. అధికార ప్రముఖులే కాకుండా చాల మంది అధికార ప్రముఖులు విచ్చేసిరి. పైనికులు సాగిపోవుచు గవర్నరుకు వందన మాచరించిరి. 31 ఫిరంగులను ప్రేల్చిరి.

(అ. ప్రె.)

## సిమ్లాలో వర్షము

సిమ్లా, జూలై 8:—

మూడుదినములు 88 డిగ్రీలు ఉష్ణముండెను. దురూరము వీచుచుండెను. నేటి సాయంకాలము పిడుగులతోకూడిన వర్షము కురిసెను. గాలివేగము విపరీతముగా ఉండెను. రిక్షాబండ్లప్రయాణము దుర్లభమైనది. పెక్కుసార్లు విద్యుచ్ఛక్తి దీపములు చలారిపోయెను. వర్షము ఫలితముగా చల్లబడెను.

(అ. ప్రె.)

## నూతన ప్రభువులు

లండను, జూలై 8:—

కొత్తగ ప్రభుబిరుదము పొందిన బాల్డ్విను గారు కాల్వెడేలు వైకొంటు జ్యూడ్లీ అరలులను పేర్లను వైకొనుటకు తీర్మానించుకొనిరి. పబ్లిక్ వర్క్సు సామాన్యులు గారు లార్డు సామాన్యులు ఆఫ్ మవుంటు కార్మిలు మరియు రమును వైకొన తీర్మానించుకొనిరి.

# బర్త్రర్ఖా, రాజీనామా?

## "ఇప్పుడావిషయమున ఒడంబడికవద్దు"

## ప్రభువులసభలో జెట్లండు ప్రభువు ప్రకటన

లోథియను ప్రభువు శాసనసభలను త్వరలో సమావేశపరుపగోరుట

బ్రిటిషు పార్లమెంటు, నియోజకవర్గము, భారత మంత్రిమండల గవర్నరు, మంత్రుల బాధ్యత

పార్లమెంటులో మంత్రుల చర్యనుగూర్చి యెంతవరకు ప్రశ్నింపవచ్చు

మంత్రుల యధీనమునం దున్నయంశముల ప్రశ్నింపరాదనుట

లాయిడుగారి ప్రశ్నలకు సమాధానము

లండన్, జూన్ 8:—

ప్రభువులసభయందు భారతదేశమువిషయమై జరిగిన చర్చలో నుపన్యసించుచు గవర్నరుల ప్రత్యేకబాధ్యతలకు సంబంధించిన విషయములలో మంత్రులకును గవర్నరులకును తీవ్రవిభేదము లుదయించుచో గవర్నరులు మంత్రులను బర్తర్ఫు చేయవలెను లేదా మంత్రులు రాజీనామా నివ్వవలెనని కోరవలెను.- అని గాంధిగారనినట్లు తా నర్థము చేసికొనెనని జెట్లండుప్రభువు చెప్పెను. అట్టి స్థితులలో మంత్రులు రాజీనామా నిచ్చునట్లు గవర్నరులు తప్పక కోరవలెనని నిర్ణయించుట వివేకమార్గమును కాదు, పార్లమెంటు ఉద్దేశములకు అనుగుణమును గాదు. అని జెట్లండుప్రభువు చెప్పెను.

### లాయడ్‌గారిప్రశ్న

భారతదేశము నందలి రాష్ట్రీయ ప్రభుత్వములకు సంబంధించిన విషయములను గూర్చి పార్లమెంటుసభ్యుల కికముందు ప్రశ్నోత్తరముల ద్వారా సంగతు లెలుప ప్రభుత్వమువారు నిరాకరింప దలచుచున్నారని లాయడ్ ప్రభువడిగెను. ప్రభుత్వమువారట్లు నిరాకరింపదలచుచున్నచో నిరాకరణమునకుగల కారణము లేవియని ఆయనయడిగెను. లక్నోసాంఘిక కలహము విషయమై ప్రశ్నవేయగా పదరువిషయము రాష్ట్రీయమంత్రివర్గమునకు సంబంధించినది గనుక ప్రశ్నకు ప్రత్యుత్తర మొసంగవీలులేదని తెలపబడియుండెను. ఇట్లు ప్రత్యుత్తర మొసంగినందువలన చాలఆశ్చర్యమును, కొంతఆదుర్దాయు కలిగెనని లాయడ్ ప్రభువు చెప్పుచు భారతదేశమున కసంబంధించిన యేవిషయమునందైనను ప్రశ్నలు వేయుటకు పార్లమెంటుసభ్యులకు అధికారము కలదని చెప్పెను.

### లోథియన్ ప్రభువు

పార్లమెంటు బాధ్యత యొక్కడ ప్రారంభమయ్యెను, ఎక్కడ అంత మొందెను అనునది ప్రస్తుతము విచారణీయాంశమని లోథియన్ ప్రభువు చెప్పెను. భారతదేశములో జరుగుచున్న వ్యవహారముల విషయమై పార్లమెంటు సభ్యులు ప్రశ్నలువేయుహక్కుకలదు. అందుకు సందేహము లేదు. కాని పార్లమెంటు సభలో అందున ముఖ్యముగా కామన్సుసభలో క్రొత్తగా నొక సాంప్రదాయము ప్రారంభమగుచున్నది. అదియేదన, ప్రభుత్వ పరిపాలనా బాధ్యత గాని, లేక పరిపాలనా బాధ్యతలలో కొంత భాగముగాని పార్లమెంటు శాసనము ద్వారా రాష్ట్రీయ శాసనసభల పరము చేయబడినప్పుడైన, రాష్ట్రీయ ప్రభుత్వము వారి పనులకు ఇండియా మంత్రి బాధ్యుడను కారణము నాధారము చేసికొని ప్రశ్నలకుగారాదు. బాధ్యులగు మంత్రులు మంత్రిపదవుల నంగీకరించిన సందర్భములలో ఇండియా ప్రభుత్వ శాసనము ద్వారాను, ఇన్‌స్ట్రుమెంటు ఆఫ్ ఇన్‌స్ట్రక్షనుద్వారాను రాష్ట్రీయ మంత్రుల కొసంగబడిన లా, ఆర్డరు నిర్వహణ బాధ్యత ముఖ్యముగా రాష్ట్రీయ మంత్రుల దేయని జెట్లండు ప్రభువు స్పష్టము చేయవలెనని లోథియన్ ప్రభువు చెప్పెను.

### కాంగ్రెసువారు మంత్రిపదవులను నిరాకరించుట

ఆరు రాష్ట్రములలో కాంగ్రెసు మెజారిటీలు మంత్రిత్వములను నిరాకరించిన విషయమై ప్రస్తావించుచు, ఇండియా ప్రభుత్వ శాసనము విషయమై బహిరంగముగా జరిగిన చర్చలవలనను, ముఖ్యముగా మే 6వ తారీఖున జెట్లండు ప్రభువు చేసిన ఉత్తమ ప్రకటనయు, సంశయములన్నిటిని బాపెనని లోథియన్ ప్రభువు చెప్పెను. శాసనముక్రింద నేర్పరుపబడిన బాధ్యత లేవో రాష్ట్రీయ స్వపరిపాలనమున నేమో వాని వలన భారతదేశములో నన్నిపక్షముల వారికిని బాగుగా తెలిసెనని ఆయన చెప్పెను. ప్రభువుల సభలోను యితరత్రగూడ స్పష్టముగా ప్రకటనలు చేయబడియుండెను. కనుక త్వరలో గవర్నరులు శాసనసభలను సమావేశపరుప వీలుకలుగుననియు, మెజారిటీ పార్టీవారు అట్టి కింద తమకుగలహక్కులనుపరించి మంత్రిపదవుల నంగీకరింపవీలు కల్పింపబడుననియు లోథియను ప్రభువు ఆశించెను. సమస్యపంతృప్తికరముగా పరిష్కారమగుటకడియే ఉత్తమపద్ధతియని ఆయనచెప్పెను

మంత్రిపదవులను స్వీకరించుటనుగూర్చి యిటీవల గాంధిమహాత్ముడు గావించిన ప్రకటనలోని ఈక్రింది భాగములను లోథియను ప్రభువు ఉల్లేఖించెను:—

"కాంగ్రెసువారు మంత్రిపదవులను స్వీకరింపవలెనని నేనుమనఃపూర్వకముగా కోరుచున్నాను. కాని గవర్నరులు కాంగ్రెసువారికి సంతృప్తిని కలిగించినసేగాని యదికొనసాగదు. గవర్నరులకును కాంగ్రెసుమంత్రులకును తీవ్రమగు విభేదము కలగుచో గవర్నరు మంత్రులను బర్తర్ఫుచేయవలెనని కాంగ్రెసువారు కోరినకోర్కె సమాధానమనకు ఆటంకముగా నున్నది. కాని యిట్టి విభేదములు కలిగినప్పుడు గవర్నరు మంత్రులను రాజీనామా నియ్యవలెనని కోరుటకు ఒడంబడుచో నేను సంతృప్తి జెందెదను."

ఈ మాటలపై వ్యాఖ్యానము చేయుచు ఈ మాటలకు పరిధైన అర్థమేమో చర్చింపబడదగియున్నది ఏనను, యిరుపక్షములవారికిని భేదము చాల కొద్ది యనియు, యిరుపక్షములవారును వివేకము క్షితిభావము గనుపరుచుచో నీ విభేదము తొలగింపరానిది కానట్లు కనబడుచున్నది.

### ఆచరణలో భేదములేదు

బాధ్యతాయుత ప్రభుత్వమునందు, ఆచరణలో బర్తర్ఫు చేయుటకును, రాజీనామాకును భేదము లేదు. జెట్లండు ప్రభు విడివరకు గావించియుండిన ప్రకటలోని ముఖ్య విషయములను లోథియను ప్రభువు ఉల్లేఖించి, మంత్రులకును గవర్నరులకును విభేదముకలిగి, ఈవిభేదములను తొలగించుటకు చర్చలును, రాజీలును విఫలమైనప్పుడే మికావలెనని లోథియన్ ప్రభు వడిగెను. ఇట్టి అభిప్రాయభేదమునకు కారణభూతమగు సలహా నొసగినందుకు బాధ్యత మంత్రిపై నుండును. నిరాకరించినందుకు బాధ్యత గవర్నరుపై నుండును. మంత్రి సలహాను యెందుకు నిరాకరించెనో ఇండియామంత్రికిని, పార్లమెంటుకును, ఆంగ్లదేశమునందలి వోటర్లకును తెలుపవలసిన బాధ్యత గవర్నరుపై గలదు.

### ఇప్పుడు ఒడంబడికవద్దు

గవర్నరు విధులను ఆమాటలలో పార్లమెంటు యెందుకు నిర్ణయించెను అని జెట్లెంటు ప్రశ్నించుకొని తానే స్వయముగా దానికి ప్రత్యుత్తర మొసంగబూనెను. రాజీకలుగ వీలులేనంత తీవ్ర విభేదము గవర్నరుకును, మంత్రులకును కలిగినను గవర్నరు ఆమంత్రులనే యుంచుకొని వారికార్యక్రమ మునందలి యితరభాగమును అనుమతించుటకును, లేదా గవర్నరుతో భేదము కలిగినను మంత్రులు ఉద్యోగములో నుండుటకును వీలగునట్లు శాసనము వ్రాయబడినది. ఎప్పుడు బట్టినప్పుడు గవర్నరు మంత్రులను బర్తర్ఫు చేయవచ్చును, అట్టులే రాజీనామా నిచ్చుటకును మంత్రులకు అధికారము కలదు. ఈ విషయమును తగాదా వచ్చినప్పుడు గవర్నరులకును, మంత్రులకును వదిలుట ఉత్తమము. అప్పుడు స్థితిగతులు బాగుగా తెలియును. తామే పద్ధతి నవలంబింప వలెనో గవర్నరులు మంత్రులు నిర్ణయించు కొందురు. తీవ్రభేదాభిప్రాయము దయించినప్పుడు గవర్నరు మంత్రులను బర్తర్ఫుచేయునని యిప్పుడు ఒప్పుకొనుట కంటె ఈ విషయమును నిర్ణయింప ఖండి వదలుట ఉత్తమమని తన యభిప్రాయము.

రాష్ట్రములలో సాధారణ పరిపాలనమును గూర్చి మంత్రులను సంగతు లడుగుట రాజ్యాంగ విధానము ననుసరించి వీలుగేదనియు, లాయిడ్ ప్రభువు ఈ విషయమును గ్రహించుగాక యనియు జెట్లెండుప్రభువు కోరెను. గవర్నరుల ప్రత్యేక బాధ్యతలకు సంబంధించిన విషయములలో మాత్రము తనకు అడుగు అధికారము కలదనియు, ప్రశ్నలకు ప్రత్యుత్తరము లొసంగెదననియు చెప్పుచు జెట్లెండుప్రభువు ఉపన్యాసము ముగించెను.

### రాంకిలరుగారు

రాజ్యాంగవిధానము భగ్నమగుటకు సంబంధించిన 93 సెక్షను విషయమై రాంకిలరుగారు ప్రస్తావించుచు 52 సెక్షను యొంతమాత్రమును వర్తింపని స్థితిగకులకే అది యుద్దేశింపబడెనని చెప్పెను. అత్యంత విషమ స్థితి యేర్పడినప్పుడు గవర్నరు పారగ్రాఫు యొందుకు అమలు చేయబడ లేదని పార్లమెంటులో నడుపుట క్రమమే యని తా నూహించుచున్నట్లు ఆయన చెప్పెను. జెట్లెంటు ప్రభువు ప్రత్యుత్తర మొసంగుచు గవర్నరుల ప్రత్యేక బాధ్యతలకు సంబంధించిన 61 సెక్షను ననుసరించి ప్రశ్నలు వేయబడినప్పుడే తాను ప్రత్యుత్తరము లిత్తునని చెప్పుట తన ఉద్దేశ్యము కాదనెను. గవర్నరులు గాని గవర్నరు జనరలు గాని పార్లమెంటుకు బాధ్యత వహించిన అన్ని విషయములందును ప్రశ్నలకు ప్రత్యుత్తరము లొసంగబడును. గవర్నరులుగాని గవర్నరు జనరలు గాని తమ ఇష్టానుసారము (ఇండివిడ్యుయల్ జడ్జిమెంటు డిస్‌క్రిషను) ప్రవర్తించు విషయము లన్నిటిలోను వారు పార్లమెంటుకు బాధ్యులై యుండరు.

విషయమింతటితో ఆపు చేయబడెను.

(రూటర్)

## ప్రతిష్టంభన అంత మొందవలెను

### నర్ సప్రూగారి ప్రకటన

లండను, జూన్ 8.—

రూటరు ప్రతినిధి సందర్శింప భారతదేశమున ప్రతిష్టంభనమంత మొందవలయునని అభిప్రాయము తెలుపుచు సర్ తేజ్ బహదరు సప్రూగారి క్రింది ప్రకటన నొసగిరి:—

భారతదేశము నందేర్పడిన ప్రతిష్టంభన మంత మొందవలయుననియు త్వరలోనే కాంగ్రెసువారు ఉద్యోగములందు ప్రవేశించి పనిచేయ వలయుననియు కోరుచున్నాను. మంత్రులు తమంతటతామే రాజీనామా ఇచ్చుట, లేక గవర్నరులు మంత్రులను డిస్మిస్సు చేయుట, లేక మంత్రులు రాజీనామాలను కోరుట మూడింటికిని ఎక్కువ భేదము లేదనియే నా అభిప్రాయము. ఈ మూడు పద్ధతుల పర్యవసానము ఒకటే విధముగ నుండును.

మంత్రులు తమ బాధ్యతలను నిర్వహించు సందర్భమున చీటికిమాటికి జోక్యము కలుగజేసికొనవలయునను ఉద్దేశము గవర్నరులకెంత మాత్రము లేదని ప్రభుత్వమువారు త్వరలోనే ఒక ప్రకటన గావించుట భావ్యము. ఈవిషయమై ఉభయపక్షములు అంగీకరింపగల సూత్రమును తయారు చేయుట కష్టమైనను పరస్పర సంప్రదింపులవల్ల ఈ ప్రతిష్టంభనను అంతమొందింపవచ్చునని యే నా అభిప్రాయము. ప్రొఫెసరు కీతుగారు గావించిన వ్యాఖ్యానమును న్యాయవాది యైన రాజకీయవేత్త ఎవ్వరు ఇంతవరకు ఆమోదించియుండలేదు. వారి వ్యాఖ్యానము నాకు నచ్చలేదు."

## హామీల అవసరం

## లండనులో పార్లమెంటు సభ్యుల సభలో అఖిలచంద్ర దత్తుగారు రుపన్యసించుట

లండను, జూన్ 8:—

పార్లమెంటు కామన్సుసభ సభ్యులలో కొందరు కొన్ని యేండ్లక్రితము లేబరు కామను వెల్తు గ్రూపు అనునొక సంఘము నేర్పరచిరి. ఈసంఘమువారు సామ్రాజ్యమునకు సంబంధించిన అన్ని విషయములను గూర్చియును చర్చించుచుందురు. నిన్నరాత్రి వీరు భారతలెజిస్లేటివు అసెంబ్లీ ఉపాధ్యక్షుడగు అఖిలచంద్రదత్తుగారి గౌరవార్థము విందు చేసిరి. ఆవిందులో కాంగ్రెసువారు వాగ్దానములను కోరుట సహేతుకమే యని సమర్థించుచు నుపన్యసించిరి. "కాంగ్రెసువారు కోరిన రీతిని గవర్నరులు వెంటనే వాగ్దానముల నియ్యనిచో రెండుదేశములకునుగూడ చాల అనర్థకము కలుగుట నిశ్చయము. ఇండియాదేశమునందలి ప్రజలలో పెక్కికోట్ల మందికి కాంగ్రెసుపైని సుస్థిరమగు విశ్వాసము కలదు. వారు కాంగ్రెసు కొరకు తమ ప్రాణముల నర్పించుటకుగూడ స్థిరముగా నున్నారు. ఇప్పటివరకును కాంగ్రెసువారే సమాధానపద్ధతుల నన్నింటిని సూచించుచున్నారు. దొరతనమువారు తమప్రతిమ కొంకబిర్రుగానేయున్నారు. అని దత్తాగారు నుడివిరి.

అనేకమంది అడిగిన ప్రశ్నలకు దత్తాగారు సంతృప్తికరముగా ప్రత్యుత్తరముల నిచ్చిరి.

"మాకు భారతీయులపట్ల సానుభూతి కలదు. వారు స్వరాజ్యమునకోరుటపట్లగూడ మాకుసానుభూతికలదు. అని సభ ముగియ నున్నపుడు పార్లమెంటు సభ్యులు దత్తాగారికి వాగ్దానము చేసిరి.

(రాయిటరు - యు. ప్రె.)

లండను, జూన్ 8:—

రాజుగారు తన జన్మదినోత్సవము సందర్భమున గ్రేటెస్టరు ప్రభ్విక్షి కెంటుప్రభ్విక్షి క్రాసు ఆఫ్ ఇండియ ఇంపీరియలు ఆర్డరు సత్యత్వపు గౌరవముల నొసగిరి.

# ఇటలీ జర్మని ప్రభుత్వములను తృప్తిపరచుట

## విదేశ యుద్ధనావల సంరక్షణము - తాటస్థ్యసంఘము వారి పూచీ

## తిరుగుబాటుదారులు స్పెయినునగరములపై బాంబులను వేయుట

మాడ్రిడునగరముపై 1½ గంటకాలము బాంబులు వేయబడుట

### తాటస్థ్యసంఘమువారి పూచీ

స్పెయిను సముద్ర ప్రాంతములందు కాపలాకాయుచున్న విదేశయుద్ధనావల సంరక్షణ విషయమై పూచీ ఇచ్చి ఇటలీ జర్మని ప్రభుత్వములను తృప్తిపరచు విషయమై అంతర్జాతీయ తాటస్థ్య సంఘమువారు ఆలోచనలు జరుపుచున్నారు. ఈవిషయమై ముఖ్యాంశములం దెవ్వరికిని భేదాభిప్రాయములు లేవు. కాని కాపలాకాయు విదేశయుద్ధనావలకు అపాయ మేర్పడిన ప్రతిక్రియాలోచనలను జరుపు విషయమున కొంత భేదాభిప్రాయమున్నది. భిన్నాభిప్రాయములను సమన్వయ మొనర్చుచు చిత్తుతీర్మానమును తయారు చేయుటకు తాటస్థ్య సంఘ సభ్యులు ఆలోచనలు సలుపుచున్నారు. స్పెయిను సముద్ర ప్రాంత్యములంగల తటస్థప్రదేశముల విస్తీర్ణమును అధికము చేయవలెననియు స్పెయినునందలి రెండుపక్షముల వారు ఇందులకు అంగీకరింప వలయునను సూచన విషయమై ఎట్టి భేదాభిప్రాయము లేదు. త్వరలోనే చిత్తుతీర్మానము తయారు చేయబడుననియు స్పెయినులో రెండు పక్షములవారు ఈ తీర్మానమును అంగీకరించిన అంతర్జాతీయ తాటస్థ్య సంఘమున ఈ తీర్మానముపై చర్చ జరుగుననియు తెలియుచున్నది.

### కాపలా విధానము-స్పెయిను రాయబారి ఆక్షేపణ

లండను, జూన్ 8:—

నేటి దినము లండనునందలి స్పెయిను రాయబారి బ్రిటను విదేశాంగ శాఖా కార్యాలయపు ప్రధానోద్యోగియగు సర్ రాబర్టు వాన్సిటార్టు గారిని సందర్శించి ఇటలీ జర్మనీ యుద్ధనావలు కాపలా స్కీమునందు పాల్గొను చున్నందువల్ల ఏర్పడు చున్న ఇబ్బందులను వివరించిరి.

ఈ రెండు దేశములు స్పెయిను ప్రభుత్వము పట్ల ద్వేషభావము కలిగియుండుటచే విపరీత పరిస్థితు లేర్పడు చున్నవనియు, కాపలా విధానమునందు పాల్గొను యుద్ధ నావ లన్నియు అంతర్జాతీయ తాటస్థ్యసంఘమువారి ఉత్తరువులకు లోబడి యుండ వలయుననియు అభిప్రాయము తెలిపిరి.

### స్పెయిను నగరములపై బాంబులు

లండన్, జూన్ 8:—

నిన్నటి దినము స్పెయిను ప్రభుత్వమువారికి చేరిన పెక్కు నగరములపై తిరుగుబాటుదారులు విమానములనుండి బాంబులు వేసిరనియు, తుపాకి గుండ్లను ప్రేల్చిరనియు నగరవాసులు పలువురు మరణించిరనియు వార్తలు వచ్చినవి శిల్బా నగరముపై బాంబులు వేయబడెను. కొన్ని విమానములు వలెన్సియానగరముపై తిరిగి బాంబులు వేసినవి. తిరుగుబాటుదారుల యుద్ధనావయగు "కనేరియసు" నిన్నటి దినము బార్సిలోనాకు ఉత్తరముగనున్న కొన్ని నగరములపై తుపాకి గుండ్లను ప్రేల్చినదని వార్త వచ్చినది.

### మాడ్రిడుపై ఫిరంగిగుండ్లు

మాడ్రిడు, జూన్ 8:—

నిన్నటి దినము తిరుగుబాటుదారులు మాడ్రిడుపై ఫిరంగిగుండ్లవర్షమును కురిపించిరి. మొత్తముమీద 4'0 ఫిరంగి గుండ్లు ప్రేల్చబడెను కాని మరణించినవారిసంఖ్య తక్కువగ నుండెనని తెలియుచున్నది.

### మోలాగారు జీవించియున్న ప్రధానమంత్రి యయ్యెడివారు!

సెంటుజీరుడి లజ్, జూన్ 8 —

తిరుగుబాటుదారుల స్వాధీనమునం దున్న ప్రదేశములందు పరిపాలనము జరుప ఒక మంత్రివర్గము నేర్పడుచు నవసరమని కొన్నిదేశరాజ్యములు జెనరలు ఫ్రాంకోగారిని ఒత్తిడిచేయుచుండిరి. జెనరలు మోలాగారిని ప్రధానమంత్రిగ నియమించి వారినే మంత్రివర్గమునేర్పరుపవలయునని నిరోధులకు జెనరలు ఫ్రాంకోగారుద్దేశించియుండిరి కాని జెనరలు మోలాగారు మరణించుటచే మంత్రివర్గమునేర్పరచు ఆలోచనలు తాత్కాలికముగ విరమింపబడినవని తెలియుచున్నది.

బర్లిను, జూన్ 8:—

నేటి దినము తిరుగుబాటుదారులు ఓడించిరనియు బాస్కు సైనికులు అర్డున గ్రామమునందలి వెనకకుపోయిరనియు వార్తవచ్చినది.

## బ్లంబర్గుగారి యుగోస్లేవియాపర్యటనం

### విద్యార్థులు జర్మనిపట్ల ప్రతికూల భావములను ప్రకటించుట

బెల్గ్రేడు జూన్ 8:—

జర్మని ప్రధానమంత్రి వాన్‌న్యూరతుగారు యుగోస్లేవియా ప్రధానమంత్రితో రెండుగంటల కాలము మాట్లాడిరనియు రెండుదేశముల స్నేహసంబంధములను రద్దుచేసికొనుట అవసరమని రెండుదేశముల మంత్రులు అభిప్రాయపడిరని ఒక ప్రకటన గావింపబడినది గాని రాజకీయవిషయములందు ఈరెండు దేశములకు స్థిరమగు స్నేహసంబంధములు కుదురుట అసంభవమని తోచుచున్నది. ఆర్థిక వాణిజ్య స్నేహసంబంధములు వృద్ధియగుటకు మాత్రమే ఏర్పాటులు జరుగునని తోచుచున్నది. నేటిదినము వేలకొలది విద్యార్థులు యూదులుజర్మనిపట్ల ప్రతికూలభావములను ప్రకటించుచు ఒక ఊరేగింపు జరిపిరి. "హిట్లరు అధికారము అందమొందవలెను." "ఫాసిస్టు సిద్ధాంతములను నిర్మూలింపవలెను" "ఫ్రాన్సుకు జయము కలుగవలెను" ప్రజాపరిపాలనము జయము గాంచవలెను" అను భావములను ప్రకటించుచు కేకలువైచుచు విద్యార్థులు యూదులు ఊరేగింపు జరిపిరి. పోలీసువారువచ్చి కొంతమందిని అరెస్టుచేసి ఊరేగింపును చెదరగొట్టిరి.

## జర్మని యుగోస్లేవియా స్నేహసంబంధములు

### వాన్‌న్యూరతుగారు యుగోస్లేవియ మంత్రులతో సంప్రదించుట

బర్లిను, జూన్ 8:—

జర్మని ప్రధానమంత్రి వాన్‌న్యూరతుగారు ప్రస్తుతము బాల్కను రాష్ట్రములందు పర్యటన మొనర్చుచున్నారు. ప్రస్తుతము వీరు యుగోస్లేవియ ప్రధానగరమగు బెల్గ్రేడు నందున్నారు. యుగోస్లేవియ ప్రధానమంత్రి డాక్టరు స్టోరుడినోవిచ్‌గారితో నేటిదినము 2 గంటలకాలము వీరు సంభాషణలు జరిపిరి. డాక్టరు స్టోరుడినోవిచ్‌గారికి హిట్లరుగారు ఇంతేలనే జర్మని ఈగిల్ ఆర్డరు గౌరవబిరుదము నిచ్చియుండిరి. ఈసంభాషణల ఫలితముగ రెండుదేశముల ఉద్దేశములు ఆదర్శములు ఒకటే యనియు, రెండుదేశముల స్నేహసంబంధములు వృద్ధియగుటవల్ల ఐరోపా శాంతికి సాధనమగు ననియు వ్యక్తమయ్యెను. పిమ్మట వాన్‌న్యూరతుగారు రిజెంటుఆఫ్ ప్రిన్సు పాలు గారితో విందారగించిరి. ఈ బెల్గ్రేడు సంప్రదింపుల వల్ల విటిలు ఎంటేటి రాజ్యములకు లాభము కలుగునని నమ్మబడు చున్నది. జెకోస్లోవేకియా నుద్దేశించి ఈ సంప్రదింపులు జరుగుట లేదని ప్రకటింప బడినది.

## సంతాననిరోధము

### అమెరికా వైద్యసంఘమువారి నిర్ణయము

న్యూయార్కు, జూన్ 9:—

సంతాననిరోధ సిద్ధాంతముల ననుసరించి వైద్యులు చికిత్స జరుపుటను అంగీకరించుచు అమెరికా వైద్యసంఘమువారు ఒక తీర్మానము గావించిరి. ఇంత వరకు వైద్యసంఘమువారు సంతాననిరోధమును అంగీకరించియుండలేదు.

### అమెరికాలో వాణిజ్యనౌకల నిర్మాణము

వాషింగుటను, జూన్ 8:—

వాణిజ్యనావల నిర్మాణమునకై 1 కోటి డాలరుల గ్రాంటును మంజూరు చేయవలయు నని కోయచు రూజ్‌వెల్టుగారు కాంగ్రెసువారి కొక సందేశ మంపిరి.

# వ్యాయామక్రీడలు

## యం. యు. సి. హాకీ పందెములు

యం యు సి. జట్టు
సైదాపేటజట్టును ఓడించుట

మదరాసు, జూను 9: —

యం. యు. సి. హాకీపందెములలో నిన్న సాయంకాలము యం. యు. సి. క్లబ్బువారు సైదాపేట జట్టును అతిసులభముగ 7-0 గోలులతో ఓడించగల్గిరి. సైదాపేట జట్టు ఆటకాండ్రు బాలా పట్టుదలతో ఆడిరి. కాని యం. యు. సి. వారు ఎక్కువ అనుభవజ్ఞులును, నిపుణులును గనుటచే తమ యిష్టప్రకారము నిర్లక్ష్యముగ ఆడి యు 7 0 గోలులతో పోటీని గెలువగల్గిరి. మొదటి అరగంటలో యం యు. సి. వారు 3 గోలులును, తరువాత అరగంటలో మరి 4 గోలులను గాంచిరి. పోటీ ఎక్కువ ఉత్సాహకరముగ నుండలేదు.

రేపటి ఆట

రేపు 10 వ తేదీ సాయం. 5-10 గం. హర్నెట్సుజట్టుకును స్పెన్సర్సు స్పోర్టు క్లబ్బు జట్టుకును పోటీ జరుగును.

## పోర్టుసెంటు జార్జిగెజిటు

(8-6-1937)

స్పెషలు

యస్. డి. కృష్ణరావు ఐ. సి. యస్. గారు చంద్రగిరి సబ్‌కలెక్టరు నెల్లూరు జిల్లా సెషన్సు జడ్జిగ మార్చబడిరి.

హోంయుడిపార్టుమెంటు

కొట్టి నాగభూషణం నాయుడుగారు గుంటూరుజిల్లా రేపల్లెయందును, కొట్టి సుబ్బయ్య నాయుడుగారు చిత్తూరుజిల్లా మదనపల్లి యందును గౌరవ బెంచిమేజిస్ట్రేటులు గనియమింపబడిరి.

రెవిన్యూశాఖ

ఈక్రింది డిప్యూటి కలెక్టర్లకు బదిలీలు ఉత్తరవు గావింపబడెను.

జి. ఇ. మతిరులాండిగారు కడపజిల్లాపరిషదధ్యక్షుడి దక్షిణార్కాడు ప్రెసిడెంటుగా మార్చబడిరి. ఏ హరికృష్ణనాయుడుగారు సెలవునుండి రాగానే కడపజిల్లాపరిషదధ్యక్షుడి డిప్యూటీ కలెక్టరుగ నుండనియమింపబడిరి.

యం. వరదరాజులు నాయుడుగారు దక్షిణకనరాకుంచాపూరు డివిజను జనరలు డ్యూటీనుండి చిత్తూరుజిల్లా చంద్రగిరి డివిజను జనరలు డ్యూటీకి మార్చబడిరి.

స్థానిక స్వపరిపాలనాశాఖ

దారా ఆంతోనీగారు నెల్లూరు పురపాలక సంఘ సభ్యుడుగ ఎన్నుకో బడిరి.

విద్యాశాఖ

హెచ్. యస్. సాండర్సుగారు తాత్కాలిక పబ్లికు ఇన్‌స్ట్రక్షను డైరెక్టరు యూరోపియను స్కూళ్ల ఇన్‌స్పెక్టరుగ తాత్కాలికముగ నియమింప బడిరి.

జే. ఫ్రాంకోగారు యూరోపియను స్కూళ్ల తాత్కాలిక ఇన్‌స్పెక్టరు ప్రెసిడెన్సీ కాలేజి యందు తిమ ఖాళీయు ఉద్యోగమును చరిత్ర ప్రొఫెసరు పదవికి నియమింప బడిరి.

జుడిషియలు

కే. యన్. కుమారస్వామి అయ్యర్ గారు మార్కాపూరు జిల్లా మునసబు తాత్కాలికముగ సబ్ జడ్జిగ ఏలూరు సబార్డినేటు జడ్జికోర్టుకు నియమింప బడిరి.

పి. రాజగోపాలాచార్యాగారు దేవకోట ప్రిన్సిపలు సబార్డినేటు జడ్జి రాజమండ్రి సబ్ కోర్టుకు మార్చబడిరి

యస్. వరదరాజులు నాయుడుగారు మదరాసు అడ్వకేటు తిరిగి జిల్లా మునసబుగ మార్కాపూరునందుండ నియమింపబడిరి.

యస్. నారాయణరావు నాయుడుగారు మదరాసు అడ్వకేటు తిరిగి తాత్కాలిక జిల్లా మునసబుగ కనిగిరి కోర్టుకు నియమింపబడిరి.

వి. పట్టాభి రామయ్యగారు మదరాసు అడ్వకేటు తిరిగి తాత్కాలిక జిల్లా మునసబుగ నెల్లూరు కోర్టుకు నియమింపబడిరి.

పి. సత్యనారాయణ పంతులుగారు బెజవాడ అడిషనలు జిల్లా మునసబు అక్కోర్టు ప్రధానమున సబుగ నుండ నియమింపబడిరి.

పి. వెంకయ్య పంతులుగారు జిల్లా మునసబు విజయనగరంనుండి బెజవాడ అడిషనలు మునసబుగ మార్చబడిరి.

వి. సత్యనారాయణగారు జిల్లా మునసబు ప్రొద్దుటూరునుండి విజయనగరమునకు మార్చబడిరి.

ఆర్. భాస్కరరావుగారు ఏలూరు అడ్వకేటు తిరిగి తాత్కాలిక జిల్లా మునసబుగ ప్రొద్దుటూరు కోర్టుకు నియమింపబడిరి.

అబ్దుల్ సత్తార్ సాహేబుగారు జిల్లా మునసబు అమలాపురమునుండి ఏలూరు (ప్రధాన)కు మార్చబడిరి.

బి వి. నరసింహస్వామి పంతులుగారు జిల్లా మునసబు బాపట్ల (అడిషనలు) నుండి అమలాపురమునకు మార్చబడిరి.

సి. రాజాబాబరుగారు మదరాసు సిటి సివిలు కోర్టు సిరస్తదారు తిరిగి తాత్కాలిక జిల్లా మునసబుగ గురజాలకు నియమింపబడిరి.

వి. పోలారెడ్డిగారు జిల్లా మునసబు పెద్దాపురమునుండి రేపలెకు మార్చబడిరి.

(I. P P.S.)

మదరాసు వేసంగి గాయక పాఠశాల ముగింపుసమావేశమునకు సర్ ఉస్మానుగారు అధ్యక్షత వహించిరి.

## భారతదేశ సంగీతము: వేసవిపాఠశాల

మద్రాసు, జూన్ 8: —

మైలాపూరులో శారదా విద్యాలయమున భారతి దేశ సంగీత వేసవిపాఠశాల అంత్యసమావేశము నిన్న జరిగెను. సర్ మహ్మదు ఉస్మానుగారు అధ్యక్షతవహించిరి. గాత్రపాట వీణ తంబుర పాట లైనవిదప 1937 సమావేశపు నివేదికను పాఠశాలాధ్యక్షుడు పి. సాంబమూర్తిగారు చదివిరి. ఈసంవత్సరము 70 విద్యార్థులు పాఠశాలలోచేరి విద్యనభ్యసించిరి. 13 స్త్రీలు, 55 పురుషులున్నారు ఈసంవత్సరపు స్త్రీలసంఖ్య యే గరిష్ఠము. ఆనర్సుతరగతిలో 26 అడ్వాన్సు తరగతిలో 37, ఇంటర్మీడియేటు తరగతిలో 32, ఎలిమెంటరీ తరగతిలో 19 కమ్మికో లాటంతరగతిలో 14 మంది గలరు. యంత్రతూపైప (వీణ తంబుర ఫిడేలు) 42 మంది గానవిద్య నభ్యసించిరి. శిక్షణము బొందు తరగతిలో 20 మంది ఉన్నారు. విద్యార్థులలో హిందూవులు క్రిశ్చియనులున్నారు. దక్షిణ ఇండియా అన్నిప్రాంతములనుండి విద్యార్థులు వచ్చిరి. చాలమంది సంగీత ఉపాధ్యాయులే మరింక తరిఫీదును బొంది సామర్థ్యమును గడింపవచ్చిరి. ఈ పాఠశాలవారి పేడి పరీక్షాపతిత్రములను ప్రభుత్వమువారు స్థానికాధికారులు గుర్తించి గౌరవించినందులకెంతయు సంతోషము. గానవిద్యను నేర్పుట కీశిక్షణమును ప్రమాణముగ గొనుచున్నారు. వికాసముకొఱకు తమ జ్ఞానమును అభివృద్ధిచేసికొనుటకు కొందరు విద్యార్థులు వచ్చిరి. కర్నాటిక్ గానసిద్ధాంతము అను విద్యను నేర్పిరి. హిందూస్థాని సంగీతమును నేర్పిరి. గాత్రపాటనునేర్పిరి. ఫిడేలు తాంబుర వీణపైనకూడ నేర్పించిరి. వీణ ఫిడేలు పిల్లనగ్రోవి ఘటవాద్యము సితార్ దిల్రుబా జలతరంగము మృదంగమును నేర్పిరి.

ఈ సంవత్సరము ఈతరగతుల ప్రమాణమును హెచ్చించితిమి పూర్వముకంటె ఇపుడు ధీరులు విద్యార్థులు వచ్చుటచే మరింత యెక్కువ శిక్షణమును సామర్థ్యముతో నిచ్చుటకు వీలగుచున్నయది. నాలుగు సంవత్సరముల వరకు ఈ విద్యను నేర్పించెదరు. పరాసరి నాలుగు సంవత్సరములు రాజాలని వారికి యీపాఠశాలను వేసవియందు ఏర్పాటు చేయుచున్నారము. ఈఆరువారములలో ఎంతైన నేర్చుకొనవచ్చును. ఈయారువారములలో 72 గంటలు విద్య గరపెదరు. మొత్తము 108 గంటలు గానశిక్షణమును పొందుచున్నారు. ఉపాధ్యాయులుకూడ అక్కడ్డ్యాసముతో నేర్చుచున్నారు. ఈ పాఠశాల నిర్వహణమునకు తోడ్పడినవారందరకు వందనములిప్పించబడెను. అధ్యక్షుడు ఈపాఠశాలనిర్వహణమునకు సంతసించెను. భారతదేశ గానకళను పెంపొందజేయుటకు యీపాఠశాల ఎంతయు తోడ్పడవలె ననిరి.

## అంజనాదేవి ఆదిమాంధ్ర బాలికావసతి గృహమునకు విరాళము

## కృతజ్ఞత

దీనులైన హరిజన బాలికలను చదువునందును, నాగరికమునందును వృద్ధిచేయుటకు స్వదేశీయులనే బెజవాడలో స్థాపింపబడి ఉదారులగు దేశీయ నాయకుల సాయముచే పోషింప బడుచున్న శ్రీ అంజనాదేవి ఆదిమాంధ్ర బాలికా వసతి గృహమునకు బెజవాడ జిల్లాబోర్డు వారు ఆశ్రమ పోషణ నిమిత్తము రూ 500/-లు శాంక్షను చేసినందుకు బోర్డు ప్రసిడెంటుగారికిని, సభ్యులకును మా ఆశ్రమునుకరఫునను, కమిటీతరఫునను కృతజ్ఞతాపూర్వకవందనము లర్పించుచున్నాను.

వే. రామానుజయ్య,
సంయుక్తకార్యదర్శి.

## చెంగల్పట్టుజిల్లా మిరాసీదారుల ద్వితీయ వార్షికసభ

సి. రాజగోపాలాచారిగారి యధ్యక్షతను జరుగును

చెంగల్పట్టుజిల్లా మిరాసీదారుల ద్వితీయ వార్షిక సమావేశము శ్రీపెరంబూదూరులో జూలై 11 తేదీన సి. రాజగోపాలాచారిగారి యధ్యక్షతను జరుగును. వ్యవసాయ, పారిశ్రామిక, ప్రజారోగ్య పశుసంవర్ధనము లుచితముగ ఆయాశాఖోద్యోగుల సహాయముతో జరుగును.

రైతుల లాభముకొఱకు కీడ్రదర్శనము జరుగును.

ఇంకా వ్యవధి ఎంతయోలేదు. మిరాసీదారులందరిని స్వయముగ చూచుటకు వ్యవధి లేదు కాన, పత్రికాముఖమున గావింపబడు ప్రకటనమును గుర్తించి ఈ సభ జయప్రదముగ జరుపుటకు శ్రీమంతులగు మిరాసీదారులు భూరివిరాళము లీయగ ప్రార్థిస్తిమి. తాలూకా సంఘములవారు 50 మందిని ఆహ్వానసంఘ సభ్యులుగ చేర్చవలెను. 50 మంది దగ్గరనుండి మొత్తము 50 రూపాయిలనువసూలు చేయవలెను. 25 ప్రతినిధులను నున్నకొనవలెను. ఆహ్వానసంఘమువారే ప్రతినిధులకు బసలను భోజనములను ఏర్పాటుచేతురు. నాల్గణాలమాత్రమే రుసుము నీయవలెను. ఒకేసారి అయిదు రూపాయల నీయవలెను. చందాలను ఆహ్వానసంఘాధ్యక్షుడు కోళాధిపతి, కే. వెంకటస్వామినాయుడు బి. ఏ. బి. ఎల్ (అప్పాబిల్డింగ్సు) మదరాసు అనిగాని సి. నరసింహాచారి చెంగల్పట్టుజిల్లా సంఘాధ్యక్షులుగాని పంపవలెనని నరసింహాచారిగారు వ్రాసిరి

## రాయిగారి ఆంధ్రదేశ పర్యటనము

ఇప్పటికి మదనపల్లి యువజనసంఘము, పడమటి కృష్ణాజిల్లా కాంగ్రెసు సంఘము, పొన్నూరు ఫిర్కా వ్యవసాయకము సంఘము. ఫిరాపురం తాలూకా రైతుసభా హ్వానసంఘము, దక్షిణ విశాఖపట్నంజిల్లా రైతుసంఘం, కూచిపూడి గ్రామస్థులు (గుంటూరుజిల్లా) బందరు సోషలిస్టు పార్టీవారు, అనంతపురం రు, నర్సాపూరు టౌను కాంగ్రెసుకమిటీ, కాళహస్తి టౌను కాంగ్రెసుకమిటీ, పచ్చాల తాడిపర్రు గ్రామస్థులు (గుంటూరుజిల్లా) వెంకటగిరి హరిజన వ్యవసాయకూలీల నెల్లూరుజిల్లా వ్యవసాయ కూలీల సంఘమువారు శ్రీ ఎమ్. ఎన్. రాయిగారిని ఆహ్వానించుచు తెలియపఱచినారు. రాయిగారు 18-4-37 తేదీన వ్రాసిన జాబులో జూలై కడపటివారమంతా ఆంధ్రదేశంలో ఉంటానని వ్రాసినారు. ఇంక కొంతకాలం ఉండవలసినట్లు వారికి వ్రాసినాను. పైప్రదేశాలకు పోవుటకు అయ్యేప్రయాణఖర్చులతో లెక్క వ్రాసి ఎవరి వామాపు ఎంతనో వారికి తెలిపెదను.

వెన్నెలకంటి రాఘవయ్య.

## "హిందీవిద్వాన్ తరగతులు" హిందీమహావిద్యాలయం

తెనాలిలో వచ్చేజూలై 1 వ తారీఖునుండి ఈ విద్యాలయమునందు మద్రాసు విశ్వవిద్యాలయమువారి హిందీవిద్వాన్ క్లాసు ప్రారంభింపబడును. శ్రీయుత వ్రజనందన శర్మగారు అధ్యాపకులుగా నుందురు. నెల 1 కి రు 3 0-0 వేతనము విద్యార్థులనుండి గైకొనబడును. పైతేదీనుండియే దక్షిణభారత హిందీప్రచార సభవారి విశారద మొదలగు తరగతులు వుచితముగా జరుపబడును. రాగోరువారు యీలోపలనే వచ్చి చేరవలయును. వివరములకు యీ దిగువ అడ్రసుకు వ్రాయవలయును.

శ్రేక్రటరీ,
హిందీ సభా విద్యాలయం తెనాలి.

## మ్యూజియముల నివేదిక

(స్వకీయవిలేఖరి)

సిమ్లా, జూన్ 8: —

ఇండియాలో మ్యూజియముల (దేశీయవస్తుప్రదర్శనశాలల) కూర్పు మార్కు శోభనార్థ్రవుగార్లువిచారించిపంపిన నివేదికను ఇండియా ప్రభుత్వమువారు యిప్పుడు విచారించుచున్నారు. వారిరువురును నిరుడు ఇండియాలో అన్నిప్రాంతములందు సంచారము చేసియుండిరి. మ్యూజియముల అభివృద్ధినిగూర్చి కృషిచేయు ఇండియా ప్రభుత్వమువారు పరిపాలనాధ్యక్షులు ప్రతినిధులపథ చేయుదురని తెలియుచున్నది.

మ్యూజియములను ప్రభుత్వమువారు అశ్రద్ధ చేయుచున్నారని నివేదికయందు తీవ్రముగ నిరసింపబడెను. భారతదేశము యొక్క విజ్ఞానపారిశ్రామికాభివృద్ధికును రుజువు చేయునట్టి యీ ప్రదర్శనశాలలు అశ్రద్ధ చేయబడినచో, భారతీయుల బట్టలు నేయగలరు, గ్రంథములు వ్రాయగలరు, చిత్రకళజ్ఞులు, పరిశ్రమలు నేర్పియున్నారను విషయము ముందుతరములవారు మరచిపోయి, యూరోపు దేశములందలి పరిశోధనలకలన తెలుసుకొనవలసి వచ్చును. అమూల్యమగు విజ్ఞానములను భావిసంతతి వారికొరకు భద్రపరచుకొను విషయమున ప్రభుత్వమువారు అశ్రద్ధ చేయరాదు. అని నివేదికయందు గలదు.

నివేదికయందు సూచింపబడిన శిఫార్సులలో మ్యూజియముల ఇన్‌స్పెక్టరు జనరలు అని ఒక ఉద్యోగిని నియమింపవలెను. కాని ఆర్కేలజీ డైరక్టరు- జనరలు యీ పదిమాడ గలదుగాన, ఇండియా ప్రభుత్వమువారు యీ సూచన కంగీకరించరు. స్కూలేటరులకు శిక్షణ యొసంగుట, మ్యూజియముల స్టాండింగు కమిటీ నియమించుట, మ్యూజియములను విద్యావ్యాపకమునకు ఉపయోగించుట మున్నగు శిఫార్సులన్నియు ప్రభుత్వమువారిచే అంగీకరింపబడగలవు.

## బొంబాయి మత కలహములు

నిన్నటిరాత్రి 175 మందిని అరెస్టు చేయుట

బొంబాయి, జూన్ 8: —

మూడుదినములనుండి బొంబాయిలో ఎట్టి దౌర్జన్యము జరుగలేదు. పోలీసువారు మాత్రము కాపలా కాయుచునే ఉండిరి. నిన్నరాత్రి రమారమి 175 మందిని అరెస్టు చేసిరి. వీరు నిషేధపుటుత్తరవును ఉల్లంఘించి ఆయుధములను స్వాధీనమునం దుంచుకొనిరి.

బొంబాయి ప్రధానమంత్రి, పోలీసు కమీషనరుతో సహా కలహములు జరిగిన ప్రాంతములను సందర్శించిరి. ప్రధానమంత్రి ఆసుపత్రికి వెళ్లి కలహములలో గాయపడిన వారి యోగక్షేమమును విచారించిరి ఆసుపత్రిలో ఇంకా 19 మంది చికిత్సను పొందుచున్నారు. (అ. ప్రె. స్వ.)

## సర్ హెన్రి క్రైక్‌గారు

ఇంగ్లాండుప్రయాణము

సిమ్లా, జూన్ 8: —

భారత ప్రభుత్వ హోంమెంబరు సర్ హెన్రి క్రైక్‌గారు రేపు బయలుదేరి బొంబాయి వెళ్లెదరు. బొంబాయినుండి వీరు ఇంగ్లాండు వెళ్లెదరు. వచ్చే శనివారము వీరు మార్క్సువెల్ గారికి చార్జి ఒప్పగించెదరు. మార్క్సువెల్‌గారు తాత్కాలిక హోంమెంబరుగా పని చేయుదురు.

(అ ప్రె.స్వ.)

## మెక్సికోసమ్మె అంత మొందుట

మెక్సికో, జూన్ 8: —

మెక్సికోలో కిరసనాయిలు పరిశ్రమ పనివారి సమ్మె అంతమొందినది. నేటితినము 17 వేలమంది పనివారు పనులయందు ప్రవేశించిరి.

డబ్ల్యు. ఒ. న్యూసామ్ గారు
మదరాసు హైకోర్టు జడ్జిగా నియమింపబడిరి.

## మదరాసు హైకోర్టు న్యాయమూర్తులు

స్టోడార్టు మోక్రెట్‌గార్లు సెలవు తీసుకొనుట

సిమ్లా, జూన్ 8: —

మదరాసు హైకోర్టు న్యాయమూర్తులు స్టోడార్టు, మోక్రెట్‌గార్లు సెలవు తీసుకొందురు. వీరి స్థానే జూలై 19 తేదినుండి జిల్లా సెషన్సు జడ్జిగా ఉండిన యల్. సి. హార్వీల్ ఐ. సి. యస్., డబ్ల్యు 2. న్యూసం ఐ. సి. యస్., గార్లను 3 నెలలు నియమించెదరు. (అ. ప్రె. స్వ)

## నిరుద్యోగ నివారణ భిమాచట్టము

పంజాబు శాసన సభలో చమన్‌లాలు గారి ప్రయత్నము

సిమ్లా, జూన్ 6: —

నిరుద్యోగ సమస్యను నివారణచేయుటకుగాను పంజాబు శాసనసభలో ది వాన్ చమన్‌లాలు గారు, సమగ్రమగు చట్టమొకటి ప్రవేశపెట్టెను. ఈచట్టములో 20 సెక్షనులుగలవు. దీనిని శాసన సభవారంగీకరించి, ధృఢపరచిన యెడల, నిరుద్యోగ శాసనము చాలవరకు నివారింపగల్గును. పంజాబు శాసనసభ రాబోవు సమావేశములో ఈ చట్టమును ప్రవేశపెట్టి ప్రజాభిప్రాయమును గనుగొనవలెనని చమన్‌లాలుగారు ప్రతిపాదించెదరు.

చమన్‌లాలు గారి చట్టమునకు గల అవధరమును నిరూపించుచు ప్రజలలో చాలమంది పని చేయుటకు సిద్ధముగ నున్నను వారికి పని దొరకక జీవనాధారము లేక అల్లాడుచున్న విషయము సుప్రసిద్ధమని దెలిపిరి. ఈ నిరుద్యోగ స్థితిని నివారింపక వదలి వేసినచో రాను రాను దేశమున కంతకును గూడ చాల ఉత్పాతకరమును గావచ్చును. విద్యావంతులైన వారిలో నిరుద్యోగులగు వారిని గురించి మాత్రమే ఆలోచించు కొనుచుండుట విచారకరము. ఇతరులలో గూడ నిరుద్యోగులంగనున్నవారు లక్షలకొలది గలరు. కనుక అందరను గురించియు ఆలోచించిన ప్రభుత్వము వారు వెంటనే చర్యదీసుకొనవలసి యున్నది. పనిచేయనభిలాష గల వారికి పని నొసగుట ప్రతి నాగరిక ప్రభుత్వమునకును ప్రథమ ధర్మము. కనుక పనిగలవారి సహాయముతో, పనిలేనివారి బాధలను కొంతవరకైనవారించుటకు ప్రయత్నించి పౌరులలో నెవ్వరును గూడ క్షామబాధకు గురిగాకుండ చూచుట పంజాబు ప్రభుత్వమువారి కర్తవ్యము. ఈ చట్టమునందు సూచింపబడిన పద్ధతులు ఇతర దేశములలో చిరకాలముగా నమలునందుండి చాల ప్రయోజన కరములయ్యెను. పంజాబు రాష్ట్రమున మాత్రమూపద్ధతులు జయప్రదములుగావనిభావించుటకు కారణము గన్పించదు.

పనియందున్న 18 సంలికలకు పైబడిన ప్రతి పనివాడును, ఉద్యోగియు, తన ఆదాయములో వారమున కొక అణాచొప్పునను, వారినుండి పని పుచ్చుకొను యజమానులు తలకి వారముకి మూడేసి అణాల చొప్పునను, నిరుద్యోగ నివారణ నిధికి చెల్లించు చుండవలెనని 5 వ సెక్షనునందు సూచింపబడెను.

పనివారును, యజమానులు చెల్లించు చందాను ఒకనిధిగ నేర్పరుపవలెననియు, ఆవిధముగ వచ్చుసొమ్ములో సగభాగమునకు తక్కువకాకుండ ప్రతిపత్పరమును పంజాబు ప్రభుత్వమువారు గూడ, పదరునిధికి విరాళముగ చెల్లించు చుండవలెనని 7 వ సెక్షనునందు గలదు.

పనిచేయుటకు సిద్ధముగ నుండి, పనిదొరకక బాధపడుచుండు, 18-50 మధ్య వయస్కులలో ప్రతివారికిని వారమునకు రు 2-8-0 ల చొప్పున ప్రభుత్వమువా రానిధినుండి చెల్లించుచుండవలెను. 14-18 మధ్యవయస్కులగు బాలురకు, బాలికలకు తల 1 కి వారమునకు రు 1-8-0 చొప్పున చెల్లించుచుండవలెను, వారిపై నాధారపడియుండి బాల బాలికలకును శిక్షణకును, వారము 1 కి 0-8-0 వ చెల్లించు చుండవలెను. ఈవిధముగ ఒకేకాలమున ఇద్దరు మైనరులకంటె ఎక్కువ మందికి చెల్లింపరాదని 16 వ సెక్షనునందు గలదు.

పై భీమాపద్ధతి నుపయోగించుకొన దలచిన వారి కుండవలసిన లక్షణములు, అర్హతలు 17 వ సెక్షనునందు వివరింపబడెను. (యు. ప్రె)

# స్థానికవార్తలు

నేటి వేడిమి

నేడు మదరాసులో అత్యధిక వేడిమి 104.9 డి.
అత్యల్పోష్ణము 86.9 డి.

చెన్నపురియందు
దీపాలు వెలిగించు వేళ

రేపు 10 వ తేదీ సాయం. 7-5 గం.
11 వ తేదీ సాయం. 7-5 గం.

మద్రాసు కార్పొరేషను
రేడియోసంగీతము

రేపు 10 వ తేదీ సాయంకాలము 5-30 గంటలకు శ్రీ జే యస్. బుల్లిబాబూగారు (నోటి వాద్యము.)

11 వ తేదీ సాయంకాలము 5-30 గంటలకు శ్రీమతి. వి. సుబ్బలక్ష్మిఅమ్మగారు దక్షిణ దేశపు సంగీతము (గాత్రము)

శ్రీ నాగేశ్వరరావుపంతులుగారు

దేశోద్ధారక కా. నాగేశ్వరరావుపంతులుగారు నేడుమధ్యాహ్నం పెంగుళూరునకు వెడలిరి.

దక్షిణ ఇండియా వైశ్యసంఘము:- పైసంఘము సారస్వతశాఖయొక్క ప్రారంభ సమావేశము రేపు 10-వ తేదీని సాయం 6 గం॥ గిడ్డంగి వీధి నెం 1/99 గృహములో జరుగును. మౌలానా యాకూబు హసేను యం. యల్. ఏ. గారు అధ్యక్షతవహించెదరు. శ్రీ టి. వెంగల్వరాయన్ బి. ఏ యల్. యల్. బి. గారు జాతీయతకు సారస్వతము సహాయము అను విషయమునూర్చి ఉపన్యసింతురు.

కల్లుగీతగాని పొడిచిన కేసు

గత మార్చిమాసమున జరిగిన కల్లుగీతగాండ్ర సమ్మెరోజులల్లో మద్రాసు సమీపమున సక్కడు అనుగ్రామమున మార్చి 17 వ తేదీని సమ్మెగాండ్రు సభగావించి సుమారు 200 మంది తిరిగి వచ్చుచుండగా కన్నియ్యప్పగ్రామణి అను నతను మరొక కల్లుగీతగానిని కత్తితో పొడిచి గాయపరచెనని ఆతనిపై ఆరోపింపబడిన కేసు పైనాపేట డిప్యూటీ మేజిస్ట్రేటు శ్రీ వీరభద్రపిళ్లగారెదుట 7-6-37 వ తేదీని తిరువత్తియూరు మకాములో విచారణకు వచ్చెను. మాణిక్యగ్రామణి, కుప్పుస్వామిగ్రామణి, కే మురుగేశన్, సమరపురి మొదలగువారు ముద్దాయిలోపమును నిరూపించు సాక్ష్యము సరిగ కేసు సాగుచున్నది.

## వాతావరణస్థితి

పూనా, జూను 9: —

బర్మా దిగువన, ఇండియా ఈశాన్య దిక్కునను, ఆరేబియా సముద్రము, మలబారు లందు వర్షము బాగుగపడెను. సం॥ రాష్ట్రము లందును, మదరాసు నైరుతి దిక్కునను యించుక వర్షించెను. పంజాబు, కాశ్మీరులందు యెక్కువ వర్షించెను.

వేడిమి తూర్పు, మధ్య రాష్ట్రములందు యెక్కువగ నున్నది.

సూచన:—బర్మా దిగువభాగమునను, మలబారు, ఇండియా ఈశాన్యదిక్కునందు యించుకను వర్షించును, మదరాసు, మైసూరులందు, దక్షిణ కొంకణమునందు వర్షించును. బెలూచి, రాజపుటానాలయందు గాలి దుమారములుండును.

1937 సం॥న ఉత్తరహిందూస్థానమున వర్షము మామూలుకన్న యెక్కువయుండును. దక్షిణమున 93% అధికముగ నుండును (అ. ప్రె.)

## తూ॥ గోదావరి ఎన్నికల కేసులు

జులయి 14 విచారణ

ఈవాడపల్లిగారు తూర్పుగోదావరిజిల్లానుండి మదరాసు అసెంబ్లీకి జరిగిన ఎన్నికల నాక్షేపించుచు పెట్టిన దావా (పల్లంరాజు, బి. ఎస్. ఎన్. మూర్తిగార్ల ఎన్నికలు) జులయి 15 వ తేదీన విచారింపబడునని నేటి గజెటులో ప్రకటించ బడెను.

## అనకాపల్లి చైరుమేనుగారిపై విశ్వాసరాహిత్యము

(స్వకీయవిలేఖరి)

విశాఖపట్టణము, జూన్ 8: —

మద్రాసు జిల్లా మున్సిపాల్టీల ఆక్టు 1920 సెం. 5, 1933 సవరణ 40 ఏ. ప్రకారము అనకాపల్లి పురపాలక సంఘాధ్యక్షునిపై విశ్వాసరాహిత్యమును తెలుపుచు పదుముగ్గురు సభ్యులు సంతకములుచేసి నిన్నటిదినము ఇచ్చట రెవిన్యూ డివిజనలు ఆఫీసరుగారి ఎదుట దాఖలుచేసిరి.

మొత్తము పురపాలకసంఘములో సభ్యుల సంఖ్య ఇరువది.

# కార్మికులు - కాంగ్రెసు

## దేశసేవాధర్మము

### గిరిగారి ఉపన్యాసము

(స్వకీయవిలేఖరి)

నర్సాపురం, జూన్ 7:—

అఖిలభారత కార్మిక నాయకులు వి. వి. గిరిగారు నిన్న సాయంకాలము 6 గంటలకు మా గ్రామం విచ్చేసియున్నారు. కారిరాక సందర్భములో బజారులో తోరణములు వగయిరాలు అందముగ కట్టబడినవి. ప్రథమమున కౌలంవదగ్గర వరసాపురం పట్టణ కాంగ్రెస్ వారివలనను పంచాయతీబోర్డువారివలనను గిరిగారు పుష్పమాలాలంకృతులుగా చేయబడిరి. సుమారు 2.00 వేల జనము వారి దర్శనమునకు గుమిగూడి వారి మొక్క మోటారును ముందుకు వెళ్లనీయకుండ ఆపుచేసిరి. తరువాతను బజారు రోడ్డుగుండా పేచుపాలెంవరకు తీసికొనివెళ్లి బహిరంగసభకు రాత్రి 8 గంటలకు నరిగి పురమందిరము నొద్ద ప్రత్యేకం వారికొరకు నిర్మింపబడిన వేదికయొద్దకు తీసికొని రాబడిరి. దారిపొడవునను సాధారణముగా ప్రతియింటియొద్దనూ పూలమాలలను వేసి గిరిగారిని ముంచివేసిరి. అదిగాక దారిపొడవునను బాణసంచా కాల్చుచునే యుండిరి. కాని ఒక్క సంగతిమాత్రము చెప్పవలసి యున్నది. ప్రస్తుతం ప్రజల తరపున ఎన్నుకో బడకుండ గవర్నరుగారిచే నామినేటు చేయబడిన ప్రధాన మంత్రియగు సర్ కూర్మానాయుడుగారు యీ గ్రామంవచ్చి ఒక్కవారం రోజులయిననూ మిగియలేదు. వారు యీగ్రామం వచ్చి ప్రజలకు ఏవిధమయిన ప్రగర్భములను చెప్పిరో వాటిని ప్రజలు ఎంతవరకు నమ్మినది నేటి గిరిగారి రాక సందర్భమున, గిరిగారికి జరిగిన సన్మానమే నిదర్శనము.

సభ పురమందిరమునొద్ద విశాలమయిన కాళీ ప్రదేశములో 8 గం. ప్రారంభమయినది. భారత శాసనసభ్యులగు ఉమరాలిసాకవిగారు అధ్యక్షత వహించిరి. సభకు సుమారు 5000 జనులు వచ్చిరి. ప్రార్థన జరిగిన తరువాత మానర్సాపురం పంచాయతీబోర్డువారు, కార్మికసంఘము, దర్జీ సంఘము నావికాసంఘము, మోటారుడ్రైవరుల సంఘము, మిల్లువర్కర్లసంఘము యింకనూ వ్యక్తిగతముగ అనేకులన్నూ సన్మానపత్రములు అర్పించిరి.

### గిరిగారి ఉపన్యాసము

అంతట గిరిగారు లేచి యిట్లుఉపన్యసించిరి:—సోదరీమణులారా, సోదరులారా, నాకు అనేక లోపము లున్నవి కాని గర్వము, అతిశయము లేవని నాస్నేహితులు చెప్పుచున్నారు. మీరు యిపుడు యిచ్చిన యీసన్మానములు నాకు యిచ్చినట్లు నేను భావించను. ఇది భారతదేశమునకు, కాంగ్రెసుకును చేసినట్లుగా నేను భావించుచున్నాను. ఇపుడు నాపై మీరు కనబరచిన గౌరవమునకు మీకందరకునూ అనేక వందనములు అర్పించు చున్నాను. నేను ఒక నాయకుడనుగాను, కాంగ్రెసునందు నేను ఒక బంటును. కార్మికులకు ఒక బంటును, దేశమునకునూ కార్మికసేవకునూ నేను నా సర్వమునూ అర్పించి లేపు అవసరమయినచో ఉరికంబమున నాప్రాణములనుగూడ యిచ్చుటకు సిద్ధముగా నున్నానని మీ అందరకును మనవి చేయుచున్నాను. ఈపనులన్నియు నేను ఒకబంటుగనే చేయసంసిద్ధుడను. కాని ఒకటిమాత్రము నిజము. మీరు నన్ను యీవిధములుగా పొగడుటకన్న నాయందుగల లోపములను నాకు చూపినచో యింతకన్న అనేకరెట్లు దేశసేవచేయుటకు నాకు బలు గలదును.

కాంగ్రెసు 50 సంవత్సరముల నుండి దేశముకొరకు పనిచేయుచున్నది. మనసుందరము అట్టి మహాసంస్థకు బంటులమై యున్నాము. అట్టి కాంగ్రెసు పాటుపడుచున్న స్వరాజ్యము రాజకీయస్వరాజ్యము గాక ఆర్థిక స్వరాజ్యమని గూడ నమ్ముండి. కనుక అన్ని సంఘముల వారు కర్షకులు ఆర్థికస్వరాజ్యముకొరకు కాంగ్రెసు పాటుపడుచున్నదని తెలిసికొన గోరెదను. స్వరాజ్యమనగా స్వతంత్రము మనము మనయిండ్లలో యెట్టి స్వాతంత్రముతో మెలగుచున్నమో అట్టి స్వాతంత్ర్యము దేశములో గూడ మనకుండ వలెను. అట్టి స్వతంత్రము కావలెనన్నచో అన్నిసంఘములు, అన్నిమతములు ఐకమత్యముతో పాటుపడినచో అచిరకాలములో పొందగలము. ప్రతికుటుంబికుడు తన యింటిలో యేవిధముగా ఖర్చుపెట్టుకొని జీవించుచున్నాడో అటులే మనదేశములోని వారము అందరమున్నూ ఒకేకుటుంబమునకు చెందినవారముగా తలచి ఖర్చుపెట్టుకొనుచు జీవించెదమో యదియే స్వరాజ్యము. గత జనాభా లెక్కల ప్రకారం మనదేశమునందు 35 కోట్ల ప్రజలున్నట్లు గవర్నమెంటువారిలెక్కలప్రకారం తేలినది. ఇందులో 8 కోట్ల జనులకు తిండిలేదు. 6 కోట్ల కర్షకులు వీరిలో నున్నారు. వీరిలో 4 కోట్లజనులకు 2 పూటలభోజనము లేదు. కోటి ప్రజలు భోజనము అంటే ఏమో ఎరుగరు. కనుక 8 కోట్ల జనులకుతిండిగూర్చునచో మనకు అదియే స్వరాజ్యము. ఎపుడు యీ 8 కోట్ల జనులకు నివసించుటకు ఇండ్లు ఉండునో అదియే స్వరాజ్యము. ఇపుడు గవర్నమెంటు పనులలో నుండి ఎవరు విరమించి ఫిందనులు తీసుకొనుచున్నారో అట్టిమన ప్రజలు కుసలివారైనతర్వాత పనిచేయలేక యింటిలో హర్షునపుడు దేశము ఈ ముసలివారి కందరకు తిండిపెట్టునో యపుడే మనకు స్వాతంత్ర్యము వచ్చినదిగా భావించవలసి యున్నది. ఎపుడయితే మనపిల్లలకు డబ్బునివ్వ నవసరము లేకుండ చదువుచెప్పుటకు గవర్నమెంటు బాధ్యత వహించి పనులు కల్పించునో అపుడే మనకు స్వరాజ్యము వచ్చినట్లు భావించ వలసి యున్నది.

ఎపుడయితే ప్రజలకు ఉచితముగా ఆసుపత్రులవల్లకి మందులు యిప్పించి అందుకగు ఖర్చు యావత్తు గవర్నమెంటే బాధ్యత వహించునో అపుడే మనము స్వరాజ్యము పొందినట్లు భావించవలెను. కాంగ్రెసువారు అట్టి స్వరాజ్యము కొరకే పాటుపడుచు అనేకులు జైళ్లకు వెళ్లుచూ ప్రాణములుగూడ అర్పించు చున్నారు. ప్రతిదేశమువారున్నూ నిజమయిన స్వతంత్రత పొందుచున్నారనగా యిట్టి సౌకర్యములు పొందుచున్నారని మనము నమ్మవలసియున్నది. ప్రతిదేశము వారున్నూ నిరుద్యోగులకు యిన్నివిధములగను సౌకర్యములు కలిగించుటకు ప్రయత్నముచేయుచూ ఎప్పటికప్పుడు దేశములో యెంతమంది నిరుద్యోగులున్నారో ప్రతివారమున్ను లెక్కలు తయారుచేసి ప్రజలకు తెలియబరచు చున్నారు. మనదేశములో మనగవర్నమెంటువారు అట్టిపని చేయుటలేదు.

మనదేశముయొక్క భవిష్యత్ యువకులపై ఆధారపడియున్నది. యువకులు నిజమయిన స్వరాజ్యముకొరకు ఎపుడు పాటుపడెదరో అపుడు వారియొక్క శక్తిని ఎవరున్నూ ఆపు చేయలేదు. స్వరాజ్యముగూడ వెంటనే వచ్చును. 6 సంవత్సరములక్రితము జవహరిలాల్ నెహ్రూగారికి నేను ఒక ప్రోగ్రాము వ్రాసి పంపియుంటిని. 7 గ్రామములకు ఒక ప్రచారకుడుచొప్పున 7 లక్షల గ్రామములకు లక్ష ప్రచారకులను ఏర్పాటుచేయవలసినదిగను వారు యీగ్రామములలో విద్య, ఆరోగ్యము, ప్రజల యిబ్బందులు గవర్నమెంటు అధికారులకు తెల్పుట మొదలుగాగల పనులు చేయుచుండి ప్రజలలో కలసిపోయి పనిచేయుచున్నచో ప్రచారము బాగుగా జరిగి స్వరాజ్యము సంపాదించుట మిక్కిలి సులభమయినకార్య మగునని చెప్పియుంటిని. నేను యిపుడున్ను అదే పని 5 లేక 10 సంll గనుక ఏర్పాటుచేసుకొని చేసినచో మనము త్వరలోనే ఫలితము పొందగలము. ఇదేవిధముగా రష్యా దేశమువారు వారి దేశములో ఒక పద్ధతి ఏర్పరచి పనిచేసియున్నారు.

లీగు ఆఫ్ నేషన్సును చూడుడు. అందుకు మనము ప్రతి సంవత్సరము 8 లక్షల రూపాయిలు ఖర్చుపెట్టుచున్నాము. వారు ఏమిన్నీ చేయలేకున్నారు. మనదేశములో 2 లక్షల 25 వేల చదరపుమైళ్ల భూమి గయాళంగా యున్నది. యీ భూమినంతనూ వ్యవసాయములోనికి తీసికొనివచ్చినచో నిరుద్యోగము చాలవరకు తగ్గి చాలమందికి తినుటకు తిండి గల్గును.

50 సంllనుండి మనదేశములో రైళ్లు నడచుచున్నవి. నేడు యీ రైళ్లలో 10 లక్షల కుటుంబములు పనిచేయుచున్నవి. కాని యీ రైళ్లకు కావలసిన యావత్తు పరికరములు మనదేశమునకు ప్రభుత్వము యితరదేశములనుండి దింపుచున్నది. ఆ సామగ్రిని అంతనూ మనదేశమునందే తయారుచేయుట ప్రారంభించినచో మరి 10 లక్షల కుటుంబములకు జీవనము కల్గును. దేశములో సైన్యమునకు 60 కోట్ల రూపాయిలు ఖర్చుపెట్టుచున్నారు. మనము సైన్యముపై యీడబ్బు ఖర్చుపెట్టనిచో దేశమునకు ఎంతో ఉపకారముచేసేవారము అగుదుము. సైనికులుగా మనవారే అనేకులుచేరి పనిచేయవచ్చును. 20 వేల రూపాయిలు యిచ్చినను వైసురాయికి సెలకు జీతం చాలుట లేదు. మన గవర్నమెంటువారు యిట్టివిధముగా డబ్బు ఖర్చులు పెట్టుచున్నచో మన దేశములో తిండి ఎట్లు ఉండును?

ఐర్లాండు, ఈజిప్టు దేశములు చాలకాలము నుండి దేశముకొరకు పాటుపడుచుండి నేడు స్వాతంత్ర్యమును పొందుటకు సాధించినవి.

కనుక ప్రజలు జాతిమతవివక్షలేకుండా యావన్మందియు కార్మికసంఘములుగూడ కాంగ్రెస్‌లో జేరి పనిచేసిన కాంగ్రెసు కు జయము తప్పక కలుగునని చెప్పి తమ యుపన్యాసమును ముగించిరి. సభ అంతటితో సమాప్తమయినది.

## ఆంధ్రగీర్వాణ విద్యాపీఠము, కొవ్వూరు

ఆం. గీ. వి. పీఠమునకు చెందిన శ్రీ వాడేపు జోగాయమ్మ వేదశాస్త్రకళాశాల జూన్ 15 వ తేదిని తెరవబడును. నాలుగుభాషలు (ఆంగ్లాంధ్ర హిందీ సంస్కృతములు) నిర్బంధ విషయములు గను ఆయుర్వేదముగాని స్మార్తముగాని యభిమాన విషయముగను స్వీకరింపబడును. ఆయుర్వేద మహామండలి వారి శిక్షణ పరీక్షలకు కూర్చ చెప్పబడును. 16 సంవత్సరములు నిండనివిద్యార్థులాయుర్వేద శాఖలో చేర్చుకొనబడరు. విద్యార్థులు వండుకొని తినవలెనను నియమము తొలగింపబడినది. జూన్ 25 వేదికి పిమ్మట విద్యార్థులు చేర్చుకొన బడరు.

జటావల్లభుల పురుషోత్తం ఎం. ఏ.
ప్రిన్సిపాల్

## విశాఖపట్టణ జిల్లా కాంగ్రెసు సంఘము

విశాఖపట్టణ జిల్లా కాంగ్రెసుసంఘ కార్యనిర్వాహకవర్గ సభ ఈనెల తే 12 దిని నరసపట్నములో జరుగును.

రామకృష్ణ పరమహంస,
ప్రధాన కార్యదర్శి.

# పూర్ణారోగ్యమును పొంది

## 100 సం॥ జీవించుటకు

### కొన్నిమార్గములు

1. నేను నూరుసం॥ జీవించెదను. అనిదృఢముగానమ్ముము. అట్లేజరుగును. యీ మంత్రమునే పఠింపుము.

2. నీ ఆరోగ్యమునకునీవేకర్తవు. నీ ఆరోగ్యము ఇతరులనుకూడ చేటుచును. అట్లే నీఆరోగ్యము ఇతరులకు తప్పక మేలుచేయుచును. కనుక ఆరోగ్యమును పొందునూత్రములను పట్టుదలతో ఆచరింపుము.

3. సదాఉల్లాసచిత్తముకలిగి యుండుము ఏది ఎట్లుపడ చిననునీ ఉల్లాసజండానుఎగురవేయుము.

4 ధైర్యమే భూషణము కాన సదాధైర్యవంతుడ వగుము.

5. సృష్టికర్త, తండ్రి, దయామయుడు, దాత అయిన భగవానుని సదామనస్సునందు ప్రార్థింపుము. ఆయన నేనమ్ముము. ఆయనకర్పణబుద్ధితో చేయుము. కొంతకాలమునకు నీకుశాంతి చిత్తమేర్పడును. సుఖివగుదువు. అంగాయు మేలగును. ఇందు సందేహము లేదు. నమ్మిచెడినవారు లేరు.

6. సదాయితరులకు మేలుకోరుము, నీకు నూమేలు కలుగును.

7. కేవలజామునసే మేలొక్కనుము.

8. నీదేహమును కట్టుబాట్లయం దుంచుము. పనులన్నియు వేళకు చేయుము. అట్లు చేయుటచే దేహము మంచి అలవాట్లకు లోనగును.

9. కాలకృత్యముల తీర్చి వ్యాయామమును చేయుము. వ్యాయామము దేహమును దిట్టపరచును, జాతీయతను వృద్ధిపరచును. నీకు అతీతమైన ధైర్యము నిచ్చును. కాన విధిగా వ్యాయామమును చేయుము. ఈయట చాల మంచిది.

10. యోగాభ్యాసము సర్వదా శ్రేయస్సునిచ్చును. లోపములను దిద్దును. దీర్ఘాయువుకు తోడ్పడును వయస్సును కాపాడును యౌవనత్వమును నిల్పును. వార్ధక్యమును పాఱదోలును. సర్వాంగాసనమును, యోగాసనము చేయుము. ప్రాణాయామమును అభ్యసింపుము. దేహములో పెరుగుచున్న క్షయ, మొదలైన వ్యాధులు నశించును. వ్యాధినిరోధక శక్తి పెరుగును.

11. స్నానమునకు ముందర ఒక మూతక తుండుతో దేహము నంతను మాలీసు చేయుము. అట్లు చేయుటచే చర్మమునందు చురుకుదనమేర్పడును.

12. సూర్యోదయమునకు పూర్వమే చన్నీటి స్నానము చేయుము. యీ స్నానమువలన పరిశుభ్రత మనో ఉల్లాసము. బిత్తిశాంతి కలగుటయే గాక జీర్ణావయశ్యాసాశయములు బాగుపడును.

13. ఉదయమున చన్నీటి పానీయ మేశ్రేష్ఠము. ఎట్టిఆహారమునకు అనవసరము. కాఫీ, టీ, లకు ఆరోగ్యమును కోరువారికి తావులేదు. ఫలరసములు పుచ్చుకొనుట శ్రేష్ఠతరము. లేదా నిమ్మపండు ఉదకము త్రాగుము. ఏదియైన కఠినమైనపని ఉన్నయెడల, బజ్జిగ, తిమిదె జావలతో సరిపోల్పతగిన పదార్థము లేవు.

14. నీఆహారము జాగరూకుడవై శ్రద్ధతో గమనించవలెను. తెల్లమరబియ్యము, సగ్గుబియ్యము, మైదాపిండి, తెల్లపంచదార మొదలైన పదార్థములయందు విటమినులు అనగా జీవసత్తాలు లేవు. పోషకపదార్థములు నశించినవి. ముఖ్యమైన విటమిన్ బిలేనేలేదు. కాన దంపుడు ముడిబియ్యమును, ముడిపప్పులను, ముడిగోధుమ పిండిని వాడుము. కూరగాయలు, పండ్లు, సమృద్ధిగా ఉపయోగింపుము. ఆకుకూరలు చాలా శ్రేష్ఠతరము. పచ్చివిగా తినతగిన కూరలు కల్పతరవులు, ఉదా॥ దోసకాయ, టోమాటో (రామములక్కాయి) చాలా అద్భుతముగా పనిచేయును. కూరలు ఎన్నడును చెక్కుతీయకుము వండి వార్చకుము, గంజివార్చి అన్నమును పిప్పిచేయకుము. నీదేహమునకు కావలసిన అనేక విధములైన లవణములు వగైరాలు యీకూరయందే కలవు. మఱువకుము.

15. అప్పుడప్పుడు ఉపవాసము చేయుము. అట్లుచేసి జీర్ణావయవమునకు విశ్రాంతినిచ్చి ప్రాణశక్తిని వృద్ధిచేయుము. ఉపవాసముతో సరిపోల్పతగిన రాజబాట యింకొకటి వ్యాధులయందు లేదు.

16. అపుడప్పుడు ఫలముల నేతిని యుండుము. అందు ముఖ్యముగా రసవంతమైన ఫలములను, నిమ్మనీరు రక్తమును పరిశుభ్రము చేయుము.

17. మాంసాహారమును వర్జింపుము. బలకరములైన ఆహారములలో కొబ్బరి, బాదము, వేరుసెనగ పిస్తా, అక్రూట్, జీడిమామిడి, వగైరాలు, ప్రథమము లైనను వీటిని కొద్దిగా బాగుగా నమిలి తినవలయును. అప్పుడే పూర్తి అయిన మేలు కలుగును. కాని బలకరములైన ఆహారములతో పాటు కూరలు, లేక పండ్లును ఉండవలెను. ఇదియే ఆహార రహస్యము.

18. వనములయందు, తోటలయందు నివసించుట చాలమంచిది. లేదా పూర్తి అయిన గాలి వెలుతురుగల ప్రదేశముల యందుండుము. సూర్యభగవానుని శక్తియే మన ఆరోగ్యమునకు మూలము. సమస్త ప్రాణికోటికి ఆరోగ్యకర్త. ఎట్టి వ్యాధులనైనను నశింప చేయగలశక్తి గలదు. కాన ఎండయందు విహరించుటకు జంకకుము. అట్లే వెన్నలయందు కూడ సంచరింపుము. ఆరోగ్యవంతుడవు కమ్ము.

వి. మురహరి రావు,

# నిడుబ్రోలు దొమ్మినేరము

మద్రాస్, జూన్ 8:—

ఎం. సుబ్బయ్య ఇంకొక 13గురు దొమ్మినేరమునకు గాయమునుకలగజేసినందులకును ధాన్యము దొంగిలించినందులకును శిక్షితులై, వీరి తరపున అడ్వకేటులు బచ్చు జగన్నాథదాసు, సుపర్ల సూర్యప్రకాశంగార్లు క్రిమినలు రివిజన్ పిటిషనును హైకోర్టులో దాఖలుచేసిరి.

### నేరముయొక్క వివరములు

గత జనవరి 4 తేదిని నిడుబ్రోలులో ఒక పక్షమునకు చెందిన సుబ్బయ్య మున్నగువారు ఆ గ్రామములో ప్రతికక్షిదారుడగు సూరయ్యయను వానిని కొట్టుటకు చేరిరనియు రాత్రి 11 గంటలకు సూరయ్యతండ్రి కళ్లములోని కేగి చూడగా సూరయ్య లేకపోయెననియు అందుమీద వారు సూరయ్య తండ్రిని సూరయ్య సోదరుని గొట్టిరనియు ధాన్యపుమూటలను గొంపోయిరనియు, ఫిర్యాదీ వాదము. దానిపైన పూర్వోదాహృతంబైన నేరములను వారిపై మోపిరి. పొన్నూరు పబ్ మేజిస్ట్రేటు వారిని విచారించి శిక్షించెను. 9 మొదలు 10 నెలలవరకు శిక్షను విధించెను. ఒంగోలుజాయింటు మేజిస్ట్రేటుకు వీరు అపీలుచేసికొనగా, క్రింది కోర్టుతీర్పును ఖాయపరచిరి. కాని శిక్ష అనుభవించవలసినకాలమును 3 నుండి ఆరుమాసముల వరకు జాయింటు మేజిస్ట్రేటుతగ్గించెను. సత్ప్రవర్తనకుకూడ పూచీకత్తులనీయవలెననిరి. ఈతీర్పుపైన హైకోర్టులో రివిజనుపిటిషనును దాఖలు చేసిరి. 6 మొదలు 14 ముద్దాయిలకుసంబంధించిన పిటిషనును హైకోర్టు అంగీకరించెను. మొదటి అయిదుగురు ముద్దాయిలపిటిషనును త్రోసివేసిరి. 6 మొదలు 14 ముద్దాయిలవరకు జామీనుమీద విడుదలచేయుటకు ఉత్తరువీయబడెను.

## ఇండో-జర్మను హోమోపతికురిచ్యూ

ఫ్రాన్సిసుక్లీను అండుకంపెనీ
పోస్టుబాక్సు 2267, కలకత్తా

1937 మార్చి ఏప్రిలు నెలలలో మొదటిసంపుటము 5 వ సంచిక ఇంగ్లీషులో వెలువడినది. దీనికి జర్మనీలో డాక్టరు మాదూ అండు కోవారు (రడీబ్యులు-డ్రెస్డెను) పబ్లిషర్సు. ఈసంచికలో 17 మొదలు 111 వరకును 40 పేజీలు గ్లేజు కాగితములపైని ముద్రింపబడెను. దీనిలో ఆరు వ్యాసములున్నవి. డాక్టరుమాదూ, డబ్ల్యు హెచ్. క్లాస్లరు, ఓడెనుబర్గులోనున్న క్లాస్లరు గృహము, క్లాస్లరు స్మారకచిహ్నము, మున్నగు పటములుగూడ దీనిలోనున్నవి. మందులను గురించియు ఇతరవిషయములను గురించియును తెలియగోరువారు పైన తెలుపబడిన అడ్రెసుకు కలకత్తాకు వ్రాయవలెను.


అది నిజమైన సంగతి—

లిస్టరిన్ టూత్ పేస్టు పండ్లమీది మురికిని పాచిని అతిస్వల్పకాలములో పోగొట్టునను నది నిజమైన సంగతి. అయినప్పటికి దానిని నిరభ్యంతరముగా వాడవచ్చును.

...నోటికి మంచి సువాసన నొసంగును

LISTERINE TOOTH PASTE

నాపితము 1913. ప్రత్యేకత్వ చిహ్నము ORNAMENT
కరంయందు చబిలదాన అండసన్,
నగలవర్తకులు
175, చైనాబజారురోడ్డు, మద్రాసు.

మూలవ్యాధి శాశ్వతముగా నశించును.

నెత్తురుపడుట ఆపును, మూలవ్యాధియే స్థితియందున్నను మాన్పును, జగద్విఖ్యాతిగాంచిన వైద్యులచే సిఫార్సు చేయబడినది. వైద్యశాలలందును చికిత్సాలయములందును ఉపయోగింపబడుచున్నది.

హాడెన్సా

మూలవ్యాధికి తత్సంబంధీక వ్యాధులకు త్వరితమైనట్టి క్షేమకరమైన మందు. చికిత్స (operation) చేయనవసరము లేదు.




మద్రాసు స్టాకిస్టులు:—దాదా & కో, 52, నయనప్పనాయక్ వీధి, మద్రాసు.

# అలసటను, నిరుత్సాహమును మాంద్యమును, పారదోలుడు

ఒకప్పుడు అట్టికాలము రావచ్చును. ఋతువు మారగనే దేహతత్వముగూడ మారిమాంద్యముగా నుండుట, కొద్ది పనికే అలసట, ఆయాసము నొందుట మొదలయినవి సంభవించుకాలము ఒకప్పుడు రావచ్చును.

ఇవి అన్నియు అదివరకు పరిశుభ్రముగాను పుష్కలముగాను నున్న రక్తము చెడి, పలచనపడియున్నదనుటకు చిహ్నములు. రక్తము శుభ్రపరచుకొని, నరములకు బలముకలిగించుకొన వలెనని మీకు తెలుపు హెచ్చరికలు. మీ దేహమున కంతకు హెమోద్రాక్షోమాల్టు కావలెనని తెలియజేయు సూచనలు.

రక్తము వృద్ధిపరచి నరములకు పటుత్వమును గూర్చుటకు మీరు పూర్తిగా హెమోద్రాక్షోమాల్టుపై ఆధారపడియుండవచ్చును.

అలెంబిక్
హెమోద్రాక్షోమాల్ట్
జీర్ణశక్తిని పెంపొందించి ఆకలివృద్ధిచేయును

అలెంబిక్ కెమికల్ వర్క్సు. బొంబాయి. బరోడా. మదరాసు. కలకత్తా.

స్త్రీలకు అలంకారశోభితముగా నుండునది విసిల కుంతలములు. అందువలన వారు తమ వెండ్రుకలను ప్రతిరోజు నూనెరాచి దువ్వుకొనుచుండవలెను. కాస్టోరోల్- శ్రేష్ఠమైన తలనూనె. ఎంతబల్ల ననగా, అది వెండ్రుకలు మృదువుగాను మెరుసుగాను నుండునట్లు చేయును పగులు తుమ్మెద రెక్కలవలె నల్లగా నుండును. మెదడు చల్లగా నుండును. కాస్టోరోల్ కేవలము పరిశుద్ధమైన ఆముదముతోను, వెండ్రుకల ఆరోగ్యమునకు మెదడుకు లాభమొనగూర్చు యితర వనమూలికలతోను తయారుచేయబడినది

కాస్టోరోల్ తయారుచేసినది.

The Calcutta Chemical Co., Ltd.

వైద్యమయూఖ
(REGD)
సోమలపట్టెము సోమేశ్వర
దివ్యామృతము
ముఖ్యమైన ఉపయోగం
మలబద్ధకాయుర్వేదకమైనది!
107 సంవత్సరాల నుండి

వసంతకుసుమాకరము
అతిమూత్రము, మధుమేహము
రాచకురుపులకు దివ్యౌషధము
తులం రు 20-0-0 కేవలగుణ ఔషధము
వెంకటేశ్వర ఆయుర్వేదనిలయము
బ్రింటలూరు, అలమూరు పోస్టు, గుంటూరు

తలకు రంగు వేయకుడు

ఈ నూనెను వాడినచో తెల్లబడిన వెండ్రుకలు తుమ్మెద రెక్కలవలె నల్లబడును. లేనిచో ఖరీదుకు రెండింతలు సొమ్ము వాపసు చేయబడును. ఇది బాగుగా పనిచేసినట్లు నిరూపించు సర్టిఫికెట్టు కలదు. తలకొంచెము తెల్లబడిన రు 5/- లు సగముకంటె యెక్కువ తెల్లబడినచో రు 9/-లు. ఉత్తర ప్రత్యుత్తరములు ఇంగ్లీషులో వ్రాయుడు.

Bal Kala Stores,
P. O. Kansi Simri (Darbhanga.)

మానస్రోల్లాసినీ
మాత్రలు
30 మాత్రలు 0-10-0
(పది అణాలు)

చెలసులభము! గుణ మధికము!
(పోస్టుఖర్చులు ప్రత్యేకము)

శరీరములో ఉష్ణాధిక్యముచే కలిగెడి పైత్యకాసలకు ఈమాత్రలు దివ్యామృతము. అజీర్ణము, అరుచి, ఆవులింతలు, అగ్నిమాంద్యము, (మందాగ్నము) చెక్కిళ్లు, సర్వాంగములయందు జలతుయము, పిక్కలు, పార్శ్వములు, శిరస్సు, వ్రేళ్లు, అస్థులు మొదలగు నానియందు గలిగెడి నొప్పులను బోగొట్టి రోగమును మంచి ఆరోగ్యమునకు తెచ్చును

ఈ మాత్రలు మహావాత నొప్పులను వెంటనే మాన్పును ఇందు అనేక ఓషధులు చేరినవి. అనుభవ ఔషధ మగుటచేత పరమహంసక్రియ యని చెప్పవచ్చును. ఒక సారి వాడిచూచి నిజము తెలియగలదు.

చిరునామా:—
ఆయుర్వేద వైద్యనిలయం,
ఎలకట్టులు, నిడుమోలుపోస్టు, (కృష్ణాజిల్లా)

## బరంపురం లేఖ

### శ్రీమతి నెట్టిమి వెంకటలక్ష్మీబాయమ్మగారి దానములు

(స్వకీయవిలేఖరి)

బరంపురం, జూన్ 5:—

శ్రీ॥ శే॥ రావు బాబు నెట్టిమి రామమూర్తి నాయుడుగారి సతీమణి శ్రీమతి వి. ఎల్. బాయమ్మగారు బరంపురంలో పెద్దపోస్టుఆఫీసు వెనుక చర్చిరోడ్డుమీద రూ॥ 40000 భవనము నిర్మాణము చేయించిరి. దీని గృహ ప్రవేశోత్సవము మొన్న జూన్ 3-వ తేదీ సాయంకాలము 5-30 గంటలకు జరిగినది "స్త్రీసమాజము"వారికై యీ భవనము నెలకొల్పబడినదనియు, జాతి మతకులపక్షభేదములు లేక సకల మగు స్త్రీజనమును తమ అభివృద్ధికి సాంఘిక ఆధ్యాత్మిక ఆర్థిక కార్యక్రమములు సమావేశములు జరుపుకొనుటకీ భవనము ఉపయోగించుకో వచ్చునియు త్వరలోనే యీ భవనమందు రాట్నములు నూలు వడకు సామాను అంతయు ఉంచబడునని యు బీదలగు హరిజనుల కొరకు బట్టలు దేయించుటకు ఆ వడుకునూలు ఉపయోగింతుమనియు శ్రీమతి బాయమ్మగారు తమ ఆదర్శములను వెల్లడించిరి. పవర్ణ, అవర్ణభేదము లేక స్త్రీలు పురుషులను అసంఖ్యాకముగ యీ గృహప్రవేశ ఉత్సవమున పాల్గొని దక్షిణ తాంబూలము, మామిడిపండ్లు, అరటిపండ్లు, పాయసమును స్వీకరించిరి బ్రహ్మశ్రీ జయంతి అప్పన్న సిద్ధాంతిగారును వారి సతీమణియు యీ గృహ ప్రవేశోత్సవమును చేయించిరి. ఈ సందర్భమున బాయమ్మగారు బరంపురం పట్టణ హరిజన సేవాసంఘమువారు నడుపుచున్న రాత్రిపాఠశాలకు 5 రూపాయిలు దానము యిచ్చిరి.

జూను 2 వ తేదీ సాయంకాలము 6 ఘంటలకు శ్రీమతి నెట్టిమి వెంకటలక్ష్మీబాయమ్మగారును, బ్రహ్మశ్రీ జయంతి అప్పన్న సిద్ధాంతిగారును, వారి సతియు తమ్మయ్య చెరువుగట్టుక్రిందనున్న హరిజనుల వీధులకు వెళ్లి, 2 బస్తాలబియ్యము 10 రూపాయలును సుమారు 160 మందికి యింటియింటికి ఒక్కొక్క సేరు బియ్యమును ఒక అణాయు పంచిపెట్టిరి.

బొబ్బాది అప్పలస్వామిగారి వీధియందున్న హరిజన భజనమందిరముయొక్క నేల అంతయు గచ్చు సిమెంటును చేయింతునని బాయమ్మగారు వాగ్దానమిచ్చిరి. గాడీఖానా వీధియందలి హరిజన రాత్రిపాఠశాలను నిర్వహించుటకు అవటనున్న మందిరము మరమ్మతుకు, కప్పువేయుటకును పరిపడు సామానులను యిప్పింతునని బాయమ్మగారు వాగ్దాన మిచ్చిరి. జూను నెల 26 తేదీని బరంపురంలో జరుపదలచియున్న హరిజన సభా సభికుల జనోత్సవముగా జరుగునట్లు చేయుటకు తోడ్పడుటకు శ్రీ సిద్ధాంతి గారును, శ్రీమతి బాయమ్మగారును దయతో వాగ్దానము లిచ్చిరి. బరంపురం పట్టణ హరిజన సేవాసంఘమువారు వీరికి కృతజ్ఞులగ నున్నారు.

### ట్రంకుహత్యకేసు వాయిదా

ఛత్రపురం పబుడివిజలు మేజిస్ట్రేటుగారు ఆర్డర్లు తీర్పులకు నేటికి వాయిదా వేసిన నూకరాజు హత్యకేసు మరల 10 వ తేదీకి వాయిదా పడినది. మేజిస్ట్రేటుగారు హఠాత్తుగా సెలవుమీద వెళ్లవలసి వచ్చి, యింకను తిరిగి రాకపోవుటయే కారణము.

## శ్రీ మధ్వ సహస్ర నామావళి గ్రంథకర్త

కే. రాజారావుగారు బి. ఏ. ఎల్. టి. 23 బిగ్‌స్ట్రీటు, ట్రిప్లికేను, మదరాసు

శ్రీమన్మధ్వ సహస్రనామావళి - ఆను గ్రంథము మధ్వమతస్థు లందరికిని ముఖ్యతమము. మధ్వ విజయము పారాయణ చేయుటవలన కలుగు ఫలము యీ సహస్ర నామములను పారాయణం చేయుటవలన గూడ మధ్వ విజయమును పారాయణ చేయుటకు కనీస మైనాలుగు గంటలకు తక్కువ పట్టదు. ఈ సహస్ర నామములను ఒకటి రెండు గంటలలోనే పారాయణం చేయవచ్చును. అని రీతులలో నున్నది. ఈ గ్రంథము నాగరి అక్షరములలోను తెలుగు అక్షరములలోను గూడ ముద్రింపబడెను గుత్తివాస్తవ్యులగు భాగవతశిరోమణి ఎం. నాగేశాచార్యులవారు దీనిని సంస్కృతభాషలో విరచించిరి. తులసీమిట్ట శ్రీ మధ్వవైభవ సీరీసు యను గ్రంథమాలకు సంపాదకులగు కే. రాజారావు బి. ఏ ఎల్. టి. గారు దీనిని ముద్రించి ప్రకటించిరి. దీ పైని శ్రీ మధ్వాచార్యులవారి పటమున్నది ఇది శ్రీ మధ్వజయము ననుసరించియే గ్రంథంబడినది. నాగరి అక్షరములు తెలిసినవారు నాగరికిని గ్రంథమును, తెలుగు అక్షరములు తెలిసినవారు తెలుగులిపిగ్రంథమును తెప్పించుకొనవచ్చును. వెల నాలుగణాలు. నాగరిలిపిలో 54 పేజీలు, తెలుగులిపిలో 58 పేజీలును ఉన్నవి. మైలాపూరు రాజారావుగారి శిష్యులు మధ్వవైభవలక్ష్మిట్ట తిరుపతియనిగాని, వాణిప్రెస్ అండియార్పేట మదరాసులనిగాని వ్రాసిన, ఈ గ్రంథము లభించును.

## గుడివాడ

(స్వకీయవిలేఖరి)

### సహకారవిద్యాప్రచారము

గుడివాడ, జూన్ 5.—

గ్రామపరపతి సంఘముల పంచాయతీదార్లు ప్రయోజననిమిత్తము, చెన్నపురి రాష్ట్రీయ కో-ఆపరేటివు యూనియను, కృష్ణా కో-ఆపరేటివు బ్యాంకువారల యాజమాన్యమున ఏర్పాటుచేయబడిన సహకార విద్యాప్రచారము యీ తాలూకాలో సీనియరు సూపర్‌వైజరు శ్రీయుత సింగరాజు సోమసుందరరావు పంతులుగారిచే ప్రారంభింపబడెను. ప్రథమమున అడ్డాడ కేంద్రమునందు ఉపన్యాసములు ఏర్పాటుచేయబడెను. శ్రీయుత భోగరాజు వెంకటరత్నం పంతులుగారు ప్రారంభోత్సవమును జరిపిరి. పిమ్మట శ్రీయుతులు చిట్టా సుందరరామయ్య బి. ఏ. బి. యల్., పురాణం సూరిశాస్త్రి బి. ఏ., కాశీనాథుని పూర్ణమల్లి కార్జునుడు యం. ఏ. బి. యల్ యం. యల్. సి. గారలు 'కోఆపరేటివు స్టోర్సు' 'సమష్టి క్రయవిక్రయ సద్ధతి', 'అన్యదేశములందలి సహకారోద్యమము' మొదలగు విషయములగూర్చి యమూల్యవిషయముల నెరుకపరచుచు మహోపన్యాసముల గావించిరి. శ్రీయుత సోమసుందరరావుగారు కో-ఆపరేటివు ఆర్టు, బైలాలు మొదలగు వానినిగూర్చి యుపన్యసించుచు పంచాయతీదార్లకు నిత్యవ్యవహారములందు కలుగు సంశయములను నివారించిరి.

పిమ్మట నందిపాడ కేంద్రమునందు తరగతులు ఏర్పాటుచేయబడెను. ప్రారంభదినమున బెజవాడ సర్కిలు కోఆపరేటివు డిప్యూటీ రిజిస్ట్రారుగారు కూడ విచ్చేసియుండిరి. కృష్ణాబ్యాంకు అధ్యక్షులగు శ్రీయుత కాళీపట్నపు నరసింహమూర్తి, గుడివాడి యూనియన్ ప్రెసిడెంటు గడ్డమణుగు వెంకటఅప్పారావు పంతులు, సి. హెచ్. అప్పారావుగారలు మొదలైనవారు సహకార విషయములగూర్చి యుపన్యసించిరి. నాన్ క్రెడిట్ సంఘములు విరివిగ స్థాపింపబడవలెనని వీరు హెచ్చరించిరి అడ్డాడలో శ్రీయుత వీరపనేని బసవయ్యచౌదరిగారు మాటలాడుచు గ్రామపరపతి సంఘములు ధాన్యపుకొట్లను కట్టించవలెననియు, ఆవిధముగ ధాన్యమును నిలువజేసి మంచిధరలో విడుదల చేయుటచే సభ్యులకు నుపకార మొనర్పగలవనియు జెప్పిరి. కైకలూరు తాలూకాలో ప్రచారము చేయుటకు ప్రయత్నములు చేయబడుచున్నవి.

## శ్రీసంపూర్ణ ఉత్తర ఖండయాత్ర

### గ్రంథకర్త-అల్లూరి నారాయణ " జు గారు, పోడూరు, గుంటూరుజిల్లా

ఈగ్రంథకర్త ఇండియాలో ఉత్తరమునందలి బదరీక్షేత్రమును, తూర్పునందలి శ్రీ జగన్నాథమును, దక్షిణమునందలి రామేశ్వరమును, పశ్చిమమునందలి ద్వారకయను పుణ్యక్షేత్రములలో నాగ్రగణ్యములై యున్నవి గాన వీటికి చారుదామే అను పేరు యేర్పడినది. ఈగ్రంథకర్త బదరీక్షేత్రమును తప్ప తక్కిన మూడుక్షేత్రముల నిదివరకే సేవించెను.

1-4-1936 వ తేదీని గ్రంథకర్త అల్లూరి నారాయణరాజుగారు తన 29 వ యేట 70 సంవత్సరములు వయసుగల తన జనకులగు గంగరాజుగారిని తోడ్కొని శ్రీహరి కరుణవలన బదరీయాత్రను పూర్తిచేసుకొని మరలస్వగ్రామమునకు రాగలిగిరి. ఇందులకు వారికి 200 రూపాయిలు మాత్రమే వ్యయమయ్యెను. బదరీయాత్రచేయుట చాల కష్టమనునది దుర్లభిప్రాయమని స్వానుభవమువలన రాజుగారు తెలుసుకొనియుండుటచే ఇతరులు బదరీయాత్ర చేయునట్లు ప్రోత్సాహపరచుటకై తమ అనుభవములను వెల్లడించుచు యీగ్రంథమును వ్రాసిరి. ఉత్తర యాత్రలకును అనగా యమునోత్తరి, గంగోత్తరి, కేదారనాథు, బదరీనాథు, బ్రహ్మకపాలము మున్నగు యాత్రలను చేయగోరువారికి చైత్రశుద్ధ పాడ్యమి మొదలు శ్రావణ బహుళ అమావాస్యవరకును అనుకూలమైన కాలము. ఉదయమున 10 గంటల తరువాత నడువగూడదు. మధ్యాహ్నము 3 గంటల తరువాత చీకటిపడువరకును మరల నడువదగును. రాత్రిళ్లు నడువగూడదు. రోజుకు 10-15 మైళ్ల కంటె హెచ్చుగా నడువగూడదు. ఈ గ్రంథమునకు అవ్వారి హనుమత్యుగారు పీఠికను వ్రాసిరి. దీనిలో 44 పేజీ లున్నవి. హరిద్వారమునుండి బదరీనాథునకు 183 మైళ్లు 5 ఫర్లాంగులమార మున్నది. మధ్యమధ్య మకాము చేయుట కేర్పరుపబడిన స్థలములను చట్టీలనియందురు దీనిలో చట్టీల పట్టిక యును ఒక యాత్రాస్థలమునకును మరియొక యాత్రాస్థలమునకును గలదూరమును చట్టీల సంఖ్యయును గూడ వివరింపబడెను. సంపూర్ణ ఉత్తరయాత్రా మార్గమును తెలుపుపటము బదరీనారాయణస్వామి (బదరీశ పంచాయతనము) పటమును గ్రంథకర్తయును ఆయనతండ్రియును యాత్రకనరించుచున్నపుడు తీయబడినపటమును దీనిలోనున్నవి. ప్రయాణపుఖర్చులు ఔషధములు యాత్రాదుస్తులు పరికరములు యివిగూడ దీనిలోవివరింపబడెను ఈయాత్రలను చేయువారి కిది చాలఉపయోగకరమైనది. లేటతెలుగు మాటలలో వ్రాయబడెను.

## శ్రీలక్ష్మీసేవాసదనము, ఏలూరు

### ధర్మం వసూలు రు 678

ఈ దిగువ విశాళములు కృతజ్ఞతతో నందుకొన్నాము. యిందుకు మా వందనములు.

మ॥ రా॥ శ్రీ

రూ.

100. రా॥ బి॥ మోతే గంగరాజుజమీందారుగారు (ట్రస్టి)లోగడ రు 500 లు గాక తిర్గి-
100. రా॥ బి॥ మోతే నరసింహారావు జమీందారుగారు (ట్రస్టి) లోగడ రు 100 గాక
100. మోతే కృష్ణారావు జమీందారుగారు (శెక్రటరీ)
116. నూది లక్ష్మీన్నరసింహంగారు
116. మాజేటి శేషగిరిరావుగారు.
116. పానిశెట్టి నారాయణగారుగారు.
30. తిల్లాప్రగడ పానకాలు రావుగారు (హైకోర్టు వకీలు) మెంటువాయిదా.
678. వరళ.

మద్దుల వెంకటచినరాజు,
వైస్ ప్రెసిడెంటు.

## బెజవాడ

### కాలేజి ప్రారంభింపబడుట

(స్వకీయవిలేఖరి)

బెజవాడ, జూన్ 8:—

ఈ పట్టణమునందు వచ్చేనెల మొదటితేదినుండి శ్రీ వుయ్యూరు రాజాగారిచే స్థాపించబడనున్న శ్రీ రాజా రంగయ్యప్పారావు కాలేజికి ఆంధ్ర విశ్వవిద్యాలయముయొక్క సిండికేటు వారిఆజ్ఞ యొసంగబడినట్లు రూఢిగ తెలియవచ్చినది.

### శ్రీ పి. శేషాద్రి యం. ఏ. గారు

అజ్మీరు, జూన్ 7:—

అజ్మీరు గవర్నమెంటు కాలేజి ప్రిన్సిపాలుయగు శ్రీ పి. శేషాద్రి యం. ఏ. గారిని ఇండియా గవర్నమెంటు ప్రతినిధిగా రాబోవు ఆగస్టు 2 నుండి 7 వ తేదీవరకు టోకియోలో జరుగు ప్రపంచవిద్యాసమావేశమున హాజరగుటకు ప్రభుత్వమువారు నామినేటుచేసిరి. వీరు ఇండియానుండి వెళ్లు యితర ప్రతినిధుల నాయకులుగానుండుదురు. జపాను దేశముయొక్క విద్యావిధానమును తెలిసికొనుటకు వీరక్కడ యత్నించెదరు. టోకియోలో జూలై 29,30,31 తేదీలందు జరుగునట్టి జూనియరు రెడ్ క్రాస్ సమావేశమున ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీయొక్క ప్రతినిధిగాకూడ వీరు సొసైటివారచే నామినేటుచేయబడిరి. శ్రీ శేషాద్రిగారు కొలంబోనుండి జూన్ 27-వ తేదీని జపానుకు బయలుదేరి వెళ్లెదరు. తిరిగి ఆగస్టు 18-వ తేదీని వీరు కోబునుండి భారతదేశమునకు బయలుదేరెదరు.

## ప్రావిడెంటుఫండు-ఇన్సూరెన్సు స్వదేశీ కంపెనీలు

(శనివారపు సుబ్బారావుగారు)

ఆంధ్రదేశములో 1931 నుండి ప్రావిడెంటు ఫండుతో ఇన్సూరెన్సు చేసుకొను విధానమును గూర్చి తగిన శ్రద్ధకు నేనున్ను యితర మిత్రులున్ను కొంత ఆందోళన చేయగా మన ఆంధ్రదేశములోని మ్యునిసిపలు, జిల్లాబోర్డులలోని ఉపాధ్యాయులు తమ ప్రావిడెంటు ఫండుతో భీమా చేసుకొని దానివల్ల కలిగే లాభములను పొందుచుండిరి.

ప్రావిడెంటుఫండుతో ఇన్సూరెన్సుచేసుకొను ఉపాధ్యాయులు వారిమనువచ్చిన కంపెనీలలో చేసుకొనవచ్చును.

అటుల చేసుకొనవచ్చునను అనుజ్ఞను రిజిస్ట్రారు ఆఫ్ జాయింటు స్టాకు కంపెనీవారు 1935 లోనే యీ దిగువరీతిగ జవాబును యిచ్చిరి:—

"No list of approved Assurance companies is now maintained by the Government and the approval of Government is not now a condition precedent to or necessary for the recognition of the policy of or Life Assurance company. Vide G O. No. Ms 265/ Law (Education) dated 6-3-34"

ఈ పై అంశములనుబట్టి బోర్డుమెంబర్లయొక్కగాని లేక ప్రెసిడెంట్లయొక్కగాని ఒత్తిడిని లేక యే ఉపాధ్యాయులు తదితర ఉద్యోగీయులు తమ ప్రావిడెంటుఫండుతో మ యిష్టంవచ్చిన కంపెనీలలో భీమా చేసుకోవలెను కాని స్వదేశీ కంపెనీలలో భీమాచేయుడం అగత్యమని వేరుగ చెప్పవలెనా!

కొన్ని లోకల్‌బోర్డులలోను మ్యునిసిపాలిటీలలోను ప్రెసిడెంట్ల మెంబర్ల ఒత్తిడి యీ విషయములలోపరోక్షంగానుండిన నుండవచ్చును. అట్టిసంగతి లోకల్ సెల్ఫు గవర్నమెంటుశాఖకు తెలిపిన తగిన చర్య తీసికొందుమనే జి. ఓ. కూడా వుంది. ఈ విషయము లన్నిటిని తెలుసుకొని స్వదేశీ కంపెనీలలోనే భీమా చేయుదురు. గాక!

## ప్లీడరువృత్తిలో దుర్నడత

### న్యాయమూర్తులు న్యాయవాదిని 18 నెలలు సస్పెండు చేయుట

కలకత్తా, జూను 8:—

ప్లీడరు వృత్తిలో దుర్నీతితో మెలగిరను నేరారోపణకు కలకత్తా హైకోర్టు న్యాయమూర్తులు పక్‌రిజ్జి, ఎడ్జ్‌లగార్లు న్యాయమూర్తి అబు కాట్టెక్ ఆలక్ హాకర్‌గారిని కలకత్తా హైకోర్టు ప్రాక్టిసునుండి 18 నెలలు సస్పెండుచేసిరి. లెబర్సు పేటెండు ననుసరించి యఫ్. యల్. హోర్ కోర్టుగారు పరభాస్తుపెట్టినందున ఈసంగతి కోర్టువారికి తెలిసినది. (అ. ప్రె)

## దంపతిపూజ

(స్వకీయవిలేఖరి)

రాజమండ్రి, జూన్ 7:—

గోదావరీమండలము నందలి అన్నవరం గ్రామములో వేంచేసియున్న శ్రీ వీరవేంకట సత్యనారాయణస్వామివారికి ప్రతి సంవత్సరము వైశాఖశుద్ధ ౧౧ దినమున కల్యాణమహోత్సవము జరుగును. ఈ సంవత్సరము పదరు కల్యాణమహోత్సవము అతివైభవముగా జరిగినది. పండితులకు, మామూలుకన్న కొట్టింపుగా సత్కారములు చేయబడినవి హరికథలు, సంగీతసభలు, విద్యుత్ప్రీతులలో నడుపనవి జరిగినవి. ఈ సందర్భమున ధర్మకర్తగారగు శ్రీ రాజా యినుగంటి వేంకటరాజగోపాల రామసూర్య ప్రకాశరావు బహద్దరుగారు కవిసార్వభౌమ మహామహోపాధ్యాయ, కళాప్రపూర్ణేత్యాది బిరుదాంకితులగు శ్రీపాద కృష్ణమూర్తి శాస్త్రిగారికి, వారి ధర్మపత్నికిని దంపతిపూజ గానించి 1116 రూప్యములును, వెండి చెంబులు వల్లెములు పట్టువస్త్రములలో నడుపనవి సమర్పించినారు.

## మద్రాసు ప్రావిన్షియల్ కో ఆపరేటివు మార్కెట్ సొసైటీ లిమిటెడ్

మద్రాసు మార్కెటు ధరలు
5—6—1937

| | |
|---|---|
| **మెరపకాయలు** | |
| (తంజావూరుజిలా ముదునుండి - పట్టు కోట 500 పౌనులపట్టి) | 87-8-0 |
| డిటో (పారీ) | 84-0-0 |
| వెల్లుల్లి (కలకత్తా - తిరుపత్తూరు 500 పౌనులు పుట్టి) | 45-0-0 |
| ఉల్లిపాయలు (బళ్లారి) | 13-12-0 |
| ఉర్లగడ్డ (నీలగిరి) | |
| 500 పౌనులు పుట్టి | 32-0-0 |
| " గుండ్రనివి | 31-0-0 |
| " పోడి | 30-0-0 |
| రంగూన్‌రకము | 24-0-0 |
| బెల్లం (అంబూర్, వెల్లూరు) | |
| " ఏ " | 21-0-0 |
| " బి " | 15-12-0 |
| | మొదలు |
| | 17-8-0 |
| సొంతుకుని (కోడూరు) | |
| పెద్దవి 105 పండ్లు | 12-0-0 |
| మధ్యరకము | 8-0-0 |
| **మామిడిపండ్లు** | |
| మలిగోవా 100 పండ్లు పెద్దవి | 5-0-0 |
| " ఖావర్ " పెద్దవి | 2-4-0 |
| డిటో దిల్‌ఫసంద్ | 1-12-0 |
| బంగనపల్లి | 6-0-0 |
| నిమ్మపండ్లు 1050 పండ్లు | 2-8-0 |
| డిటో చిన్నవి | 1-4-0 |
| **అరటిపండ్లు బంగాళా** | |
| 6 గెలలు పెద్దవి | 6-0-0 |
| " మధ్యరకము | 5-0-0 |
| చిన్నవి | 4-0-0 |
| పచ్చఅరటిపండ్లు 1000 కి | 7-0-0 |
| రస్తాలీ | 8-0-0 |
| నెయ్యి 12 పీసెలడబ్బా | 20-0-0 |
| | మొదలు |
| | 24-0-0 |
| నెన్న 12 పీసెలు తెనాలిపరకు మేలు రకము | 18-8-0 |
| గుడివాడ మేలురకము | 17-12-0 |
| సామాన్యరకం | 16-14-0 |
| కుంకుడుకాయలు 500 పౌనులు పుట్టి | 42-0-0 |
| మిరియములు 1 మణుగు | 4-10-0 |
| డిటో బేడగి | 6-14-0 |
| చింతపండు (బెంగుళూరు) 500 పౌనులు పుట్టి | 31-8-0 |
| చిత్తూరు | 24-8-0 |
| పసోటాలు 100 పెద్దవి | 2-4-0 |
| సామాన్యరకము | 1-8-0 |
| చిన్నవి | 0-12-0 |
| దనియాలు (రాజమండ్రి) 500 పౌనులు | 42-0-0 |
| గుంటూరు | 38-8-0 |
| పచ్చిమెరపకాయలు 25 పౌనులుమణుగు | 1-10-0 |

## కలకత్తా షేర్ మార్కెటు

(అసోసియేటెడ్)

కలకత్తా, జూన్ 8:—

నారమరల వాటాలలో వ్యాపారము కొలది మాత్రమే జరిగెను. బొగ్గుగనుల వాటాలలో బెంగాల్సు నిలుకడగా నుండెను. తేయాకు వాటాల తలం పేలేదు. మిశ్రమములలో విశేషములు యేమియు లేవు. గవర్నమెంటు సెక్యూరిటీలు నిలుకడగా నుండెను.

### గవర్నమెంటు సెక్యూరిటీలు

| | |
|---|---|
| 3½% గవర్నమెంటు పత్రము | 95-5-0 |
| 3½% 1947-50 సంవత్సర పుబుణము | 105-12-0 |
| 4% 1960-70 " " | 110-6-0 |
| 4½% 1955-60 " | 117-10-0 |
| 4% 1948 పంజాబు బాండ్లు | 106-8-0 |

### బ్యాంకివాటాలు

| | |
|---|---|
| ఇంపీరియల్ (అర్ధిగ చెల్లించినవి) | 1514-0-0 |
| రిజ్వేరు బ్యాంకి | 126-0-0 |
| న్యూ విక్టోరియా గాబన్ (అ) | 1-2-0 |

### బొగ్గుగనులవాటాలు

| | |
|---|---|
| అమాల్గమేటెడ్ | 25-11-0 |
| బెంగాల్ | 309-0-0 |
| బొకారో రాంగరు | 16-0-0 |
| బుర్రహురు | 16-2-0 |
| సెంట్రల్ కూర్కెండు | 6-8-0 |
| చురూలియా | 1-15-0 |
| ఈస్టు ఇండియన్ | 18-12-0 |
| ఈక్విటబుల్ | 35-0-0 |
| న్యూటెట్టూర్య | 3-2-0 |
| పెంచ్ వ్యాలీ | 86-4-0 |
| రాణిగంజి | 32-12-0 |
| సెంట్ సామ్లా | 2-5-0 |
| సేంద్రాన్ | 12-8-0 |

### నారమరలవాటాలు

| | |
|---|---|
| అలయన్సు (ప్రి) | 104-0-0 |
| బార్నాగోరు | 133-0-0 |
| బెల్విడియరు | 358-0-0 |
| భారత్ | 29-2-0 |
| బిర్లా | 19-0-0 |
| బజ్జిబజ్జి | 277-8-0 |
| క్రెయిగ్ | 1-3-0 |
| హారా | 52-4-0 |
| హుకించందు (అ) | 10-1-0 |
| " (ప్రి) | 107-0-0 |
| కమ్మర్‌హట్టి | 523-0-0 |
| కనకనర్రా | 415-8-0 |
| లారెన్సు (ప్రి) | 124-0-0 |
| నేవలన్ | 21-6-0 |
| న్యూ సెంట్రల్ | 208-0-0 |
| ప్రెసిడెన్సీ | 4-8-0 |
| రామేశ్వర (అ) | 9-0-0 |
| యూనియన్ | 380-0-0 |
| రిలయన్సు | 64-0-0 |

### మిశ్రమములు

| | |
|---|---|
| బర్మా కార్పొరేషన్ | 11-9-0 |
| కా[illegible] టెడ్ టిన్ను | 6-4-0 |
| ఇం[illegible] కాపర్ | 3-4-0 |
| [illegible] కాపర్ | 2-15-0 |
| [illegible] ఎలెక్ట్రిక్ | 16-0-0 |
| బెంగాల్ టెలిఫోన్ (ప్రి) | 14-8-0 |
| మ్యూటా ఎలెక్ట్రిక్ | 10-12-0 |
| హుకుంచంద్ స్టీల్ | 10-8-0 |
| ఇండియన్ ఇనుము ఉక్కు | 42-14-0 |
| " " రైట్సు | 42-8-0 |
| స్టీల్ కార్పొరేషను (అ) | 9-2-0 |
| " (ప్రి) | 92-0-0 |
| టాటా ఇనుము ఉక్కు (అ) | 340-0-0 |
| బ్రి. ఇం. కార్పొరేషను (అ) | 3-13-0 |
| " (ప్రిఫర్డు) | 142-0-0 |
| మెక్‌ఫార్లేన్ అండుకో | 7-14-0 |
| బ్రి. బర్మా పెట్రోల్ | 5-5-0 |
| ఇండియన్ పేపర్ పల్ప్ | 148-0-0 |
| టిటాగర్ పేపరు (అ) | 25-2-0 |
| " " (డి) | 10-11-0 |
| ప్రిఫర్డు రు 50 లు పూర్తిగ చెల్లించినవి | 1-0-0 |
| బెంగాలు బాండెడ్ వేర్‌హౌస్ | 941-0-0 |
| మిడ్నాపూరు జమీందారీ | 95-0-0 |

### పంచదార వాటాలు

| | |
|---|---|
| బూలాండు | 13-4-0 |
| కాన్‌పూరు | 25-8-0 |

### తేయాకు వాటాలు

| | |
|---|---|
| బిష్నూప్ టీ | 24-8-0 |
| రూపచేర | 1-12-0 |

## చెన్నరాష్ట్రీయ రజక మహాసభ

ఆంధ్రరజక జనసేవాసంఘమువారి యాజమాన్యమున, చెన్నరాష్ట్రీయ రజకమహాసభ ది 12-6-37 తేదిన శ్రీమంతు రాజా యార్లగడ్డ శివరామప్రసాద్ బహదూర్ జమీందారు, ఎం. ఎల్. ఎ. కృష్ణాజిల్లాబోర్డు ప్రెసిడెంటుగారి అధ్యక్షతక్రింద బందరు లౌనుపాలెంలో జరుగును. రెస్టిసెంటు కలనల్ కె. వి. రమణరావు, ఐ. ఎమ్. ఎస్, కృష్ణా డిస్ట్రిక్టు మెడికల్ ఆఫీసరుగారు, ప్రారంభోత్సవము జరుపుదురు. చెన్నరాష్ట్రమునందుగల వివిధజిల్లాల నుండి వచ్చు సభ్యులకు, ఉచితభోజన వసతులు ఏర్పాటు చేయబడును.

ఈసందర్భమునసే ఆంధ్రరజక జనసేవాసంఘమువారి ప్రథమ వార్షికోత్సవముకూడా జరుపబడును, (ఉ. వి)



# మద్రాసుస్టీమరువార్తలు

9—6—1937

## పోర్టులో నున్న స్టీమరులు

| స్టీమరుపేరు | వెళ్లనున్న స్థలము | బయలుదేరు తేది |
|---|---|---|
| | | జూన్ |
| వాసాల్యాండు | (కలకత్తా, రంగూను) | – |
| సింలా | (కలకత్తా, రంగూను | – |
| వెయిసెనెఫెల్సు | (కాకినాడ, విశాఖపట్నం, కలకత్తా) | – |
| పరోరా | (అక్యాబ్) | 9 |
| మనోపింక్ | (కలకత్తామీదుగ పసిఫిక్కు రేవులకు) | 9 |
| క్లాన్‌మాక్నాటన్ | (లండన్, స్వాన్ సముద్రం) | 10-11 |
| యెతియోపియా | (రంగూన్) | 11 |

## పోర్టరుకు రానున్న స్టీమరులు

| స్టీమరుపేరు | వెళ్లనున్న స్థలము | రాబోవు తేది |
|---|---|---|
| | | జూన్ |
| హతిపార | (బొంబాయి, కొలంబోమీదుగ) | 11 |
| వారియాల్టా | (కలకత్తా) | 11 |
| నాగపూరు | (విశాఖపట్నం, కలకత్తా) | 11 |
| క్లాన్‌మన్రో | (కలకత్తా, చిటగాంగు) | 12 |
| రాజులా | (పినాంగు, సింగపూరు, స్వెట్టన్‌హాం) | 12 |
| నైజాం | (కొచ్చి, బొంబాయి) | 13 |


## శ్రీ కృష్ణా రాజేంద్ర మిల్సు నూలుదరలు

మదరాసు, జూన్ 9:—

| | | | |
|---|---|---|---|
| నం 12½ | రు 10 తతులు | పై 1 8 | రు. 4-4-0 |
| 20 | 10 తతులు | ,, | 5-0-0 |
| 30 | 10 తతులు | ,, | 6-4-0 |
| 40 | 10 తతులు | ,, | 6-14-0 |

## మదరాసు బంగారు వెండి ధరలు

చెన్నపురి, జూన్ 9:—

| | |
|---|---|
| పసరము 1-కి (టోకుధర) | 22-3-1½ |
| పసరము 1-కి (చిల్లరధర) | 22-3-6 |
| మింటుబార్ గోల్డు తులము 1-కి (రెడి) | 34-8-6 |
| ,, (బొంబాయి డిలివరి) | 34-8-6 |
| గోల్డుమోసా తులము 1-కి | 34-2-6 |
| సీమవెండి తులము 100-కి రెడి | 53-6-0 |
| వెండి (మొదటి వాయిదా) బొంబాయి డిలివరి | 52-12-0 |
| వెండి తులము 1-కి | 0-9-0 |

## శ్రీ భగవద్గీత

(సంస్కృతము— తెలుగులిపి)

శ్రీ బెల్లంకొండ రామారావుగారి భాష్యార్క ప్రకాశవ్యాఖ్యానముతో, నాలుగు సంపుటములు, వాడాపు 1420 పుటలు, రాయలు వైజా. చక్కని కాగితములు, ముచ్చటలు హార్డు టచ్చు, అందమైన అట్టబెండు.

వెల సంపుటము ౧-కి రు. ౧-౨-౦.

గుంటూరుమండలములోని బుమిడిపాడు గ్రామవాసులు శ్రీయుతులు కీ. శే. బెల్లంకొండ రామారావుగారి రీభాష్యార్క ప్రకాశమను వ్యాఖ్యానము వ్రాసియున్నారు. ఈభాష్యార్క ప్రకాశము శంకరభాష్యమునకు మెరుగు పెట్టునదై యున్నది. వీరు, శంకరాచార్యులు వ్యాఖ్యానము చేయక వదలివేసిన భాగమునకు వ్యాఖ్యానమును, వారు వ్యాఖ్యానముచేసిన భాగమునకు పదాన్వయమును గావించిరి. సంస్కృతమున కొంనెము ప్రవేశముగలవారు గూడ సులభముగ నర్థముచేసికొనదగినంత సులభశైలిలో నివ్యాఖ్యానము వ్రాయబడియున్నది. అందరును ఈ గ్రంథమును జదివి గీతల పరమార్థమును దెలిసికొని గూనందింతురుగాక!

మేనేజరు, ఆంధ్రగ్రంథమాల,
7, తంబుచెట్టి వీధి, మద్రాసు.


# మద్రాసు మార్కెటు రిపోర్టు

(9 6-1937)

## వ్యవసాయ మిల్లునూలు ధరలు

| | | రు. అ. పై |
|---|---|---|
| 60 నెంబరు ఇండియా నూలు (5 పౌనుల కట్ట) | మధురమిల్లులు | రు. 7-8-0 |
| 60 నెం॥ నూలు (5 పౌనులకట్ట) | (క్రొత్తరకం) మధుర మిల్సు | 5-12-6 |
| 50 నెం నూలు (5 పౌనులకట్ట) | మధుర మిల్సు | 5-8-0 |
| 50 నెం॥ నూలు (5 పౌనులకట్ట | మధుర మిల్సు | 6-3-8 |
| 40 ,, | (15 పౌనులకట్ట) కోయంబుత్తూరు మిల్సు | 3-7-0 |
| 30 నెం నూలు (5 పౌనుల కట్ట) | ,, మధుర మిల్సు | 3-0-0 |
| 20½ నెం నూలు (9½ పౌనులకట్ట) | మధుర మిల్సు | 5-0-0 |
| 21 నెం॥ నూలు (10 పౌనులకట్ట) | ,, మధుర మిల్సు | 5-2-0 |
| ,, | ,, కోయంబుత్తూరు మిల్సు | 4-5-0 |
| ,, | ,, గోకల్ మిల్సు | 4-8-0 |

## ఇత్తడి, రాగి రేకుల ధరలు

| | |
|---|---|
| ఇత్తడిరేకులు (బారుక 1-కి) | వాయిదా |
| ,, బి. పి. సి. రు | 198-0-0 |
| ,, "డిటర్‌మాక్" రు | 198 0-0 |
| ,, "ఇంగ్లీషు" రు | 258-0-0 |
| రాగిరేకులు (బారుక) 1-కి రు | 272-0-0 |

## సిమెంటు ధరలు

| | |
|---|---|
| సిల్లుహోం ("పెయ్యి" బ్రాండు) పీపా 1-కి | 3-12-0 |
| ,, 94 పౌను బస్తా 1-కి | 2-2-0 |
| బార్ మెజార్ బ్రాండ్ పెజోమూడ్ సిమెంటు 112 పౌను బస్తా 1-కి రు | 2-2-0 |
| కసీలిరో బ్రాండ్ కోయంబుత్తూరు సిమెంటు మూట 112 పౌనులు | 2 2-0 |

## పదునుచేసిన తొళ్ల ధరలు

| | | |
|---|---|---|
| అవుతోలు (3-8-½) అక్ కంట్రీ | రు 0-10-6 టు | 0-10-9 |
| పదునుచేసిన అవుతోలు అక్ కంట్రీ (7-7½) ,, | రు 0-10-9 టు | 0-11-0 |
| ,, (5½-5¾) ,, | రు 0-11-9 టు | 0-12-9 |
| ,, (3-3½) పెంగుళూరు, పేజ్మాంబజ్ | రు 0-10-9 | 0-11-0 |
| పదునుచేసిన (7-7½) ,, | రు 0-12-0 టు | 0-13-0 |
| ,, తేలిక ,, | రు 0-10-6 టు | 0-11-0 |
| కొచాడ (7-7½) | రు 0-12-0 టు | 0-12-6 |
| ,, (6-6½ పౌ) | రు 0-11-6 టు | 0-12-0 |
| ,, విజయనగరం (7-7½) | రు 0-10-6 టు | 0-11-0 |
| ,, (6-6½) | రు 0-11-6 టు | 0-12 3 |
| ,, (7-7½) పీలారు | 0-11-2 టు | 0-11-4 |
| ,, (6-6½) | రు 0-11-0 టు | 0-11-6 |
| గేదెతోలు (10 పౌ 12) | రు 0-7-6 టు | 0-8-0 |
| (తేలికరకం) | 0-11-6 టు | 0-12-0 |
| గేదెమూడతోలు | రు 0-12-0 టు | 0-12-6 |
| అవుమూడతోలు | రు 1-4-6 టు | 1-6-0 |
| పదునుచేసిన మేకచర్మము మొదటిరకం | | — |
| జానియంపాడి, అంబూరు, పెంగుళూరు, కొచాడ | | |
| మచ్చాబా, ఈరోడు (5½ టు 6 పౌ) | | 2 1-0 టు 2 3-6 |
| డిటో (పైథర 6 పౌ) | | 2-1-6 నుండి 2-2-6 |
| పదునుచేసిన మేకచర్మము తేలిక | | |
| పిండిగల్ పైంలైట్లు | | స్టాకులేదు |
| పిండిగలు పైక్ (పైథర 7½ పౌ) | | 2-2-0 నుండి 2-3-0 |
| ,, మధ్యరకము | | 2-5-0 2-9-6 |
| ,, తోళుదులు | | 2-0-0 నుండి 2-1-0 |
| పదునుచేసిన గొర్రెచర్మములు జానియంపాడి, అంబూరు, పెంగుళూరు, కొచాడ, మచ్చాబా, ఈరోడు మొదటిరకము | | 2-7-0 నుండి 2-9-0 |
| ,, మధ్యరకం | | 2-5-0 నుండి 2-6-0 |
| ,, పిండిగలు, "పైంగ్" | | 2-10-0 నుండి 2-12-0 |
| పిండిగలు, తోళుదులు | | 1-7-6 నుండి 1-8-0 |
| ,, పొమాస్యతుమేలురకం | | 2-4-0 2-5-0 |

## తోళ్లధరలు

(100 తునకలు)

| | |
|---|---|
| మేకతోళ్లు పెంగ్లూరువి | రు 145 నుండి 152-8-0 |
| మేకతోళ్లు కొచాడవి | రు 145 నుండి 147-0-0 |
| గొర్రెచర్మములు పెంగ్లూరువి | రు 110 లు నుండి 150 |
| గొర్రెచర్మములు కొచాడ | రు 100 నుండి 310 |

గొర్రెచర్మముల ధరలు నీరసముగా నుండెను. ధరలు నిలుకడగా లేవు.

# ఆర్థిక, వ్యాపారవిషయములు

## లండను స్టాకుమార్కెట్టు

—:o:—

గోదుమలు, దూది, రబ్బర్ ధరలు నీరసముగా నుండెను

(రూ. స్వా. కేబిల్)

లండన్, జూన్ 8:—

కామన్సు సభలో సైమన్సుగారి ప్రకటన ననుసరించి స్టాక్ మార్కెటున ధరలు పెరుగుదలలో నుండెను. ముడిపదార్థములలో గోదుమలు, దూది, రబ్బర్ ధరలు నీరసముగ నుండెను. 124000 పౌనులు కిమ్మతుగలిగిన బంగారము న్యూయార్కునకు యెగుమతి కాబడినది. వాల్ స్ట్రీటు ధరలు నిలుకడగా నుండెను.

## బంగారు వెండి ధరలు

(అసోసియేటెడ్ ప్రెస్)

బొంబాయి, జూన్ 8:—

| | | |
|---|---|---|
| వెండి 100 తులములకు | తయారు | 52-10-0 |
| మొదటివాయిదా (డ్యూటితో) | | 52 11-0 |
| రెండవ వాయిదా ,, | | 52-13-0 |
| టంకాల బంగారు తయారు తు 1-కి | | 34-12 3 |
| మొదటివాయిదా (డ్యూటితో) | | 34-9-3 |
| రెండవవాయిదా | | 34-5-3 |
| పసరము ఒకటికి | | 22-2-6 |

(రూటరు) లండను, జూన్ 8.—

| | కడవటిధర | నేటిధర |
|---|---|---|
| వెండిహాజరు | 20-5/16 | 20-3/16 |
| వాయిదా | 20-3/8 | 20 1/4 |
| కొన్న బార్ బంగారు పౌ. | 7-0-8½ | 7-0-7 |

## వేరుసెనగలు

చెన్నపురి, జూన్ 9—

| | | |
|---|---|---|
| కోరమాండల్ మెషిన్ తన్ను ఫ్రెంచి క్రొత్త పేపవినంట | 36-8 0 | 37-0-0 |
| డిటో ఆర్డినరి | 30-8-0 | 31-0-0 |
| వేరుసెనగనూనె (ఇంగ్లీషుకాండి 500 పౌనులుగలది 1-కి) ఎక్సుపెల్లర్ స్టాకులేదు | | |
| కడలూరు | రెడి | 75-0-0 |
| కృష్ణగిరి | | 75-0-0 |
| ఎక్సుపెల్లర్ | రెడి | 78-0-0 |
| విరుదునగరు | | 76-0-0 |
| జంజిలీ ఆయిల్ (పరంగల్) | టిన్ | 6-8-0 |
| పెంకాయనూనె కొచ్చిరకము కాండి 500 పౌనులు గలది చెల | | |
| కొలాంబో రకము | | 89-0-0 |
| తిరుచూరు | | 86-0-0 |
| నువ్వులనూనె (89½ పౌనులు తూకము గల డబ్బా) పంగల్ రకము | | స్టాకులేదు |
| ఆముదము (మిల్ డిలివరి) | | రెక్సుపెల్లరు |
| ఫర్ ఇంగ్లీషుకాండి 500 పౌనులు గలది | | 76-0-0 |

(రూటరు) లండన్, జూన్ 8.—

| | కడవటిధర | నేటిధర |
|---|---|---|
| కోరమాండల్ తీరపు వేరుసెనగ టన్ను 1-కి | | |
| ,, 15-1-3 విక్రేతలు | జూలై | 14-17-6 చెల్లించినది విక్రేతలు |
| ,, 15-3-9 విక్రేతలు | ఆగస్టు | 5 0-0 విక్రేతలు |

## చక్కెరదరలు

చెన్నపురి, జూన్ 9:—

| | |
|---|---|
| చక్కెర (2 వాండ్రెడ్ వైట్ బస్తా 1-కి) | |
| స్వదేశీ కృష్ణట్టల్ పంచదార | 18-10-9 20-8-9 |
| జావా రెడి | 25-12-9 |
| ప్యారీస్ "యస్" షుగర్ బస్తా | 19-12-9 |

(రూటరు) లండను, జూన్ 8:—

| | కడవటిధర | నేటిధర |
|---|---|---|
| సాండ్రెడ్ వెయిట్ వెల | | |
| జావా చక్కెర, మంచి తెలుపు డచ్ స్టాండర్డు వె 25 రు కలకత్తా చేర్పుదల. | + | + |
| | Not Quoted | |
| ఆగస్టు-సెప్టెం | ‡ | ‡ |
| బొంబాయిచేర్పుదల ఆగస్టు-సెప్టెం | ‡ | ‡ |
| కరాచీ చేర్పుదల ఆగస్టు-సెప్టెం | ‡ | ‡ |

‡ నామమాత్రము

మార్కెటు నిలుకడగా నుండెను.

## విదేశదరలు

(రూటర్ ప్రత్యేకసర్వీసు)

### లండను స్టాకుమార్కెటు

లండను, జూన్ 8:—

| | | కడవటిధర | నేటిధర |
|---|---|---|---|
| యూనియనుపత్రములు | 3½% | పౌ 71/- | 71/- |
| కాన్‌సోల్సు | 2½% | పౌ 75⅛ | 74⅞ |
| కన్వర్షనులోను | 3½% 1961 | పౌ 101⅛ | 101/- |
| యుద్ధపత్రములు | 3½% 1952 | పౌ 101⅛ | 101/- |
| ఫండింగులోన్ | 4% 1960/90 | పౌ 109⅞ | 109¾ |
| విక్టరీ బాండ్లు | 4% | పౌ 108⅞ | 108¾ |
| చార్టర్డు బ్యాంకి ఐ. ఎ. అండ్ సి. | | 15½ | 15½ |
| తూర్పురకు బ్యాంకు | | పౌ 7⅜ | 7-3/8 |
| హాంకాంగ్ షాంగ్ బ్యాంకు | | పౌ 120/- | 120/- |
| నేషనల్ బ్యాంకుఆఫ్ ఇండియా | | పౌ 42½ | 42½ |

### లండను మార్కెటు

లండను, జూన్ 8:—

| | కడవటిధర | నేటిధర |
|---|---|---|
| తంతెమొద | 4 93.55 | 4 93.37 |
| లండను-న్యూయార్కు | | |
| లండను-పోర్టరికోకు | 110.72 | 110 83 |
| లండను-అర్జెంటినాకు | 12.52½ | 12.32-1/2 |
| లండను-మాడ్రిడ్ | 87.50 | 87.50♦ |
| లండను-మాంట్రియల్ | 4.98-1/2 | 4.98-3/8 |
| ,, -ఆమ్స్టర్‌డమ్ | 8.97-7/16 | 8.97-1/8 |
| లండను-బ్రుస్సెల్సుకు | 29.28¼ | 29.27 |
| లండను-మిలాన్ | 93.75 | 93½.75 |
| లండను-బర్లిన్‌కు | 21.60¼ | 21.60-3/32 |
| లండను-జొంబాయికు | 1/6-1/8 | 1/6-1/8 |
| లండను-హాంగాయి (కొ) | ½-15/32 | ½-15/32 |
| లండను-హాంగాయికు (అ) | ½-9/16 | ½-9/16 |

♦ నామమాత్రము

### ఇండియాదూది

లివర్‌పూల్, జూన్ 8:—

| | నిన్నటిధర | నేటిధర |
|---|---|---|
| బ్రోచ్ శ్రేష్ఠము (మంచిరకం) | 6.11 | 5.96 |
| ,, అతిశ్రేష్ఠము ,, | 6.26 | 6.11 |
| ,, మేలు రకము ,, | 6.41 | 6.26 |
| ఉప్రా శ్రేష్ఠము (నెం. 1 మం తరి) | 6.01 | 5.86 |
| ,, అతి శ్రేష్ఠము | 6.16 | 6.01 |
| ,, మేలు రకము | 6.31 | 6.16 |
| బెంగాలు శ్రేష్ఠము | 4.94 | 4.79 |
| ,, అతి శ్రేష్ఠము | 5.04 | 4.89 |
| ,, మేలు రకము | 5.19 | 5.04 |
| సింధు అతి శ్రేష్ఠము | | |
| ,, మేలు | | |
| ,, అతి మేలు | | |

### లివర్‌పూల్ దూది

లివర్‌పూల్, జూన్ 8:—

| | | నిన్నటిధర | నేటిధర |
|---|---|---|---|
| జూన్ | ,, | 7.17 | 6.85 |
| జూలై | ,, | 7.20 | 7.88 |
| ఆగస్టు | ,, | 7.16 | 6.85 |
| సెప్టెంబరు | ,, | 7.11 | 6.82 |
| అక్టోబరు | ,, | 7.08 | 6 80 |
| నవంబరు | ,, | 7.02 | 6 76 |
| డిసెంబరు | ,, | 7 02 | 6.75 |
| జనవరి | 1938 | 7.02 | 6 76 |
| ఫిబ్రవరి | ,, | 7.02 | 6 77 |
| మార్చి | | 7.08 | 6.79 |
| ఏప్రిలు | ,, | 7.08 | 6.79 |
| మే | | 7.08 | 6.80 |
| జూన్ | ,, | 7.02 | 6.80 |
| జూలై | 1938 | 7.02 | 6 80 |
| అక్టోబరు | ,, | 6 92 | 6.71 |
| డిసెంబరు | ,, | 6.88 | 6.68 |
| మధ్యరకము హోదరు | | 7.39 | 7.14 |

మూసివేయునప్పుడు ధర నిలుకడగా నుండెను.

### ఈజిప్టు దూది

లివర్‌పూల్, జూన్ 8:—

| సాకెల్లారిడిస్ | | నిన్నటిధర | నేటిధర |
|---|---|---|---|
| జూన్ | ,, | 10.40 | 10.18 |
| జూలై | ,, | 10.50 | 10.28 |
| ఆగస్టు | | 10.50 | 10.28 |
| సెప్టెంబరు | ,, | 10.30 | 10.08 |
| ఎఫ్. జి. ఎఫ్. హోదరు | | 11.15 | 11.05 |

ఎగుమతిదేశం వరకు

| | | | |
|---|---|---|---|
| జూలై | ,, | 9 02 | 8.66 |
| సెప్టెంబరు | ,, | 8.48 | 8.07 |
| అక్టోబరు | ,, | 8.37 | 8.98 |
| నవంబరు | ,, | 8.22 | 7.98 |
| జనవరి | ,, | 8.19 | 7.96 |
| మార్చి | ,, | 8.19 | 7.97 |
| మే | ,, | 8.19 | 7.97 |
| ఇతరవివరములు | | 9 41 | 9.13 |

మార్కెటు నిలుకడగా నుండెను.

### న్యూయార్కు దూది

న్యూయార్కు, జూన్ 8 —

| | కడవటిధర | నేటిధర |
|---|---|---|
| జూలై | 12.29 | 12 19 |
| అక్టోబరు | 12.28 | 12.19 |
| డిసెంబరు | 12.27 | 12.16 |
| మధ్యరకము హోదరు | 12.79 | 12.69 |

### అవిసెనూనె

లండన్, జూన్ 8.—

| | | కడవటిధర | నేటిధర |
|---|---|---|---|
| పొట్టు తీసినది | లండన్-హాంబ్రెడ్ వైటు | | |
| ,, | 29/10½ విక్రేతలు | జూన్ | 29/9 విక్రేతలు |
| ,, | 29/9 విక్రేతలు | సెప్టెం-డిసెంబరు | 29/4½ చెల్లించినది-కొనువారు |

మార్కెటు నిలుకడగ నున్నది.

# బొంబాయి షేర్ మార్కెటు

(అసోసియేటెడ్ ప్రెస్)

బొంబాయి, జూన్ 8:—

స్టాక్ మారకమున వ్యాపారము నీరసముగా నుండెను. బంగారు ధర నిలుకడగా లేదు ఉక్కు వాటాల ధరలు మొదట తగ్గుదలలో నుండెను. ముగింపు సమయమున ధరలు పెరుగుదలలో నుండెను. సిమెంటు ధరలు తగ్గుదలలో నుండెను. గవర్నమెంటు పత్రములు ముగింపు సమయమున నిలుకడగా నుండెను.

## మారకము

| | |
|---|---|
| తంతిద్వారా (తయారు) | పి 1-6-3 32 |
| డిమాండు డ్రాఫ్టు బిల్లు | పి 1-6-3/32 |
| మూడు నెలల దర్శనము (అత్వ) | పి 1-6-7/32 |
| న్యూయార్కు టి. టి. | 268-3/4 |

ఎక్సటికస్టుదు హోజరు వడ్డీ 1%

## గవర్నమెంటు సెక్యూరిటీలు

| | | |
|---|---|---|
| 3% ఋణము | 1941 | 103-0-0 |
| ,, | 1951/54 | 101-0 0 |
| 3½% గవర్నమెంటుపత్రం | 1947-50 | 95-8-0 |
| 3½% ఋణము | 1947/50 | 105 14 0 |
| 4% ఋణము | 1948 | 107-0-0 |
| 4% ఋణము | 1960/70 | 110-9-0 |
| 4½% ఋణము | 1955/60 | 117 8-0 |
| 5% ఋణము | 1939/44 | 105-6-0 |
| 5% ఋణము | 1940/43 | 108 2 0 |
| 5½% ఋణము | 1938/40 | 114 10-0 |
| 5% ఋణము | 1945/55 | 119-6 0 |
| 3½% ఋణము | 1948/52 | 100-0-0 |
| 6½% జొంబాయి అభివృద్ధి ఋణము | 1935 | |
| ఎల్ట్రిస్టు అంతిహర్ కింగ్సు అజ్మీర్ | | 13 8-0 |
| జొంబాయి మునిసిపల్ | | 165-0-0 |

## మిల్లుల వాటాలు

| | |
|---|---|
| అహమ్మదాబాదు అడ్వాన్సు | 296 4 0 |
| జొంబాయి కలంబారి | 881-4-0 |
| సెంట్రల్ ఇండియా | 262-8-0 |
| కాంచరీ | 183-12-0 |
| కొంబా | 169-6 0 |
| గోకాక్ | 189-6-0 |
| ఇండియన్ బ్లీచింగ్ | 133-12 0 |
| కోహినూర్ | 303-12 0 |
| ఫోనిక్స్ | 310 0-0 |
| సోలాపూరు | 2300-0-0 |
| స్వదేశీ | 287-8 0 |
| విష్ణు | 1380-0-0 |

## మిశ్రమములు

| | |
|---|---|
| ఆల్‌కాక్ | 308 12-0 |
| కెలాపూర్ షుగర్ | 165-10-0 |
| జొంబాయి, బర్మా పాతది | 700-0 0 |
| ,, క్రొత్తది | 282 8-0 |
| జొంబాయి స్టీం | 275-0 0 |
| జొంబాయి టెలిఫోన్ | 115-4 0 |
| జొంబాయి ట్రామ్సు | 151 4 0 |
| బ్రిటిష్ బర్మా పెట్రోల్ | 5-1-6 |
| సింధియాస్టీంనావిగేషన్ కంపెని | 26 7 0 |
| షివ్‌రాజ్ | 62-0-0 |
| న్యూ ఇండియా | 43-0-0 |
| ఆంధ్రపల్లి | 1655-0-0 |
| కాకా స్టీల్ మిల్సు (డిఫర్డు) | 1495-0 0 |
| కాకా (అర్డినరి) | 841-0-0 |
| కాకా కన్‌స్ట్రక్షన్ | 91-0 0 |
| కాకా హైడ్రో | 178-8-0 |
| కాకా టిన్ | 146-4-0 |
| ఇండియన్ ఐరన్ అండ్ స్టీల్ | 41-8-0 |
| బర్మా కార్పొరేషన్ | 11-6-0 |
| ఇండియన్ కాపర్ | 3-4-0 |

## సిమెంటు

| | |
|---|---|
| కాండి సిమెంటు | 37 12-0 |
| ఇండియా సిమెంటు | 488 8-0 |
| కార్టి (డిఫర్డు) | 1280-0-0 |
| ,, (అర్డినరి) | 880-0 0 |
| కంజాలు (అర్డినరి) | 27 10 0 |
| షాహాబాదు | 472-8 0 |
| అసోసియేటెడ్ సిమెంటు కంపెని | 150 0 0 |
| తాతాసిల్ 6% 1 వ ఋణము | 260-0-0 |
| 7½% 2 వ ఋణము | 177-12 0 |

## బ్యాంకులు

| | |
|---|---|
| సెంట్రల్ | 31-14-0 |
| ఇంపీరియల్ చెల్లించినది | 1532 8-0 |
| ,, విడిగా చెల్లించినది | 376 4-0 |
| రిజర్వు బ్యాంకు | 127-8-0 |

## లండను ధాన్యాదులు

(రూటరు) లండను, జూన్ 8 —

| రకము, రిటర్నులు | కడవటిధర | నేటిధర |
|---|---|---|
| టన్ను పౌ 14-15-0 | జూను-జూలై | 14-15-0 |
| | విక్రేతలు | విక్రేతలు |
| అమెరికా పుగింజలు జొంబాయి టన్ను | 14 0-0 | జూను-జూలై 13-17-6 |
| | విక్రేతలు | విక్రేతలు |
| జొంబాయి వర్తగింజలు వేరంలేదు. | | |
| ఈజిప్టు నల్లని | 7-10-0 | జూన్ 7-8 9 |
| | విక్రేతలు | విక్రేతలు |
| ,, కాల్లారిడిస్ | | |



# రైళ్లరాకపోకలు

## మద్రాసు సెంట్రలుస్టేషను

| బండ్లపేరు | బయలుదేరువేళ | చేరువేళ |
|---|---|---|
| కలకత్తా మెయిలు | రా. 8 30 | ఉ. 8 0 |
| వాల్టేరు పాసింజరు | — | ఉ. 10 12 |
| వాల్టేరుఫాస్టుపాసింజరు | రా. 7 30 | — |
| బొంబాయి మెయిలు | రా. 9 0 | ఉ. 5 55 |
| బొంబాయి ఎక్స్‌ప్రెస్ | ఉ. 8 45 | సా. 4 55 |
| రాయపురం పాసింజరు | ఉ. 9 30 | సా. 3 30 |
| రేణిగుంట పాసింజరు | — | రా. 9 18 |
| బెంగ్లూరు మెయిలు | రా. 9 30 | ఉ. 6 10 |
| బెంగ్లూరు ఎక్స్‌ప్రెస్ | మ. 1 0 | మ. 2 0 |
| బెంగ్లూరు పాసింజరు | ఉ. 6 30 | రా. 7 42 |
| బెంగ్లూరు పాసింజరు | రా. 9 40 | ఉ. 5 30 |
| జోలార్పేట పాసింజరు | మ. 1 5 | మ. 1 45 |
| మలబార్ ఎక్స్‌ప్రెస్ | రా. 8 5 | ఉ. 7 20 |
| నీలగిరి ఎక్స్‌ప్రెస్ | రా. 9 15 | ఉ. 6 30 |
| గ్రాండుట్రంకు ఎక్స్‌ప్రె | ఉ. 7 55 | సా. 5 10 |
| కొట్టాయి పాసింజరు | సా. 5 30 | ఉ. 9 45 * |
| ఆరోక్కోణం పాసింజరు | సా. 6 30 | — |

* కొట్టాయి, రేణిగుంటమంతి

## యస్. ఐ. ఆర్. (ఎగ్మూరుస్టేషను)

| | | |
|---|---|---|
| ఇండోసిలోను ఎక్స్ | రా. 9 0 | ఉ. 6 35 |
| ధనుష్కోటి ఫా. పా. | ఉ. 11 35 | మ. 2 40 |
| తిరువేంద్రం ఎక్స్‌ప్రెస్ | రా. 8 5 | ఉ. 7 15 |
| పెరంబూరు పాసింజరు | ఉ. 7 30 | రా. 7 0 |
| తిరువేంద్రం ఫా॥ పా॥ | రా. 9 30 | ఉ. 6 0 |
| కడలూరు పాసింజరు | సా. 4 0 | ఉ. 10 55 |
| తిరుచునాపల్లి పార్సలు | రా. 10 25 | ఉ. 5 15 |

* కార్డులేను.

# చెన్నపురిధరలు

మదరాసు, జూన్ 9.—

## మారకము

| | | |
|---|---|---|
| టి. టి. రేటు తంతి | పె 18 1/16 | డి |
| టి. టి. రేటు దర్శనము | 18 1/16 | డి |
| బ్యాంకు తంతిమారకము | 18 3/32 | డి |
| అమ్మకము (అండనుకు) | 18 3/32 | డి |
| బ్యాంకు దర్శనము, కొనుగోలు | 18 7/32 | డి |
| బ్యాంకు (కొనుగోలు) 3 నెలల వాయిదా | | పె. 18-1/4 డి |
| ,, 6 నెలల వాయిదా | | పె. 18-5/16 డి |
| ఫ్రాన్సుబ్యాంకులు (అమ్మకము) దర్శనము | 815 ఫ్రాంకులు | రు 100 డి |
| బెల్జియం బ్యాంకుల (అమ్మకము) దర్శనము | 91 మార్కులు | రు 100 అసు |
| అమెరికా బాంకర్సు బ్యాంకులు (అమ్మకము) దర్శనం | రు 271 అసు | 100 బాంకు అసు |
| అమెరికా బాంకర్సు బ్యాంకు (కొనుగోలు) దర్శనము | రు 264 అసు | 100 బాంకులు |
| సింగపూరు బాంకర్సు బ్యాంకులు (అమ్మకము) దర్శనము | రు 157-0-0 అసు | 100 బాంకులకు |
| సింగపూరు బాంకర్సు బ్యాంకులు (కొనుగోలు) దర్శనము | రు 152 అసు | 100 బాంకులకు |
| హాంకాంగ్ (అమ్మకము) | 85-0-0 | |
| షాంఘాయ్ ,, | 86-0-0 | |
| జపాను బ్యాంకులు (అమ్మకము) దర్శనము లేక తంతి | రు 100 యెన్ | 73-0-0 |
| జావా బ్యాంకు (అమ్మకము) దర్శనము లేక తంతి | 65 రు 100 లకు | 52 గిల్డర్ |
| జావా బ్యాంకు (కొనుగోలు) తంతి బాంకుకము | | |
| పోర్టరికో అండర్ క్రాస్ | 110.72 | ఫ్రాంకులు |
| | | పౌను స్టర్లింగులకు |
| లండన్ - న్యూయార్కుకు లండన్ | 4.98.55 | |
| | | పౌను స్టర్లింగులకు |

## వడ్డీరేటు

| | |
|---|---|
| రిజర్వు బ్యాంకు ఆఫ్ ఇండియా వడ్డీరేటు | 3% |
| బ్యాంక్ ఆఫ్ ఇంగ్లాండు వడ్డీరేటు | 2% |
| న్యూయార్కు ఫెడరల్ రిజర్వు బ్యాంకు రేటు | 1½% ( నుండి) |
| బ్యాంక్ ఆఫ్ ఫ్రాన్సు రేటు | 4% (28-1-1937) నుండి |

## గవర్నమెంటు పత్రములు

| | |
|---|---|
| 2½% ఇండియా గవర్నమెంటు ఋణము | |
| 1948/52 పత్రములు | 99-12-0 నుండి 100-4-0 |

## పంజాబు సోషలిస్టుల మహాసభ

సోషలిస్టులకును రాడికల్ పార్టీ వారికిని కొట్లాట

బ్రిటిష్ సామ్రాజ్యతత్వమునకు ప్రాతికూల్యము

అమృతసరము, జూన్ 7:—

పంజాబు రాష్ట్రీయ సోషలిస్టులు రెండు సభలు గావించి నేడు సమావేశమును సమాప్తము చేసిరి. సోషలిస్టులకును రాడికల్ పార్టీ వారికి రెండు సార్లు కొట్లాటలు జరిగెను.

అధ్యక్షుడగు బి. పి. ఎల్. లోడిగారు బ్రిటిష్ సామ్రాజ్య తత్వమును క్యాపిటిలిజమును (భూస్వామ్యము) ను ఖండించి భారత దేశమునందలి కార్మిక కర్షక మహాజనము యొక్క దీనస్థితికి దుఃఖించెను. సామ్రాజ్యతత్వము ఫాసిజమను యుద్ధము నెదుర్కొనుటకు సోషలిస్టుపార్టీ స్థాపింపబడెనని ఆయన చెప్పెను. పార్టీ పక్షమున శాంతి సైనికదళ మేర్పరుపబడవలెననియు, పతనమునకై సోషలిస్టులొక్కటే పోరుసుందిరముల యేర్పరుపవలెననియు ఆయన చెప్పెను.

తీర్మానములు

గురుముఖ్ సింగు అండమను దీవులలో చెరసాలలో (డిటెన్షను) నుంచినందుకు సభవారు అసమ్మతి తెలిపిరి.

స్టేట్ ఖైదీలను, ఇంటర్నీలను అందరిని వదలవలెనని సభవారు తీర్మానించిరి.

కొత్తపట్నం పాఠశాలను మూసివేసినందుకు సభవారు మద్రాసు మంత్రివర్గమువారి చర్యను నిరసించిరి.

నష్టపడిన రయితులయెడల సభవారు సానుభూతి తెలిపిరి. (ఆ. ప్రె)

## ఆంధ్రాయుర్వేద పశుచికిత్సాలయ ప్రారంభోత్సవము

(గన్నవరం (నర్సాపురపేట తాలూకా)

ది 15-6-37 ఉదయం 8 గంటలకు పైచికిత్సాలయ ప్రారంభోత్సవము పశువైద్యాచార్య అభినవసహదేవ, వైద్యకళావిభూషణ డాక్టరు యేజెళ్ల శ్రీరాములు చౌదరి. A M. B. & B. S., A. V. L. M & S., గారిచే గావింపబడును. సాయంత్రము 4 గంటలకు శ్రీయుత యేజెళ్ల కృష్ణమ్మ చౌదరి బి. ఏ., బి. యల్., గారి అధ్యక్షతక్రింద మహాసభ గావింపబడును.

సంస్థాపకుడు,
పశువైద్యాచార్య
డాక్టరు కె. వీరయ్య చౌదరి.

| | | |
|---|---|---|
| 3% ఇండియా గవర్నమెంటు 1941 పత్రములు | రు 102-13-0 | నుండి 103-5-0 |
| 3½% ఇండియా గవర్నమెంటు 1951-54 పత్రములు | రు 100-13-0 | నుండి 101-5 0 |
| 3½% ఇండియా గవర్నమెంటు రూపాయి కాగితము | రు 95-4-0 | నుండి 95-12-0 |
| 3½% ఇండియా గవర్నమెంటు 1947-50 ఋణము | రు 105-8 0 | నుండి 106-0-0 |
| 4% ఋణము 1943 | 106-10-0 | నుండి 107-2-0 |
| 4% ఇండియా గవర్నమెంటు 1960-70 ఋణము | రు 110-6-0 | నుండి 110-14-0 |
| 4½% ఇండియా గవర్నమెంటు 1955-60 ఋణ పత్రములు | రు 117-6-0 | నుండి 117-14-0 |
| 5% ఇండియా గవర్నమెంటు 1939-44 ఋణములు | రు 105-2-0 | నుండి 105-10-0 |
| 5% ఇండియా గవర్నమెంటు 1940-43 ఋణములు | రు 107-14-0 | నుండి 108-6-0 |
| 5½% ఇండియా గవర్నమెంటు 1945-55 ఋణములు | రు 119-8-0 | నుండి 119-11-0 |
| 5½% ఇండియా గవర్నమెంటు 1988-40 బాండ్లు | రు 104-10-0 | నుండి 105-2-0 |
| 3% గవర్నమెంటు ఆఫ్ మైసూరు 1951-60 | 110-8-0 | నుండి 1 0.10-0 |
| 4½% మైసూరు స్టేటు ఋణములు 1951-58 | రు 105-4-0 | నుండి 105-12-0 |
| 4% మైసూరు స్టేటు 1958-68 ఋణములు | రు 111-8-0 | నుండి 112-0-0 |
| 5% మైసూరు సంస్థానపు 1955 ఋణపత్రములు | ను 121-4-0 | నుండి 121-12-0 |
| 5½% మైసూరు ప్రభుత్వ 1938 ఋణము | రు 104-8-0 | నుండి 105-0-0 |
| 6½% మైసూరు ప్రభుత్వ 1943 ఋణము | రు 112-4-0 | నుండి 112-12-0 |
| 6½% మైసూరు ప్రభుత్వ 1941-51 ఋణపత్రము | 115-13-0 | నుండి 116-5-0 |
| 5% కొచ్చిను గవర్నమెంటు 1943-53 ఋణము | 111-0-0 | నుండి 111-8-0 |
| 3½% తిరువాంకూరు ఋణము 1956 | 102-15-0 | నుండి 103-7-0 |
| 3½% కొచ్చిను గవర్నమెంటు 1956-61 | రు 101-2-0 | నుండి 102 [illegible]-0 |

## జననమరణములు

(మెయిలు)

సిమ్లా, జూన్ 8:—

మే మొదటి తేదీతో అంత్యమగు వారమున 149 పట్టణములలో చావులను వెక్కించిరి. ఈ పట్టణములందు 30,000 మంది జనులున్నారు. మొత్తము 14059343 మందికి 7935 గురు చనిపోయిరి. వేయింటికి 29 గురు చనిపోయిరి. వేయింటికి 34 జననములు. నాసికులో 68, బాసిక్‌లో 66, కాన్పూరు అజ్మీరులందు 61, బెనారస్ 59, జాన్సి 58, ముజ్జాఫరుపురులందు 55 రాత్రాసు 54 హరిద్వారు యూనియను 50 నుంచి చనిపోయిరి. కాన్పూరు జాన్సి హరిద్వార్ యూనియను నూరశులందు ఎక్కువ సంఖ్య పోవుటకు కారణములు ప్లేగు జ్వరము రక్తవిరేచనములు ఊపిరితిత్తిరోగములు. బాసినులో కలరా ప్లేగు జ్వరము రక్తవిరేచనములు విరేచనములు కారణము. అజ్మీరులో రక్తవిరేచనములు విరేచనములు ఊపిరితిత్తిరోగములు కారణములు.

149 పట్టణములలో 108 నుంది కలరా, 120 స్ఫోటకము, 28 ప్లేగువలన చనిపోయిరి. కలకత్తాలో 23 గురు కలరా ప్లేగువలన చనిపోయిరి. బ్యాసినులో 26, నాసికులో 14, శేలంలో 9, డక్కాలో 8, హవురాలో 6 బ్యాసిసాలులో 4 పూనా రంగూన్‌లో 2 మత్రా బ్యాలీగాడ్లెక్ రీచి బరంగరు సెయిహతి బొంబాయి తిరుచునాపల్లి తూత్తుకుడి తిరువల్వేలి లందు ఒకరు చనిపోయెను. స్ఫోటకమువలన బొంబాయిలో 28, డిల్లీలో 23, కలకత్తాలో 16, అలహాబాదులో 10, అహమ్మదాబాదులో 6, మద్రాసులో 5, మాంగీరు పోలాపూరు తెల్లిచెరలందు. 3 అశ్రాబంకురా నేరంపూగలో 2 పోపట్టు మత్రా ఇటావా కటకము హవురా ఇల్లీ కొమిల్లా నాగపురనగరము కరాచీ క్షికార్పూరు రాజమహేంద్రవరం కంచి తిరుచునాపల్లి ఈరోడ్ పాల్ఘాటు ఆకియాబు అజ్మీలందు ఒక్కరు చనిపోయెను. ప్లేగుచే మీరటులో 8 కరాచీలో 6 బెనారస్ గోరక్పూరు 4 నాసిలో 2 పహరాన్పూరు కరాచీ రంగూన్ మండాలేయందు యొకరు చనిపోయెను.

(ఆ. ప్రె.)

## ఐరోపీయులలో చీలిక

హిందూపత్రిక వ్యాఖ్యకు జేమ్సుగారి ప్రత్యుత్తరము

ముఖ్యవిషయములలో చీలిక లేదనుట

(మా స్వకీయవిలేఖరి)

ఉదకమండలము, జూన్ 7:—

రెండు రోజులక్రిందట హిందూ పత్రిక సంపాదకీయవ్యాసములో చీలికకలిగినట్లు వ్రాసెను. హిందూ పత్రికకు ప్రత్యుత్తరమొసంగుచు నేటి సాయంకాలము ఎఫ్. ఇ. జేమ్సుగారు కోటాబొంబాయి ఐరోపీయ సంఘమునుయెదుట నుపన్యసించిరి. ఐరోపీయులలో చీలిక లేదని ఆయన చెప్పెను ఓర్పు నేనివారు ఐరోపీయులలో కొందరున్నను, కాంగ్రెసుతో రాజీపడుటకు చాలా దూరము పోజాలనివారు కొందరుండినను కాంగ్రెసువారి కోరికను అనగా ఎన్యూరెన్సులను సమర్థించినవాని నెవ్వని తానింతవరకు చూచియుండలేదని జేమ్సుగారు చెప్పిరి. ముఖ్యవిషయమునందు అనగా గవర్నరు కాంగ్రెసువారి వాగ్దానములను అంగీకరింపరాదను విషయమునందు ఐరోపీయులలో అభిప్రాయ భేదమేమియు లేదని ఆయన చెప్పెను, కాంగ్రెసువారు మంత్రిత్వము నంగీకరింపవలెననియు, అధికారములోనున్న పార్టీకి అన్నివిధముల సాయముచేయుదలచువారును సంఘములో చాలమందికలరని ఆయన చెప్పెను. ప్రస్తుత సమస్యవంటి క్లిష్టసమస్య లుదయించునప్పుడు సంఘముయొక్క అభిప్రాయములను యే విధముగా ప్రకటింపవలెనను విషయమైమాత్రమే అభిప్రాయభేదము కలదని ఆయన చెప్పెను.

## విధవావివాహ సహాయకసభ

లాహోరు, తెనాలిబ్రాంచి

ఇద్దరు వితంతువుల స్థానముకలదు. తెనాలి సర్ గంగారాం హిందూ వితంతు శరణాలయమునందు, యిద్దరు వితంతువులకు స్థానము కలదు. వివాహమునకరకు భోజనాదివసతులు పునితముగా యేర్పాటు జేయబడును. చేరదలచినవారు వెంటనేవచ్చి చేరవలెను. మంచి సంబంధములు కుదర్చబడును. వివరములు కోరువారు యీదినపు ఆడ్రసునకు వ్రాసిన బదులియగలరు. పుత్తరములు రహస్యముగా నుంచబడును

కొమ్మూరి కాశీ విశ్వనాథంశ్రేష్ఠి, సర్ గంగారాం హిందూవితంతు శరణాలయం, కరస్పాండెంటు, అండ్ డిక్టేటరు, తెనాలి.

## గామాగారి బెజవాడ రాక

(ఆంధ్రపత్రిక విలేఖరి)

బెజవాడ, జూన్ 7:—

ప్రపంచ విఖ్యాతపురుషులగు గామాగారు ఈ నెల ఆఖరువారంలో బెజవాడ వచ్చెదరు, ఆంధ్రజింఖానా ఆవరణమునందు వారి మల్లయుద్ధ ప్రదర్శనము జరుపబడును. వారిని ఆహ్వానించుటకుగాను ఏర్పాటు లన్నియు ఆంధ్రజింఖానా ఆవరణయందు బహుమురుకుగా జరుగుచున్నవి.

(C. B.)

ఫ్రాంసు ప్రధానమంత్రి బ్లముగారు, రషియా విదేశాంగమంత్రి లిట్వినాఫ్ గార్లు పారిసులో సంప్రదించుట.

విశాఖపట్నం, బిలియర్డ్సు:—ఇ. జమాలు మహమ్మదుగారు (మదరాసు) వై. నరసింగరావుగారిని బిలియర్డ్సు పందెములో ఓడించిరి. విశాఖపట్నం క్లబు పందెములు యిటీవల జరిగెను

## ప్రైవేటు ఖద్దరు వర్తకుల మోసమును గమనింపుడు

ఖదరభిమానుల కొరవిన పము

పల్లెలలో చేతిపనులవలన ముఖ్యముగా వడుకుపేత మొదలగు వృత్తులవలన జీవించు నిరుపేదలకు పరిణామజారీ మట్టునట్లు సంకల్పించి, గత సంవత్సరము నుండి వడుకువారికి హెచ్చు మజూరీలు అమలులో నుండునట్లు శ్రీ గాంధి మహాత్ముడు నిర్ణయించియున్నాడు. ఇందువలన ఖదరు ధరలు కొలదిగా హెచ్చింపబడినవి.

నిర్ణయప్రకారము మజూరీలిచ్చి తయారుచేయించబడిన నూలు నుపయోగించిన వస్త్రముతో అసలు శుద్ధఖదరుగా పరిగణించవలయు నని శ్రీ మహాత్ముడు ప్రజలందరిని హెచ్చరించుచున్నాడు.

కాని లాభములు పొందగోరు ప్రైవేటువర్తకులు విధినిషేధములు లేక శ్రీ మహాత్ముని హెచ్చువడుకు మజూరీ నిర్ణయమును పాటింపక, ఖదరు ధరలను మాత్రము పెంచి పెక్కులాభముల ననుభవించుచున్నారు.

బందరు పట్టణములోని ఖదరు వర్తకులు 1. పువ్వాడ సత్యనారాయణ 2 ఘంటసాల నారాయణమూర్తిగార్లు గత సంవత్సరము శ్రీ మహాత్ముని హెచ్చు వడుకు మజూరీ నిర్ణయమును పాటించెదమని ప్రమాణపత్రములను గయికొని ధ్రువపత్రములుపొంది వడుకుమజూరీలు సరిగా యివ్వకయే స్వలాభములు పొందుటవలన వారి ధ్రువపత్రములను తోలోవేయనారు. అయినప్పటికి ఇంకను వీరు లోగడ ధ్రువపత్రము పొందియున్నట్లు అచ్చొత్తించియున్న చీటీలను గుడ్డల మీద నంటించియు అట్టి పుస్తకములు బిల్లులు నుపయోగించియు ధ్రువపత్రము పొందియున్నట్లుగా ప్రజలకు తెలియునట్లు, ప్రయత్నించుచున్నారు. వీరు శ్రీమహాత్మునినిబంధనల నుల్లంఘించినందున వీరలకు ఈసంవత్సరము శుద్ధ ఖదరు ధ్రువపత్రములు లేనట్లు ఇందుమూలకముగా అందరికి తెలియజేయుచున్నాము.

శ్రీమహాత్మునిచే నిర్వచింపబడిన శుద్ధ ఖదరు నూతన నిబంధనలప్రకారము ఇప్పటి కొక సంవత్సరమునుంచి అఖిలభారత చరఖాసంఘపంస్థలలోను వారిచేతి ధ్రువపత్రములు పొందిన సంస్థలలోను తప్ప తదితర ప్రైవేటు వర్తకులవద్ద దొరకుట కవకాశము లేదు.

ఖద్దరునే నియామకముగ నుపయోగించు ఖదరభిమానులందరును ప్రైవేటు వర్తకుల మోసమును గమనించి వారివద్దకంతి పరకు కొనకుండనుండి నసేగాని శ్రీమహాత్ముని ఖదరుద్యమముపట్ల వారి విధి నెరవేర్చజాలరు.

ధ్రువపత్రము పొందిన వారివద్ద కొనుగోలు చేయుట ఖదరుద్యమమును పెంపొందించుట యనియు, ధ్రువపత్రము లేనివారివద్ద కొనుట ఖదరు ఉద్యమమున కాటంకము గలుగజేయుట యనునని యిన్నవించుచున్నాము.

అ. భా. చ. సంఘము, ఆంధ్రశాఖ.

## విశ్వదాత

శిలావిగ్రహము

విశ్వదాత జేగోద్ధారక కాశీవాసుని నాగేశ్వరరావు పంతులుగారి శిలావిగ్రహ ప్రతిష్ఠాపన గూర్చి యిదివరలో రెండేండ్ల క్రిందటనే ఆలోచనలు బయలుదేరినవి. పని యేమి జరుగలేదు. మళ్లీ యిపుడు ఆలోచనలు సాగినవి. పత్రికల్లో వ్రాయడం ప్రారంభించారు.

నేనిదివరకే రంగూన్ ఆంధ్రులకు మనవిచేస్తూ శ్రీనాగేశ్వరరావు పంతులు గారి శిలావిగ్రహము నొకటి ప్రతిష్ఠించి ప్రస్తుతము రంగూను లూయి వీధిలో వున్న ఆంధ్ర సేవాసంఘం పేర నడుపబడుచున్న పాఠశాల వంటిది. మరొక ఉన్నత పాఠశాలను స్థాపించడానికి నడుము కట్టి పనిచేయవలసినదని కాని, ఆమాట అప్పట్లో ఏ కొద్ది మందికో నచ్చింది. కాని, యిప్పుడు మరల బయలు దేరిన ఆలజడిని బట్టి తేలిందేమిటంటే శిలావిగ్రహ ప్రతిష్ఠాపన చేయాలని. దానికి సంతోషము.

మా హరిజనుల తరపున హృదయపూర్వక జోహారులు.

ఆంధ్రులో- ఎన్ని భేదాభిప్రాయాలు వున్న మతకులవర్ణనివక్షతలకు తావు లేకుండగ అందరు కలసి పనిచేస్తే - త్వరలోనే శిలా విగ్రహము ప్రతిష్ఠించగలవార మనుకుమ.

అందులో - యీ నెల 20 వ తేదీని సంధ్యాలలో జరుగనున్న ఆంధ్రరాష్ట్రి పథిలలో యేకగ్రీవముగా ఆంధ్రులు తీర్మానము చేసి, కార్యము నెరవేర్చ డానికి వొక కమిటీని వేయవలసినదిగా మరియొకవ్యాయము, నేను ఆంధ్ర మహాజనులను కోరుచున్నాను.

దీని పట్ల హరిజనులు తమ విధ్యుక్త కర్తవ్యమును గుర్తెరిగి, తగిన రీతి చందాలు పోగుచేసి, శ్రీ నాగేశ్వరరావుపంతులుగారి శిలా విగ్రహము ప్రతిష్ఠాపన కమిటీకి తోడ్పడవలసినదిగా హరిజనులను కోరుచున్నాను.

గోవాడ నిరీక్షణరావు,
మకాం: మదరాసు, 8-6 37.

## మదనపల్లి

(స్వకీయవిలేఖరి)

స్కూల్ ఫైనలు పరీక్షాఫలితములు

మదనపల్లి, జూన్ 7:—

ఈపట్టణమున స్కూలుఫైనలు పరీక్షాఫలితములు ఈసంవత్సరము మిగుల బాగున్నవి. శ్రీ దివ్యజ్ఞానోన్నతిపాఠశాలయందు 39 విద్యార్థులు పరీక్షకు వెళ్లగా 21 మంది యుత్తీర్ణులై 100కి 69వంతున (69%) ఉత్తీర్ణులైరి. బోర్డున్నత పాఠశాలయందు 33 విద్యార్థులకు 28 మంది యుత్తీర్ణులై 100కి 77వంతున (77%) కృతార్థులైరి. మొత్తముపైన పరీక్షాఫలితములు ఈపట్టణమున మిగుల ఆహ్లాదకరముగ నున్నవి.

## బెజవాడ నగర యువజన సంఘము

ది 6-6-37 సాయంకాలం 6 గంటలకు శ్రీ వెలిదండ్లె హనుమంతరాయ గ్రంథాలయమున జంధ్యాల వెంకటపూర్ణయ్యశాస్త్రిగారి అధ్యక్షతక్రింద బెజవాడ నగరయువజనసంఘ సాధారణ సమావేశము జరిగినది.

తీర్మానములు

1. దేశభక్తులగు శ్రీయుతులు కోడేటిరంగాచార్యులు, నజీరహమ్మద్, కల్లూరి సూర్యనారాయణరావుగార్ల అకాలమరణమునకు యీ సభవారు తమ సంతాపమును వెలిబుచ్చుచున్నారు.

2. సుప్రసిద్ధ విప్లవకారులగు శ్రీయుత వినాయకదామోదర సవర్కారుగారు 27 సంవత్సరముల ప్రవాసానంతరము విడుదల అయినందుకు యీ సభవారు హృదయపూర్వక సంతోషమును వెలిబుచ్చుచున్నారు.

3. ఆంధ్రరాష్ట్ర యువజనసంఘ, సామ్యవాదసంఘ యాజమాన్యమునక్రింద నడుపబడుచు రాజకీయ ఆర్థికవిజ్ఞానమింగంగి యువకులను స్వాతంత్ర్యపోరాటమందు పాల్గొనునట్లు చేయుఆదర్శము కల్గిన కొత్తపట్నం శిక్షాశిబిరం నిషేధించి విద్యార్థులను అమానుష లాఠీప్రయోగమునకు గురిచేసిన ప్రభుత్వచర్యను యీ సభవారు తీవ్రముగ ఖండించుచూ, బాధితులకు డిఫెన్సునిధిని కనూలుచేయుటకు యీ క్రిందివారిని ఉపసంఘముగా నియమించుచున్నారు. 1. ఇంటూరి వెంకటేశ్వరరావుగారు 2. కృత్తివెంటి కుటుంబరావుగారు 3. జం. వెం. పూర్ణయ్యశాస్త్రిగారు 4. ఆలూరి పట్టాభిరామయ్యగారు 5 పిల్లా కనకయ్యగార్లు.

4. కార్మికసంఘముల స్థాపించుటకు కృషి చేయుచున్న శ్రీయుత బొమ్మిడి నరసింహగారిపై దొరతనము ఆరోపించి కార్మికోద్యోగమును అణగద్రొక్కుటకు ప్రయత్నించిన తిరుప్పల ఫ్యాక్టరీ యజమానుల చర్యలను యీ సభవారు తీవ్రముగ ఖండించుచూ కార్మికులు యిట్టి కష్టములను లెక్కచేయక సంఘస్థాపనకు పాటుపడవలెనని యీ సభవారు కోరుచున్నారు.

5. అల్లూరి సీతారామరాజుగారి జన్మదినోత్సవ దినమును జూన్ 23 వ తేదిన జరుపుటకు యీ సభవారు తీర్మానించుచున్నారు.

6. అనాదిగ అనుభవించుచున్న పరిహద్దు ప్రాంతపు తెగల స్వాతంత్ర్యమును నిరోపించుచు, బాంబులను వేసియు అమానుష కృత్యములను ఆచరించుచున్న బ్రిటిషు సామ్రాజ్యవాదపరిహద్దు ప్రాంత విధానమును యీ సభవారు తీవ్రముగ గర్హించు చున్నారు.

7. ఆంధ్ర విశ్వవిద్యాలయమందు సామ్యవాద వాఙ్మయమును నిషేధించి విద్యార్థులకు ప్రస్తుత ప్రపంచ పరిణామ దశను నవీన చారిత్రక విజ్ఞానమును గ్రహించుట కవకాశమును ఒసంగక వర్తించిన ఆంధ్ర విశ్వవిద్యాలయాధికారుల అక్రమ చర్యలను యీ సభవారు తీవ్రముగ ఖండించుచున్నారు.

8. రానున్న పురపాలక సంఘ ఎన్నికలందు కాంగ్రెసు పాల్గొనుటకు తీర్మానించినది. ప్రజాసామాన్యమునకు కావలసిన సంపూర్ణ స్వాతంత్ర్యము కాంగ్రెసుఆదర్శముగాన కాంగ్రెసు ఎన్నిక ప్రజాళికయందు ప్రజాసామాన్యమునకుపకరించు విధాన సూత్రములను క్రోడీకరించ వలెనని యీ సభవారు కోరుచున్నారు.

1. లంచగొండితనము నిరోధించుట.

2. పురపాలక సంఘమును నిజమైన బాధ్యతాయుత ప్రజాప్రతినిధి సంస్థగా నుంచుట.

3. జాతీయ పోరాటమునకు పురపాలక సంఘమును ఒక ఘట్టముగా నిర్మించుకొనుట.

4. నిరుద్యోగసమస్యను సాధ్యమైనంతవరకు పరిష్కరించుట.

5. దారిద్ర్య సమస్యను సాధ్యమైనంతవరకు శాస్త్రీయపద్ధతులపై పరిష్కరించుట.

6. వివిధరీతుల నగరాభివృద్ధిని చేకూర్చుట.

7. ప్రజాసామాన్యమును అధికపన్నులబాధను తగ్గించుట.

8. పౌరహక్కులాత్రమును ప్రజాసామాన్యమునకు బోధించి ప్రజాప్రభుత్వాంగ నిర్మాణమును నిదర్శనపూర్వకముగా చూపుట.

9. కార్మికులకు ప్రాథమికవిద్య నొసంగుటకు కార్మిక పేటలలో రాత్రిపాఠశాలలను యీ సంఘ యాజమాన్యమున జరుపుటకు యీ సభవారు తీర్మానించుచున్నారు,

పిల్లా కనకయ్య,
కార్యదర్శి.

## తిరుమలై కాంగ్రెసు సంఘము

తిరుమలై, జూన్ 6:—

తిరుమలై కాంగ్రెసు సంఘము యొక్క కార్యవర్గ సభ నిన్న సాయంకాలము శ్రీ. వీ. రంగన్నగారి అధ్యక్షతను సమావేశమై యీక్రింది తీర్మానములను గావించెను. వెనుక అధ్యక్షుడుగా నుండిన శ్రీ హెచ్. నరసింహులు చెట్టిగారు నూతనముగా ఎన్నుకోబడిన అధ్యక్షునికి ఆఫీసు రికార్డులు, పైకము మొదలగువాటిని రిజిస్టర్డు నోటీసు యిచ్చినమీదటకూడా యివ్వకుండుటను సంఘమువారు ఖండించుచున్నారు. ఈ విషయమున జిల్లా కాంగ్రెసుకమిటీవారు తగు చర్య గయికొనవలె నని కోరడమైనది. శ్రీ హెచ్. నరసింహులుచెట్టిగారు జిల్లా కాంగ్రెసు సంఘ సభ్యుడుగా తగు కీర్తిని

## నర్సాపురం తాలూకా విలేజీ ఆఫీసర్ల సంఘము

నర్సాపురంతాలూకా విలేజీ ఆఫీసర్ల సంఘపు పదకొండవ వార్షిక మహాజనసభ 30-5-37 తేదీ ఆదివారం మధ్యాహ్నం 3 గంటలకు పాలకొల్లు గ్రామంలో సినీమాహాలులో నర్సాపురం సబుకలెక్టరు దొరవారగు యస్. ఆర్. కైవార్, ఐ. సి. యస్. గారి ఆధిపత్యముక్రింద సమావేశమై యీ దిగువ తీర్మానములు గావించిరి. మరిన్ని, సంఘాభివృద్ధికి ఐకమత్యము చాలా ప్రాముఖ్యమునిన్ని, సంఘాభివృద్ధిగావించుకొని తిద్వారా కష్టములు ప్రభుత్వమువారికి నివేదించుకొనుచున్న పక్షములో గ్రామోద్యోగస్థులు అభివృద్ధి గాంచగలుగుదురనిన్ని మొదలగు సంగతులు. ఉపన్యసించి అధ్యక్షులు విలేజీ ఆఫీసర్లకు బహు ఉత్సాహము కలుగజేసిరి.

నర్సాపురం తాలూకా విలేజీ ఆఫీసర్ల సంఘమునకు భవననిర్మాణము చేసుకొనుటకు మాధవాయపాలెం గ్రామం తాలూకు R. S. No 154-1 రు యు 0.41 ట్లు ఉచితముగా గ్రాంటు చేయించవలసినదిగా ప్రభుత్వమువారిని కోరుచు తీర్మానించిరి

విలేజీ ఆఫీసర్లకు అవసరమయి నన్నిఫారములు, స్టేషనరీ సకాలములో సప్లయిచేయించవలెననిన్ని పల్లికు డ్యూటీమీద గ్రామమునుండి 5 మైళ్లు దాటి ప్రయాణము చేసినప్పుడు విలేజీ ఆఫీసర్లకు మైలు 1 కి రు 0-2-0 లు చేటాయమున్ను నిల్వయున్నరోజులకు రోజు 1 కి రు 0-12-0 భత్యము యిప్పించుమనిన్ని జమాబందీ అలవెన్సుక్రింద లోగడవలెనే రు 10 0-0 లు శాంక్షను చేయించవలెననిన్ని ది 6-4-1934 తేదీ గల సెం. 49 రు. జి. ఓ. ను రద్దుపరుస్తూ కరణములు యెట్టి నిర్బంధములు లేకుండా స్థానిక పంస్థలలో పాల్గొనులాగునయున్ను మునసబులమీద నిల్పుచేయబడిన నిర్బంధములు తొలగించుటకున్ను 1920 సంవత్సరమునుంచి విలేజీ ఆఫీసర్ల విషయములో ప్రకటన కాబడిన జి. ఓ. ల నన్నిటిని యీసంఘమునకు ఉచితముగా సప్లయి చేయించవలసినదనిన్ని జిల్లాగెజటీకి చెలించవలసిన సాలుసరిసుసుము రు 2-0-0 లు నుండి రు 1-0-0 కి తగ్గించి విలేజీ ఆఫీసర్లకు సప్లయి చేయించమనిన్ని మునసబు, శిరస్తాదారు మునసబు, మణేగారు, కరణం, అసిస్టంటు కర్ణము గార్లకు నెల 1 కి రు 30 0-0 లు చొప్పున జీతములు యిప్పించమనిన్ని గ్రామతలియారీలకు వెట్టీలకు నెల 1 కి రు 15-0-0 చొప్పున జీతములు యిప్పించవలెననిన్ని గ్రామపుద్యోగస్థుల మ్యూన్యయులు 25 సంవత్సరములకు పూర్వము సప్లయి కాబడిన దనిన్ని దర్శిలామార్పులు అందులో చేరనంపనవదరు. మ్యూన్యయులు నిరుపయోగముగా నున్నది గనుక త్వరలో కొత్తమాన్యయులు సప్లయి చేయించవలెననిన్ని యీసభవారు ప్రభుత్వమువారిని కోరుచు తీర్మానించిరి. మరిన్ని మ-రా-శ్రీ బోళ్ల వెంకటసుబ్బారావుగారిని 1935-36, 1936-37 సంవత్సరముల తాలూకు సంఘ జమాఖర్చులు పరిశీలించుటకు ఆడిటరుగా యేర్పాటు చేసినారు. ఈసంఘ కార్యములు నిర్వర్తించుటకు 23 గురు Working Committee మెంబర్లను యెన్నుకున్నారు.

పెమ్మరాజు రామలింగేశ్వరుడు,
సెక్రటరీ.

## బాపట్ల తాలూకా యువజనమహాసభ

బాపట్ల తాలూకా యువజన మహాసభను పొన్నూరులో 13-6-1937 తేదీన జరుపుటకు ఆహ్వానసంఘమువారు నిశ్చయించిరి మహాసభకు కామ్రేడ్ నండూరి ప్రసాదరావు బి. ఏ. ఆనర్సుగారు అధ్యక్షతి వహించెదరు. కామ్రేడ్ దుర్భా కృష్ణమూర్తిగారు సభా ప్రారంభమును చేసెదరు. ప్రతినిధులకు భోజన దుపాయములు చేయబడును. ప్రతినిధి రుసుము 0-4 0 ఆణాలు నిర్ణయించడమైనది. ప్రస్తుతము యువజన సంఘములున్నచోట ఆ సంఘసభ్యు లెల్లరు ప్రతినిధులుగ యెంచబడుదురు

ఆహ్వాన సంఘాధ్యక్షుడు
అధరాపురపు శేషగిరిరావు,
కార్యదర్శి.
మద్దినేని రామయ్య,

## కర్నూలు జిల్లా కాంగ్రెస్ సంఘసమావేశము, నంద్యాల

ఈ నెల 13 వ తేదీ ఆదివారము సాయంత్రము 6 ఘంటలకు నంద్యాలలో మహాఆయుర్వేద వైద్య కార్యాలయమున కర్నూలు జిల్లాసంఘ సమావేశము జరుగును

కైప సుబ్రహ్మణ్యశర్మ,
కార్యదర్శి.

ఎన్నుకోబడక పోయిననూ నిజముగా తానుఎన్నుకోబడినటుల నెలుపుకొని కమిటీసభ్యుడుగానున్నారనియు, వారిని సభ్యత్వమునుండి తొలగించవలెననియు తీర్మానమునుగావింపబడెను. తాత్కాలికమంత్రివర్గమును నిరసించుచును కొత్తపట్నం లాఠీఛార్జిని నిరసించుచును తీర్మానము గావింపబడెను. రాజపట్టాభిషేకోత్సవమునకు శ్రీ సి. ఆర్. పార్థసారథి అయ్యంగారు హాజరైనందున వారివిషయమున తగుచర్య గైకొనవలెనని అఖిలభారత కాంగ్రెసు కమిటీని కోరుచూ తీర్మానము గావింపబడెను. (ఇ. వి.)

Printed & Published by. K. Nageswara Rao. at Andhra Patrika Press, 6 & 7, Thambu Chetty Street, G. T. Madras. Editor:—K. Nageswara Rao.